
అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
శనివారం 14-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 14 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు వెల : 6.50



వివరాలు 12లో

రాజ్యాంగమే సర్వోన్నతం

ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలు తగవు : ఏచూరి



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగమే అన్నిటికీ సర్వోన్నతమైనదని సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి పేర్కొన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వ్యక్తి అదే రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలనే సవాలు చేయడం ఉపరాష్ట్రపతి కార్యాలయానికి తగదని ఆయన హితవు పలికారు. అఖిల భారత ప్రిసైడింగ్ ఆఫీసర్స్ సమావేశంలో ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కర్ మాట్లాడుతూ పార్లమెంటే సర్వోన్నతమైనదంటూ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో సీతారాం ఏచూరి తన అభిప్రాయాన్ని పోస్టు చేశారు. భారత రాజ్యాంగమే పార్లమెంటును ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. కార్యానిర్వాహక విభాగం (ప్రభుత్వం), శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థ ఇలా అన్ని విభాగాలూ తమ అధికారాలను, విధులను రాజ్యాంగం ద్వారానే పొందాయని తెలిపారు. అంతే కానీ వాటికి ఇంకెక్కడి నుంచో అధికారాలు దఖలు పడలేదన్నారు. రాజ్యాంగమే సర్వోన్నతమైనదని ఆయన స్పష్టం చేశారు. సంఖ్యా బలం ఉన్నంత మాత్రన ఏ ప్రభుత్వం కూడా మన గణతంత్ర వ్యవస్థలోని ఈ ప్రాథమిక నిర్మాణాన్ని తక్కువ చేయజాలవని ఏచూరి పేర్కొన్నారు. ఇలాంటి ఘటనల నుంచి మనల్ని కాపాడుతూ వస్తున్నది ఈ 'ప్రాథమిక నిర్మాణ సూత్రమే'నని తెలిపారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులైన ఉపరాష్ట్రపతి ఇప్పుడు అదే రాజ్యాంగ 'సర్వోన్నత'ను ప్రశ్నించేలా వ్యాఖ్యలు చేయడం భావి తరాలకు తప్పుడు సంకేతాలను ఇస్తుందని ఏచూరి అన్నారు.

భారత సార్వభౌమాధికారాన్ని కూడా రాజ్యాంగం ప్రజలకే అప్పగించిందని తెలిపారు. అందుకనే మన రాజ్యాంగం 'భారత ప్రజలమైన మేము..' అని ప్రారంభమౌతుందని ఆయన గుర్తు చేశారు. ఈ సర్వోన్నతమైన అధికారాన్ని 'రాజ్యం'లోని ఏ విభాగమూ భర్తీ చేయలేదని ఏచూరి పేర్కొన్నారు. ఐదేండ్లకు ఒకసారి తమ ప్రతినిధులను తాత్కాలికంగా ఎన్నుకునేందుకు ప్రజలు తమకు లభించిన ఈ సార్వభౌమాధికారాన్ని వినియోగిస్తారని తెలిపారు. శాసనకర్తలు తమకుతాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. కార్యనిర్వాహక వ్యవస్థ (ప్రభుత్వం) ..5లో

డేటాపై ముసుగు

కీలకమైన 20 సర్వేల్లో 12 సర్వేల విడుదల ఆలస్యం



- 2021 జనాభా లెక్కలు, పేదరికం, కుటుంబ వ్యయం.. అన్నింటా కాలయాపన
- విద్య, వైద్యం, నేరాల.. డేటా కీలకం : నిపుణులు 6లో..





కరోనా మహమ్మారి ప్రభావంతో నష్టపోయినవాటిలో విద్యా రంగమూ ఒకటి. వైరస్ కట్టడిలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లన్నీ దాదాపు ఏడాది పాటు మూతపడ్డాయి. దీంతో ఆన్‌లైన్ విద్య దేశంలో అవశ్యమైంది. అయితే, సౌకర్యాలు లేకపోవడంతో ప్రభుత్వ స్కూళ్లలో చదివే పేద విద్యార్థులు విద్యాపరంగా నష్టపోయారని నిపుణులు చెప్పారు. కానీ, స్కూళ్లు తిరిగి ప్రారంభమైన తర్వాత చదవడం, రాయడం వంటి విషయాల్లో వారు ఇప్పటికీ ఇబ్బందులనే ఎదుర్కొంటున్నారని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పారు. వీరి విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని విద్యా నిపుణులు సూచించారు.

బడి గోస...

ప్రభుత్వ స్కూళ్లల్లో గాడిన పడని చదువులు..అయోమయంలో విద్యార్థులు

- కోవిడ్ కాలంలో నష్టపోయిన విద్యా సంవత్సరం
- చదవడం.. రాయడం.. నేర్చుకోవడానికి ఇప్పటికీ తంటాలు

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల్లో ఒకటిగా భావింపబడుతున్న లాక్‌డౌన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు శాపంగా మారింది. ప్రయివేటు, కార్పొరేటు స్కూళ్లల్లో చదివే సంపన్న విద్యార్థులు ఆన్‌లైన్ విద్యకు కావాల్సినటువంటి మౌలిక సదుపాయాలను కలిగి ఉండటంతో విద్యా సంవత్సరాన్ని సాఫీగా సాగించారు. ఇంటి వద్దే ఉండి కావాల్సినటువంటి జ్ఞానాన్ని సముపార్జించారు. అయితే, ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థుల పరిస్థితి మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నది. ఆన్‌లైన్ విద్యకు కనీస సదుపాయాలు లేకపోవడం, ఒకవేళ ఉన్నా.. అవి అరకొరగానే ఉండటంతో ఈ బడుల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యా సంవత్సరాన్ని తీవ్రంగా నష్టపోయారని నిపుణులు చెప్పారు.

కనీసం చదవడం, రాయడమూ రాక.. ఇబ్బందులకు గురయ్యారన్నారు. దాదాపు ఏడాది తర్వాత తిరిగి పాఠశాలలు తెరుచుకున్నాక ఆన్‌లైన్ క్లాసుల్లో చెప్పిన అంశాలను తిరిగి నేర్చుకోవడం చేశారు. చదవడం, రాయడం విషయాల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తెలిపారు. అయితే, ఈ పరిస్థితి ...5లో

సమాజ మార్పునకు టీచర్లే నాంది

ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి త్వరలో నోటిఫికేషన్...






మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

- పదోన్నతులు, బదిలీలపై సీఎం ప్రత్యేక దృష్టి
- యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- టీచర్లు సామాజిక సంస్కరణ వాదులుగా ఉండాలి : కేరళ మాజీ మంత్రి కెకె శైలజా టీచర్
- పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలంటూ సూచన
- ఐక్య పోరాటాలతోనే హక్కుల పరిరక్షణ
- నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి
- స్ఫూర్తిదాయకంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు ప్రారంభం వివరాలు 6లో

ఘనంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఐదో మహాసభ ప్రారంభం



వివరాలు 6లో



బీజేపీది దుష్ట రాజకీయం

తెలంగాణలోనూ అదే తీరు

- బీజేపీ వ్యతిరేక శక్తులతో సీపీఐ(ఎం) కలిసి పోరాటం : తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ - భువనగిరి

దేశంలో బీజేపీది దుష్ట రాజకీయం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో రాజకీయాలు శరవేగంగా సాగుతున్నాయన్నారు. బీజేపీ తెలంగాణలో పాగా వేయడం కోసం ప్రలోభాలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి ఎవరొచ్చినా చేర్చుకుంటామనడం బీజేపీ రాజకీయ వ్యభిచారానికి నిదర్శనమన్నారు. ఖమ్మంలో ఓ ప్రధాన నాయకున్ని బీజేపీలో చేర్చుకునేందుకు ఆ పార్టీ సిద్ధమైందన్నారు. అందుకు ఈటల రాజేందర్‌తో ప్రత్యేక కమిటీ వేసిందన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ దాడులంటూ బెదిరింపులకు పాల్పడుతూ.. మరోవైపు కోట్లాది రుపాయలతో నాయకులను అంగట్లో ...5లో

నవతెలంగాణ

విషాదం.. ఇద్దరు బాలింతలు మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆరోపణ
- మలక్‌పేట ప్రభుత్వాస్పత్రిలో ఘటన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒకే రోజు ఇద్దరు బాలింతలు మృతిచెందారు.. వారి మృతికి కారణం హైదరాబాద్ మలక్‌పేట ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యమేనని బంధువులు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన మహేష్ భార్య సిరివెన్నెలతో కలిసి హైదరాబాద్‌లో నివాసముంటున్నాడు. సిరివెన్నెల కాన్పు కోసం ఈనెల 9న మలక్‌పేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చేరింది. 11న ఆమెకు డెలివరీ కాగా.. 12వ తేదీన అస్వస్థతకు గురైంది. దాంతో ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చనిపోయింది. ఇదిలా ఉండగా, తిరుపతికి చెందిన జగదీశ్ భార్య శివాని ఈనెల 10న మలక్‌పేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చేరగా 11న డెలివరీ అయింది. అయితే, 12వ తేదీన ఆమె అస్వస్థతకు గురైంది. దాంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం తెల్లవారుజామున పరిస్థితి విషమించి మృతిచెందింది. ఇద్దరు బాలింతలు మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులు మలక్‌పేట ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే వారు చనిపోయినట్టు ఆరోపించారు. వైద్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తక్షణమే దీనిపై డీఎంహెచ్‌ఓ, కలెక్టర్, సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన వైద్యులను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

ఈ ఘటనపై ఆస్పత్రి డీసీహెచ్ఎస్ సునీత స్పందించారు. బాలింతలకు చికిత్స విషయంలో వైద్యుల నిర్లక్ష్యం ఏమీ లేదని చెప్పారు. విచారణ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకుంటామన్నారు.

ఛనాక-కొరాటకు పర్యావరణ అనుమతులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

ఛనాక - కొరాటకు బ్యారేజీకి పర్యావరణ అనుమతులు లభించాయి. ఈ మేరకు కేంద్ర పర్యావరణ - అటవీశాఖ ఉత్తర్వులను శుక్రవారం జారీ చేసింది. అనుమతుల సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర జలవనరుల శాఖకు అధికారికంగా పంపింది.

ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే ఆదిలాబాద్ జిల్లా తాంసీ, బేలా మండలాల్లోని 50 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉన్నట్టు సాగునీటి శాఖ అధికారులు తెలిపారు.

బాలికకు జిమ్ ట్రైనర్ల వేధింపులు

- ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్
- ఇద్దరు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-కంటోన్మెంట్

హైదరాబాద్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. జిమ్‌కు వచ్చిన బాలికపై ట్రైనర్‌లు వేధింపులకు గురిచేయడమే కాకుండా ఫొటోలు తీసి బ్లాక్ మెయిల్ చేశారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వివరాల్లోకెళ్తే.. బోయిన్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఓ బాలిక ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. అయితే, ఆమె ఫిట్‌నెస్ కోసం ఫిట్‌నెస్ అర్ జోన్ వ్యాయామశాలకు వెళ్లేది. ఈ క్రమంలో ట్రైనర్ రాజు ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. బాలిక వర్కవుట్స్ చేస్తుండగా ఆమెతో సన్నిహితంగా ఉంటూ, శరీర భాగాలను తాకుతూ ఫొటోలు తీసుకున్నాడు. అనంతరం మరో ట్రైనర్ రవితో కలిసి ఆ ఫొటోలు మార్ఫింగ్ చేసి బాలికను బెదిరించారు. 20 తులాల బంగారం, రూ. 4 లక్షలు ఇవ్వాలని వేధించారు. దాంతో బాలిక ఆందోళనకు గురైంది. అది గమనించిన తల్లిదండ్రులు ఏం జరిగిందని ఆరా తీయగా.. విషయం చెప్పింది. వెంటనే కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీని శుక్రవారం హైదరాబాద్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఈ. గంగాధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రతిఏటా భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ తీసుకురావటం మంచి పరిణామం అని కొనియాడారు. సంక్షేమ బోర్డులో కార్మికులు రిజిస్ట్రేషన్ చేయించుకోవటమెలా? అందులో ఉన్న ప్రయోజనాలేంటి? కార్మిక శాఖ జీవోలు, తదితర సమాచారంతో డైరీ వేసిన ఫెడరేషన్‌కు అభినందనలు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులందరూ డైరీ, క్యాలెండర్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, అధ్యక్షులు ఎస్.రామ్మోహన్, రాష్ట్ర నాయకులు పి.పుల్లారావు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ శుక్రవారం ఫలితాలను ప్రకటించింది. గ్రూప్-1 మెయిన్స్‌కు సంబంధించి మొత్తం 25,050 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. జూన్‌లో మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. మెయిన్స్ పరీక్ష విధానం ఈ నెల 18న వెల్లడించనున్నారు. హైకోర్టు ఆదేశాలతో సమాంతర విధానంతో రిజర్వేషన్లు చేపట్టినట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. మల్టీ జోన్, రిజర్వేషన్ ప్రకారం 1:50 ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేశారు. హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో సంక్రాంతి పండుగకు ముందే ప్రిలిమ్స్ ఫలితాలను ప్రకటించాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది.


శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి:ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి సంక్రాంతి సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్బంధంగా నడుపుతున్న శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవు లు విద్యాసంస్థలకు 14 నుంచి 16వ తేదీ వరకు ప్రకటించిం దని గుర్తుచేశారు. అయినప్పటికీ కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులను బలవంతంగా క్యాంపస్‌లలోనే ఉంచి తల్లి దండ్రులు వచ్చిన సెలవులు ఇవ్వడం లేదని విమర్శించారు.

పతంగులతో జాగ్రత్త

- కరెంటు వైర్లు చూడండి...
- టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డి హెచ్చరికలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పతంగులు ఎగరేసేటప్పుడు పిల్లలు, పెద్దలు కరెంటు లైన్లు, స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలని టీఎస్‌ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ జీ రఘుమారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సబ్‌స్టేషన్లకు దూరంగా, బహిరంగ ప్రదేశాల్లో, మైదానాల్లో మాత్రమే పతంగులు ఎగురవేయాలని సూచించారు. పతంగులు, మాంజాలు విద్యుత్ లైన్లపై పడితే విద్యుత్ సరఫరాలో అంతరాయంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం వున్నదని తెలిపారు. కాటన్, నైలాన్, లెనిన్‌తో చేసిన మాంజాలు మాత్రమే వాడాలని సూచించారు. మెటాలిక్ మాంజాలు విద్యుత్ వాహకాలు కనుక అవి లైన్లపై పడ్డప్పుడు విద్యుత్ షాక్ కలిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పొడి వాతావరణంలో మాత్రమే పతంగులు ఎగురవేయాలనీ, బాల్కనీ, గోడల మీది నుంచి పతంగులు ఎగురవేయొద్దని చెప్పారు. పతంగులు ఎగరేసేటప్పుడు పెద్దలు పిల్లల్ని గమనించాలనీ, తెగిన, కింద పడ్డ విద్యుత్ వైర్లను తాకవద్దని పేర్కొన్నారు. ఎలాంటి ఫిర్యాదు అయినా విద్యుత్ శాఖ వారి 1912కి, లేదా సమీప విద్యుత్ కార్యాలయంలో, లేదా సంస్థ మొబైల్ ఆప్, వెబ్‌సైట్ www. tssouthern-power.com ద్వారా తెలపాలని కోరారు.

యూనివర్సిటీల తప్పులకు మాకెందుకు శిక్ష?

- ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూనివర్సిటీల తప్పులకు విద్యార్థులు శిక్ష ఎందుకు అనుభవించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రశ్నించింది. ఈ మేరకు శుక్రవారం అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మంజూర్ హుస్సేన్ ఆన్‌లైన్ ఉద్యమానికి పిలుపునిచ్చారు. నీట్ ఎండీఎస్ 2023 కోసం బీడీఎస్ ఇంటర్న్‌ల గడువును మార్చి 31 తర్వాత కూడా పొడిగించాలని కోరారు. ఇదే డిమాండ్‌తో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు ప్రతి రాత్రి 11 గంటల నుంచి 3.15 గంటల వరకు సామూహిక డిమాండ్‌తో ప్రతి ఒక్కరు ట్వీట్ చేయాలని పిలుపునిచ్చారు.

కంటి వెలుగును విజయవంతం చేయండి

- అధికారులకు సీఎస్ ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పిలుపునిచ్చారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు.

2018లో నిర్వహించిన తొలి విడత కంటి వెలుగు కన్నా ఎక్కువ మందికి కంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా మన రికార్డు మనమే బద్దలుకొట్టి సరికొత్త రికార్డు సృష్టించాలని కలెక్టర్లను కోరారు. ఇప్పటికే 15 లక్షలకు పైగా కండ్లద్దాలను రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక వైద్య కేంద్రాలకు, అర్బన్ వైద్య కేంద్రాలకు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకుగాను రాష్ట్రవ్యాప్తంగా 1,500 బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. కంటి వెలుగు కార్యక్రమం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసేలా విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్ లో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి, ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ శ్వేతా మహంతి, మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ డా. సత్యనారాయణ పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ పరుగులు

- 15న ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలుగు రాష్ట్రాల మధ్య వేగవంతమైన కనెక్టివిటీని అందించే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తొలి రైలును ఈనెల 15న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకు నడపనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ రైలు వారంలో 6 రోజులు నడుస్తుంది. ఆ రోజు రిమోట్ వీడియో లింక్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ జెండా ఊపి ఆ రైలును ప్రారంభిస్తారు. రైలు సాధారణ సేవలు ఈనెల 16 నుంచి ప్రారంభమవుతాయనీ, టిక్కెట్ బుకింగ్‌లు శనివారం నుంచి ఉంటాయని తెలిపారు. ట్రైన్ నంబర్ 20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 05.45 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 2.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అలాగే 15వ తేదీ ప్రారంభమయ్యే రైలు నంబర్ 20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం రైలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 10.30 గంటలకు బయలుదేరి సాయంత్రం 8.45 గంటలకు విశాఖపట్నం చేరు కుంటుంది. రాజమండ్రి, విజయవాడ, ఖమ్మం, వరంగల్ వంటి ప్రధాన స్టేషన్లతో పాటు చర్లపల్లి, భువనగిరి, జనగామ, కాజీపేట్, మహబూబాబాద్, డోర్నకల్, మధిర, కొండపల్లి, విజయవాడ, నూజివీడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ద్వారపూడి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ రైల్వే స్టేషన్లలో రైలు రెండు వైపులా ఆగుతుంది.

అట్టడుగు వర్గాల సాహిత్య చరిత్రలను వెలికితీస్తాం

- జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



దళితులలో అత్యంత వెనుకబడిన 57 ఉపకులాల సాహిత్య సాంస్కృతిక జీవన విధానాల చరిత్రను సాహిత్య అకాడమి ద్వారా గ్రంథస్థం చేసేందుకు కృషి చేస్తామని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ తెలిపారు. తరతరాలుగా అట్టడుగున పడున్న వర్గాల వారి సాహిత్య సాంస్కృతిక చరిత్రలను వెలికితీసి రేపటి తరానికి అందించటమే సాహిత్య అకాడమి ముందున్న ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భైరి వెంకటేశం మోచి శుక్రవారం సాహిత్య అకాడమీ కార్యాలయంలో తమ ఉపకులాలకు, జాతులకు సంబంధించిన సాహిత్య సాంస్కృతిక చరిత్రలని గ్రంథస్థం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ ఉపకులాలలో ముఖ్యంగా యక్షగానం, భాగవతాన్ని ప్రదర్శించే చిందోల్లు హెూలియదాసరులు, జాంబపురాణాన్ని ప్రదర్శించే డక్కలి కులస్తులు, గ్రామ దేవతలను కొలిచే బైండ్ల, దేవతి, పోతరాజులు, శివారాధన చేసే మాలజంగాలు, మాదిగ జంగాలు (నులక చందయ్యలు), వైష్ణవారాధకులైన మిత అయ్యల్వార్లు, చెప్పులవృత్తిపై ఆధారపడి జీవించే మోచి, సమగర కులస్తులు, సాహస క్రీడలు ప్రదర్శించే మాస్టీన్, దొంబర కులస్తులు, ఇంకా మాదాసి కురువ, మాంగ్, బుడగజంగాలు, గోసంగిలు, పైడి, పాకి తదితర కులాలకు చెందిన మౌకిక సాహిత్యాన్ని నమోదు చేయాల్సిన అవసరమెంతో ఉందన్నారు. ఉపకులాలకు సంబంధించిన ఘనమైన చరిత్రలు ఇప్పటిదాకా వెలుగులోకి రాలేదనీ, వాటిని వెలుగులోకి తేవాల్సిన బాధ్యత సాహిత్య అకాడమి చేపడుతుందని తెలిపారు. ఇప్పటికే ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆయా కులాల చరిత్రలను భద్రపరచాలనీ, వాటిని గ్రంథస్థం చేయాలని కోరడాన్ని సాహిత్య అకాడమి ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల, అన్ని కులాల సకల జనుల సాహిత్య సాంస్కృతిక చరిత్రను గ్రంథస్థం చేసినప్పుడే సమగ్ర తెలుగు సాహిత్యమవుతుందని పేర్కొన్నారు. ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట అధ్యక్షులు భైరి వెంకటేశంతో పాటుగా మాంగ్ సమాజ్, రాష్ట్ర అధ్యక్షులు జి. తులసిదాస్, సీనియర్ జర్నలిస్టు బుద్ధం నరసింహస్వామి ఈ కార్యక్రమంలో ఉన్నారు.

కనీస వేతనాల జీవోలు విడుదల చేయండి

- రాష్ట్రంలో కార్మికుల సమస్యలు పరిష్కరించండి
- సీఎం కేసీఆర్‌కు సీఐటీయూ బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కనీస వేతనాల జీవోలను విడుదల చేయాలనీ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. శుక్రవారం ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కోటి మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, ఇంటి అద్దెలు, ఇతరత్రా ఖర్చులరీత్యా కనీస వేతనాల సలహా మండలి సిఫారసుల మేరకు ఐదేండ్లకోసారి వేతనాలు పెంచాలని గుర్తుచేశారు. ఎనిమిదేండ్ల నుంచి జీవోలు విడుదల చేయకపోవడం సరిగాదని పేర్కొన్నారు. 2021 జూన్‌లో విడుదల చేసిన ఐదు జీవోలను ఎందుకు గెజిట్ చేయలేదని ప్రశ్నించారు. టీఎస్ ఐపాస్ పేరిట పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి, తెచ్చిన కంపెనీలలో స్వరాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరకడం లేదని వాపోయారు. కాంట్రాక్టు, క్యాజువల్, తాత్కాలిక పద్ధతుల్లో కార్మికులతో యాజమాన్యాలు రోజుకు 12 గంటలు పనిచేయిస్తున్న తీరును, కేవలం రూ.10 వేల నుంచి 12 వేలే జీతాలిస్తున్న వైనాన్ని వివరించారు. చాలా కంపెనీల్లో పీఎఫ్., ఈఎస్ఐ, బోనస్, సెలవులు లాంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావట్లేదని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పెషల్ ఎకానమిక్ జోన్స్ (సెజ్‌ల) పేరిట ఏర్పాటు చేసిన పరిశ్రమలలో కార్మిక చట్టాలు అమలు చేయకుండా, యూనియన్లు పెట్టుకోకుండా అడ్డుకోవటం తగదని పేర్కొన్నారు. బీహార్, యూపీ, ఒడిశా, మధ్యప్రదేశ్, బెంగాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వస్తున్న వలస కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని తెలిపారు. అంతర్‌రాష్ట్ర వలస కార్మికుల చట్టం అమలు చేయకుండా తుంగలో తొక్కుతున్న వైనాన్ని వివరించారు. రాష్ట్రంలో ప్రయివేటు ట్రాన్స్‌పోర్టు, భవన నిర్మాణ, హమాలీ, బీడీ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను లేఖలో ప్రస్తావించారు. ట్రాన్స్‌పోర్టు రంగంలోని 16 లక్షల మంది కార్మికులకు లబ్ది చేకూర్చే జీవో నెంబర్ 25ని గెజిట్ చేయాలనీ, వారికోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

భవన నిర్మాణ కార్మికులందర్నీ వెల్ఫేర్ బోర్డులో నమోదు చేయాలనీ, లక్ష బైకుల హామీని నెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలో లోడింగ్ - అన్‌లోడింగ్, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పని చేసే ఐదు లక్షల మంది హమాలీ కార్మికులకు చట్టపరమైన భద్రత సౌకర్యాలు లేవని వాపోయారు. హమాలీ కార్మికులకు కూడా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ రంగంలో సుమారు 7 లక్షల మంది ఉపాధి పొందుతున్నారనీ, జీవోనెంబర్ 41 ప్రకారం వేతనాలు పెంచి మళ్ళీ దాన్ని పెండింగ్‌లో పెట్టడం తగదని పేర్కొన్నారు. బీడీ రంగంలో పనిచేస్తున్న అన్ని రకాల కార్మికుల వేతనాలు పెంచుతూ జీవోలు ఇవ్వాలనీ, బీడీ కార్మికులందరికీ జీవన భృతి కల్పించాలని కోరారు.

గవర్నర్ సంక్రాంతి శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భోగి, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పంటల పండుగలు అద్భుతమైన సంతోషాన్ని, ప్రగతిని, ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు త్వరలో షెడ్యూల్

- మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్ విడుదలవుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. శుక్రవారం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంఘం 2023 డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో వలు యాజమాన్యాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులందరికీ బదిలీలు, పదోన్నతులు సంక్రాంతి కానుకగా అందించాలని సీఎం కేసీఆర్‌ను కోరినట్టు మంత్రి వెల్లడించారు. అందుకు సానుకూలంగా స్పందించిన సీఎం, త్వరలో షెడ్యూల్ విడుదల చేయనున్నారని హరీశ్ రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్ రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, నాయకులు మధు, రంగారావు, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వరరావు, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చాలి

- బీజేపీపై పోరాడాలి
- సీఎం కేసీఆర్‌కు

జూలకంటి విజ్ఞప్తి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై యుద్ధం చేయాలని కోరారు. ఈమేరకు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సొంత జాగా ఉంటే రూ.మూడు లక్షలు, పోడు భూములు, నిరుద్యోగ సమస్య, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఆర్టీసీ, మిషన్‌భగీరథ కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయు లకు ఇలా ఎన్నో సమస్యలను పరిష్కరిస్తా మంటూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇదే క్రమంలో రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కూడా అనేక హామీలిచ్చిందని పేర్కొన్నారు. విభజన హామీలను సాధించేందుకు కేంద్ర బీజేపీపై పోరాడాలని సూచించారు. ఎన్నికల సంవత్సరం వచ్చిందనీ, బడ్జెట్ సమావేశాలు కూడా రాబోతున్నాయనీ, ఈ నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అంతేకాకుండా రాష్ట్రానికి బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని ఎండగడుతూనే... ఆ పార్టీ తెలంగాణలో బలపడకుండా అడ్డుకోవాలని సూచించారు. బీజేపీని నిలువరించేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, ప్రజాస్వామిక శక్తులతో కలిసి మతోన్మాద శక్తులపై పోరాడాలని పిలుపునిచ్చారు.

మర్రి చెన్నారెడ్డి ఓ శక్తి

గొప్ప పరిపాలనా దక్షకుడు : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఒక వ్యక్తి కాదు..శక్తి అని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ వచ్చినా ఆయన కోరుకున్న ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులోని మర్రి చెన్నారెడ్డి రాక్‌గార్డెన్‌లో ఆయన 103వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. చెన్నారెడ్డి విగ్రహానికి కిషన్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆయన గొప్ప పరిపాలనా దక్షకుడు అని కొనియాడారు. ఆయనతో ఉన్న అనుభవాలను పంచుకున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ..ప్రజా తెలంగాణ కోసం మరో ఉద్యమం అవసరమని నొక్కి చెప్పారు. రాష్ట్రంలో ఫ్యూడల్ పాలనకు అంతం పలకాలన్నారు. ప్రజలు మెచ్చే పాలన తెలంగాణలో రాబోతున్నదని చెప్పారు.

బండి సంజయ్ చెప్పేవన్నీ అబద్ధాలే..

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



బండి సంజయ్ మాట్లాడేవన్నీ పచ్చి అబద్ధాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎంపై విమర్శలు చేస్తే బండి పోటుగాడు అవుతాడా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్న తీరుగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఖర్చు చేయటం లేదని తెలిపారు. వాస్తవాలను గుర్తించలేని స్థితిలో బీజేపీ ఉందన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల పట్ల బీజేపీ కేంద్ర మంత్రులే కితాబులిస్తున్నారని గుర్తుచేశారు. అధికారం కోసం బీజేపీ నాయకులు నోటికొచ్చినట్టు అబద్ధాలు చెప్పటం తగదన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు పంజరంలో చిలుకలుగా ఉన్నాయని చెప్పారు. ఈ దేశానికి పట్టిన చీడ బీజేపీనని విమర్శించారు. తెలంగాణ అప్పుల గురించి పార్లమెంట్‌లో బండి సంజయ్ ఎందుకు ప్రస్తావించటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రాభివృ ద్ధిని అడ్డుకోవటమే బీజేపీ టార్గెట్‌ని చెప్పారు.

కష్టాల్లో ఉన్నవారి బాధను శ్రద్ధగా సానుభూతితో వినండి.
అది వారికి చికిత్సలా పనిచేస్తుంది - మహాత్మాగాంధీ

సంపాదకీయం

ప్రాయోజిత గవర్నర్లు

ప్రస్తుతం దేశంలో రాజ్‌భవన్‌లు వివాదాలకూ విపరీతాలకూ నిలయాలుగా 'అలరారుతున్నాయి'..! రాజ్యాంగ నియమాలు తుంగలో తొక్కి, ప్రజాస్వామ్య విలువలు ఫణంగా బెట్టి, కేవలం ఏలినవారి మనసెరిగి నడుచుకోవడమొక్కటే ఏకైక పరమావధిగా సాగుతున్న గవర్నర్‌ల తీరు రోత పుట్టిస్తోంది. తాజాగా తమిళనాడు శాసనసభలో

ఈ వివాదాస్పద గవర్నర్‌లందరూ పూర్వాశ్రమంలో బీజేపీ కీలక నేతలే కావడం, వీరివల్ల ఇక్కట్లకు గురవుతున్నవన్నీ బీజేపీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలే కావడం యాధృచ్ఛికమేమీ కాదు. కనుక ఇదంతా ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న బీజేపీ ప్రాయోజిత రాజకీయ తతంగమేనన్నది సత్యదూరమూ కాదు.

చోటుచేసుకున్న విపరీతం ఈ దురాగతాలకు ఓ పరాకాష్ట!

"పెరియార్, అంబేద్కర్, కామరాజ్ నాడార్, అన్నాదురై, కరుణానిధిల ఆశయాలకు అనుగుణంగా... సామాజికన్యాయం, ఆత్మగౌరవం లక్ష్యాలుగా, సమైక్యత - సామరస్యం అనే విధానాలను అవలంబిస్తున్న ఓ ద్రావిడ తరహా ప్రభుత్వమిది"- తమిళనాడు ప్రభుత్వం రూపొందించిన గవర్నర్ ప్రసంగ పాఠంలోని వాక్యాలివి. ఇందులో అభ్యంతరకరమైనవేమిటో తెలియదుగానీ ఆ మాటలు ఉచ్ఛరించడానికే ఆ గవర్నర్‌కు మనసొప్పలేదు. కనీసం క్యాబినెట్ ఆమోదించిన ప్రసంగాన్ని చదవడం సభా సంప్రదాయమన్న సంగతి కూడా ఆయన విస్మరించారు! బహుశా 'ద్రవిడ మోడల్ ప్రభుత్వం' అన్న ప్రస్తావన తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవికి రుచించినట్టులేదు. పెరియార్, అన్నాదురై వంటి ద్రవిడ ఉద్యమ దిగ్గజాలతో పాటు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు ఉచ్ఛరించడం కూడా ఆయనకు నచ్చకపోవడం గమనార్హం! తనకు నచ్చినా నచ్చకపోయినా సభా సంప్రదాయాలను గౌరవించడం గవర్నర్‌గా ఆయన విధి. రాజ్యాంగ నియమం. ఈ సంస్కారం కూడా ఆయనకు లేక పోవడం గర్హనీయం!



కనీసం ఆ రాష్ట్రం పేరు కూడా పలకడానికి ఆయన ఇష్టపడటం లేదు. తమిళనాడు అనే పేరే ఆయనకు ప్రాంతీయ వాదానికి ప్రతీకగా కనిపిస్తే... మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణ, నాగాలాండ్, బెంగాల్ ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోని మిగతా రాష్ట్రాల పరిస్థితేమిటీ?! ఇది దేనికి సూచిక?! ఇక ఆయన ప్రభుత్వం నిర్ణయించిన ప్రసంగంలోని అనేక అంశాలను కావాలని విస్మరించడమే కాదు, దానికి భిన్నంగా కూడా మాట్లాడాడు. దీనిపై నిరసన వ్యక్తం కావడంతో సభ నుంచి అర్థాంతరంగా నిష్క్రమించి దిగ్భ్రాంతికి గురిచేశాడు! ఆయన విపరీతపోకడలకు ఇదొక ఉదాహరణ మాత్రమే. కాగా, ప్రతీ సందర్భంలో ప్రభుత్వానికి అడ్డుతగలడం, తను రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నానన్న స్పృహ లేకుండా రాజకీయ ప్రకటనలు చేయడం ఆయనకు పరిపాటిగా మారింది.

దీనికి ముందు ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నిర్వాకం అందరికీ తెలిసిందే. ఆయన ప్రభుత్వాన్ని సంప్రదించకుండానే కార్పొరేషన్ సమావేశాలకు ఎవరు అధ్యక్షత వహించాలో కూడా నిర్ణయించాడు. ఈ గందరగోళమే మేయర్ ఎన్నిక నిలిచిపోవడానికి కారణమయింది. ఈ విషయంలోనే కాదు, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన కేజ్రీవాల్ ప్రభుత్వ అధికారాలనేకం స్వాధీనం చేసుకోవడం ద్వారా ఆ సర్కార్‌ను అడుగడుగునా బలహీనపరుస్తున్నాడు. నిజానికి 'గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ కేపిటల్ టెరిటోరీ ఆఫ్ ఢిల్లీ యాక్ట్1992' ప్రకారం పోలీసు, శాంతిభద్రతల పరిరక్షణ, భూమి సంబంధిత వ్యవహారాలలో మినహా మిగతా అన్ని విషయాల్లోనూ మంత్రిమండలి సహాయం, సలహాకు అనుగుణంగా మాత్రమే లెఫ్టినెంట్ గవర్నర్ తన విధులు నిర్వర్తించవలసి ఉంది. ఈ చట్టం కార్యనిర్వహణాధికారాలన్నీ ఎన్నికైన ప్రభుత్వ అధీనంలో ఉంటాయనే వాస్తవాన్ని స్పష్టం చేస్తోంది. కానీ ఢిల్లీలో జరుగుతున్నదేమిటి?

ఇక కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ సంగతి చెప్పనక్కర్లేదు. ఆయన పినరయి విజయన్ ప్రభుత్వంతో నిత్యం యుద్ధమే చేస్తుంటాడు. ఈయన కూడా శాసనసభలో ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ పాఠం సరిగా చదవకపోగా, మంత్రులతో గిల్లికజ్జాలకు పూనుకున్నాడు. విద్యామంత్రి రాజీవ్ తనపై విమర్శలు చేశారు గనక ఆయన నియామకానికి తన ఆమోదం ఉపసంహరించు కుంటున్నట్టు ప్రకటించి నవ్వుల పాలయ్యారు. రాజ్యాంగం ముఖ్యమంత్రి సలహామేరకు మంత్రులను నియమించాలని చెబుతున్నదే గాని ఏకపక్షంగా తొలగించే అధికారం గవర్నర్‌కు ఇవ్వలేదన్న కనీస జ్ఞానం లేకుండా పోయిందాయనకు! విశ్వవిద్యాలయాలలో నియామకాలను సైతం శాసించేందుకు సిద్ధపడ్డారు. ఒక వైస్‌ఛాన్సలర్ విషయంలో పేచీకి దిగి అందరు విసిలను రాజీనామా చేయాలని ఆదేశించారు. విశ్వవిద్యాలయ చాన్సలర్లుగా గవర్నర్ల అధికారం రాష్ట్రాల శాసనసభలు ఇచ్చిందేనన్న ఇంగితం లేకుండా వ్యవహరించి దెబ్బతిన్నారు. మహారాష్ట్రలో శివసేన తిరుగుబాటు వర్గంతో కలిసి బీజేపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో గవర్నర్ కోషియారీ వ్యవహరించిన తీరు జగమెరిగిన సత్యమే. తెలంగాణలోనూ నేడు రాజ్‌భవన్‌కూ ప్రగతిభవన్‌కూ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. పంజాబ్‌లో బన్వరిలాల్ పురోహిత్, మేఘాలయలో తథాగతరాయ్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేకులు..! వీరంతా ఏకకాలంలో ఆయా ప్రభుత్వాలతో నేరుగా తలపడుతున్నారు. ఈ వివాదాస్పద గవర్నర్‌లందరూ పూర్వాశ్రమంలో బీజేపీ కీలక నేతలే కావడం, వీరివల్ల ఇక్కట్లకు గురవుతున్నవన్నీ బీజేపీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలే కావడం యాధృచ్ఛికమేమీ కాదు. కనుక ఇదంతా ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న బీజేపీ ప్రాయోజిత రాజకీయ తతంగమేనన్నది సత్యదూరమూ కాదు.

పారదర్శకత పేరుతో పనిహక్కును హరిస్తున్న కేంద్రం

చక్రధర్ బుద్ధ, లావణ్యా తమంగ్

'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' కింద పని చేస్తున్న కార్మికుల హాజరును ఈ జనవరి 1నుండి డిజిటల్ పద్ధతిలో నమోదు చేసే చర్యల్ని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రారంభించింది. పౌరబాధ్యత, పారదర్శకత పేరుతో మే, 2021లోనే ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్టు) నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్(ఎన్ఎంఎంఎస్) ఆప్ ద్వారా హాజరు నమోదును ప్రారంభించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎన్ఆర్ఈజీఏ) అమలులో పర్యవేక్షణ బాధ్యతను మెరుగుపరిచేందుకు, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఈ ఆప్‌ను ప్రారంభించింది. ఉపాధి పని ప్రదేశాలను పర్యవేక్షణ చేయడానికి పంచాయతీ స్థాయిలో ఎంపిక చేయబడి, శిక్షణ పొందిన స్థానిక మహిళలతో పాటు ఎన్ఆర్ఈజీఏ మేట్లు ఈ హాజరు నమోదు ప్రక్రియను అమలు చేయాలి. ప్రతీ కార్మికుడి హాజరుతో పాటు పని చేస్తున్న ఫొటో, పనికి హాజరైన వాస్తవ సమయాన్ని తీసుకోవడం ఈ ఆప్ లక్ష్యం. ఈ ఆప్‌లో ఉపాధి హామీ కార్మికులు, మేట్లు, ఇతర కార్యకర్తల అనుభవాలను తెలుసుకునేందుకు అనేక రాష్ట్రాల్లో మేం వారితో మాట్లాడాం.

ఈ ఆప్ ఎన్ఆర్ఈజీఏ మేట్లపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ప్పుడు మేట్‌గా బాధ్యతలు స్వీకరించాలంటే ఆ మేట్‌కు ఒక స్మార్ట్‌ఫోన్ ఉండాల్సిన అవసరం ఏర్పడింది. ఈ కొత్త నిబంధన వేల మంది మహిళలు మేట్లుగా మారకుండా అనర్హుల్ని చేసింది. ఈ కారణంగానే తాము మేట్లుగా అర్హత పొందకుండా ఉన్నామని ఇప్పటికే జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మహిళలు తెలిపారు. ఇప్పుడు స్మార్ట్‌ఫోన్లు ఉన్న పురుషులకు మేట్లుగా ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

స్థిరమైన పని సమయాలున్న కార్మికుల హాజరును పర్యవేక్షించేందుకు ఈ ఆప్ ఉపయోపడుతుండగా, అనేక రాష్ట్రాల్లో, ఉపాధి హామీ పనుల వేతనాలు ప్రతి రోజు చేసిన పని ఆధారంగా లెక్క కడతారు. కార్మికులు స్థిరమైన పని గంటలకు కట్టుబడి ఉండే అవసరం లేదు. ఈ సౌకర్యమే ఉపాధి హామీ పథకం పనికి ఉండే డిమాండ్‌కు కీలకమైనది. కానీ ఈ ఆప్ ద్వారా హాజరు నమోదు ప్రక్రియ, కార్మికులు రోజంతా పని ప్రదేశంలో అనివార్యంగా ఉండే పరిస్థితికి దారి తీస్తుంది. ఇది ఉపాధి కూలీల ఇబ్బందులకు కారణమవుతుంది. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రియాదేవి తన ఉపాధి హామీ పనిని ఉదయం 9 గంటల కల్లా పూర్తిచేసి, తన తోటలో పండించిన ఉత్పత్తులను స్థానికంగా ఉండే మార్కెట్లో అమ్ముతుంది. ఈ ఎన్ఎంఎంఎస్ ఆప్ ప్రవేశపెట్టడంతో ఆమె పని ప్రదేశంలో రోజంతా ఉండాల్సి వస్తుంది లేదా తన హాజరు నమోదు కోసం పని ప్రదేశాలకు రెండుసార్లు వెళ్ళాల్సి వస్తుంది. తాను లేని సమయంలో తన ఉత్పత్తులుకొనే వినియోగదారులను కోల్పోవాల్సి వస్తుందని బాధను వ్యక్తం చేసింది. తాను చేయాల్సిన ఇంటి పనులన్నీ తన కూతురు చేయాల్సి రావడంతో తన కూతురు తరచుగా పాఠశాలకు వెళ్లకుండా ఉండే పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరొక ఉపాధి హామీ కూలీ తెలిపింది.

ఎన్ఆర్ఈజీఏ కింద పనిచేసే మహిళా కూలీల సంఖ్య చాలా ఎక్కువగా (2021-2022 ఆర్థిక సంవత్సరంలో 54.7శాతం) ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల పని పరిస్థితులను మార్చడంలో ఈ పథకం చాలా కీలకంగా ఉంటూ వస్తుంది. సాంప్రదాయంగా వస్తున్న కుటుంబ భారాన్ని మహిళలే మోస్తుండడంతో, కొత్తగా పుట్టుకొచ్చిన ఈ ఆప్ మహిళా కూలీలపై తీవ్రంగా ప్రభావం చూపిస్తున్నది. ఉపాధి హామీ హాజరు నమోదు ప్రక్రియ ఈ ఎన్ఎంఎంఎస్ ఆప్ ద్వారా జరుగుతుండడంతో కూలీల పరిస్థితి సందిగ్ధావస్థలో పడి, ఉపాధి హామీ పనిని వదులుకునే పరిస్థితికి చేరుకున్నారు. దేశ వ్యాప్తంగా అనేక మంది ఉపాధి హామీ మహిళా కూలీలు తమ మానసిక స్థితిని మా ముందు వ్యక్తం చేశారు.

ఇతర సవాళ్ళు

ఈ ఎన్ఎంఎంఎస్ ఆప్ అమలులో కొన్ని ఇతర సవాళ్ళు కూడా ఉన్నాయి. వాస్తవ సమయం పర్యవేక్షణలో ఒక స్థిరమైన నెట్ వర్క్ అందుబాటులో ఉండాలి, దురదృష్టవశాత్తు అనేక గ్రామీణ భారత ప్రాంతాల్లో నెట్‌వర్క్ చాలా అసమానంగా ఉంటుంది. ఈ కారణంగా కూలీలు తమ హాజరును సరిగా నమోదు చేసుకోలేక పోవడంతో వారు తమ దినసరి వేతనాలను కోల్పోతున్నారు. ఈ నెట్ వర్క్ అందుబాటులో లేని కారణంగానే కేరళ, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు తమ హాజరును నమోదు చేసుకోవడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల 'న్యూస్ క్లిక్' నివేదిక కూడా తమిళనాడుకు చెందిన ఉపాధి హామీ కూలీలు ఈ ఆప్ ద్వారా తమ హాజరును నమోదు చేసుకోవడంలో ఇబ్బందుల్ని ఎదుర్కొన్న విషయాన్ని బయటపెట్టింది.



ఈ ఆప్ ఎన్ఆర్ఈజీఏ మేట్లపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. చేసిన పనిని కొలిచి, కూలీల హాజరు నమోదు చేసే విధంగా పంచాయతీ స్థాయిలో స్థానిక మహిళలను సంసిద్ధం చేసే బాధ్యత మేట్లకు ఉంటుంది. కానీ ఇప్పుడు మేట్‌గా బాధ్యతలు స్వీకరించాలంటే ఆ మేట్‌కు ఒక స్మార్ట్‌ఫోన్ ఉండాల్సిన అవసరం ఏర్పడింది. ఈ కొత్త నిబంధన వేల మంది మహిళలు మేట్లుగా మారకుండా అనర్హుల్ని చేసింది. ఈ కారణంగానే తాము మేట్లుగా అర్హత పొందకుండా ఉన్నామని ఇప్పటికే జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మహిళలు తెలిపారు. ఇప్పుడు స్మార్ట్‌ఫోన్లు ఉన్న పురుషులకు మేట్లుగా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇక ఈ ఎన్ఎంఎంఎస్ ఆప్‌ను ఉపయోగించడంలో తమకు సరియైన శిక్షణ ఇవ్వలేదని ఎంపికైన అనేక మంది మేట్లు చెప్పారు. ఫలితంగా కార్మికుల హాజరు నమోదులో ఏర్పాడే దోషాల కారణంగా వారి వేతనాల చెల్లింపులు కోతకు, జాప్యానికి గురవుతాయి.

ప్రక్రియలో దోషాలు

ఈ ఎన్ఎంఎంఎస్ ఆప్‌ను పైలట్ ప్రాజెక్టుగా గత సంవత్సరం ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ ఆప్ అమలులో చాలా దోషాలున్నాయని అధికారులు, కార్యకర్తలు అనుభవపూర్వకంగా ధృవీకరించారు. కానీ వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలేవీ అందుబాటులో లేవు. సమాచార హక్కు దరఖాస్తులు కూడా ఎటువంటి సంతృప్తికరమైన పరిష్కారాలను చూపలేదు. ఈ ఆప్ అమలులో దోషాలు కొనసాగుతున్నప్పటికీ, మే 13,2022న ఎన్ఆర్ఈజీఏ పని ప్రదేశాల్లో (20మంది కంటే ఎక్కువ కార్మికులు ఉన్నచోట) ఎన్ఎంఎంఎస్ ఆప్ తప్పకుండా అమలు చేయాలనీ, ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప మాన్యువల్ హాజరుకు ఎలాంటి అవకాశం లేదని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ జారీ అయిన వారం రోజుల లోపు అనేక మంది, పైలట్ ప్రాజెక్టులో ఏర్పడిన దోషాల లాంటి దోషాల గూర్చి ఫిర్యాదులు సమర్పించారు. కానీ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఇంతవరకు ఎలాంటి పరిష్కారాల్ని చూపలేదు, ఎలాంటి హామీలు ఇవ్వలేదు.

భౌతికంగా లేని రికార్డులు

చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పథకాల పర్యవేక్షణకు హామీ ఇవ్వడం, పారదర్శకతను పెంచడం ద్వారా పౌరుల బాధ్యతను పెంచే లక్ష్యంతో ఈ ఆప్ ఏర్పడిందని చెపుతున్నారు. కానీ వాస్తవంలో దానికి పూర్తి విరుద్ధంగా జరుగుతున్నట్లు కనిపిస్తున్నది. కార్మికులు సంతకాలు చేసిన హాజరు రికార్డులు లేకుంటే వారు చేసిన పనికి, పనికి హాజరైన రుజువులు ఎలాంటివి కార్మికుల వద్ద ఉండవు. ఎన్ఆర్ఈజీఏ ప్రాజెక్ట్‌లో పని చేసినవారి హాజరు రికార్డులు ఎన్ఆర్ఈజీఏ వెబ్సైట్‌లో కూడా లేవని జార్ఖండ్ రాష్ట్రంలోని సింఘ్ భూమ్ జిల్లాకు చెందిన కార్మికులు చెప్పారు. కార్మికులు రుజువుగా ఉపయోగించే భౌతిక రికార్డులు అందుబాటులో లేకుంటే వారు పనికి హాజరైనట్టు రుజువు చేసే మార్గాలేవీ వారికి లేకపోవడంతో పని చేసిన దానికి వారు వేతనాలు కోల్పోతారు. ఇది ఎన్ఎంఎంఎస్ ఆప్ మెరుగుపరిచే పేరుతో పారదర్శకతను, పౌరుల బాధ్యతను హరిస్తున్న తీరు.

ఎన్ఆర్ఈజీఏలో అవినీతి పెరిగిపోతున్న ఒక సమస్యగా మారుతున్నది. నకిలీ హాజరు రికార్డుల ద్వారా నిధులు కైంకర్యం అవుతున్నాయి. వాస్తవ సమయం, హాజరుపై ఎన్ఎంఎంఎస్ దృష్టి పెట్టడం అవినీతిని పరిష్కారించే మార్గం, అయితే ఈ అవినీతి పైన, దాన్ని పరిష్కారించే ఎన్ఎంఎంఎస్ విధానం పైన గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ స్పష్టత ఇవ్వలేదు. పారదర్శకత లేదా వేగవంతమైన చెల్లింపుల ప్రక్రియల విషయంలో ఎన్ఎంఎంఎస్ ఆప్ పనితీరును అంచనా వేయడానికి ఎలాంటి

స్థిరమైన పని సమయాలున్న కార్మికుల హాజరును పర్యవేక్షించేందుకు ఈ ఆప్ ఉపయోపడుతుండగా, అనేక రాష్ట్రాల్లో, ఉపాధి హామీ పనుల వేతనాలు ప్రతి రోజు చేసిన పని ఆధారంగా లెక్క కడతారు. కార్మికులు స్థిరమైన పని గంటలకు కట్టుబడి ఉండే అవసరం లేదు. ఈ సౌకర్యమే ఉపాధి హామీ పథకం పనికి ఉండే డిమాండ్‌కు కీలకమైనది. కానీ ఈ ఆప్ ద్వారా హాజరు నమోదు ప్రక్రియ, కార్మికులు రోజంతా పని ప్రదేశంలో అనివార్యంగా ఉండే పరిస్థితికి దారి తీస్తుంది. ఇది ఉపాధి కూలీల ఇబ్బందులకు కారణమవుతుంది.


కొలమానాలు లేవు.

సామాజిక తనిఖీలు బలోపేతం చేయాలి

ఈ ఆప్‌పై కేంద్రీకరించడానికి లేదా ఇతర సంక్లిష్టమైన సాంకేతిక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి బదులుగా సామాజిక తనిఖీలు బలోపేతం చేయాలని మేం బలంగా నమ్ముతున్నాం. ఎన్ఆర్ఈజీఏ వారి పంచాయతీ పరిధిలో ఎలా పనిచేస్తుందో వారే చెబుతారు. గతంలో తనిఖీలు బాగా జరిగేవి. కానీ సామాజిక తనిఖీ యూనిట్లు, గ్రామసభలు లాంటి పౌర కేంద్రీకృత సంస్థలను బలోపేతం చేయడానికి బదులు కార్మికులకు అందుబాటులో లేని, వారికి అర్థంకాని సాంకేతిక సంస్కరణలను ప్రవేశపెట్టడానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ దృష్టి పెడుతున్నట్టు కనపడుతున్నది.

పౌరుల బాధ్యత, పారదర్శకతలను మెరుగు పరిచేందుకు ఉద్దేశించబడిన ఆప్, ఎన్ఆర్ఈజీఏ కార్మికులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఫీల్డ్ అధికారులతో చర్చించకుండానే అమలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. ఎన్ఆర్ఈజీఏ క్షేత్రస్థాయిలో వాస్తవ పనితీరు పట్ల ఎన్ఎంఎంఎస్ చాలా గుడ్డిగా వ్యవహరిస్తుంది. భాగస్వాములతో ఎలాంటి చర్చలు చేయకుండా సంస్కరణలను ప్రవేశపెట్టే గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అలవాటు ఎన్ఆర్ఈజీఏలో పొందుపరిచిన పారదర్శకత, పౌర భాగస్వామ్య సూత్రాలకు అనుగుణంగా లేదు. ఎన్ఎంఎంఎస్ అమలులోని అనేక సమస్యల వల్ల ఎన్ఆర్ఈజీఏ కింద పని చేయడం కార్మికులకు కష్టంగా ఉంది. ఫలితంగా కార్మికులు పని చేసే హక్కును కోల్పోతున్నారు.

"ద హిందూ" సౌజన్యంతో
అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451



ఆధునిక శాస్త్రసాంకేతికతను ఆకలింపు చేసుకోలేమా..!

వివిధ డిజిటల్ అంతర్జాల మాధ్యమ వేదికల్లో సమాచారాన్ని టైప్ చేయడం, సమాచారాన్ని అన్వేషించడం, సమాచారాన్ని మూల్యాంకనం చేయడం, సమాచారాన్ని వితరణ చేయడం లాంటి ఆధునిక యుగపు పరిజ్ఞానం కలిగిన పౌరులను 'డిజిటల్ లిటరేట్స్'గా వర్గీకరిస్తారు. ప్రపంచవ్యాప్తంగా 15-24ఏండ్ల లోపు యువతలో 71శాతం ఇంటర్నెట్ వాడుతున్నారని, డిజిటల్ అసమానతలతో 346మిలియన్ల యువత (పేద అభివృద్ధి చెందిన దేశాలు) ఇంటర్నెట్‌కు దూరంగా ఉన్నారని తేలింది. ఇండియాలో 38శాతం కుటుంబాలు (61శాతం పట్టణ, 25శాతం గ్రామీణ) డిజిటల్ లిటరసీ కలిగి ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల ఇంటర్నెట్ లిటరసీ జాబితాలో భారత ర్యాంకు 73గా విశ్లేషించారు. డిజిటల్ టెక్నాలజీతో ఉత్పత్తి, కార్యదక్షత, వనరుల నిర్వహణ, పారదర్శకత, అత్యున్నత ఖచ్చితత్వం, సంతృప్తికర సేవలు, జవాబుదారీతనం, ఇన్నోవేషన్, వేగంగా మార్కెటింగ్, ఆదాయవృద్ధి, సమకాలీనత లాంటి అనేక అభివృద్ధి సాధన ప్రయోజనాలు ఉన్నాయి. అదే సమయంలో అంతకు మించిన సవాళ్ళూ ఉన్నాయి.

డిజిటల్ యుగపు సవాళ్ళు: అంతర్జాల అయోమయ, మాయాజాల, కృత్రిమ వలలో చిక్కిన నేటి యువత తీవ్రమైన బహుమితీయ సవాళ్ళను, ప్రమాదకర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తున్నది. డిజిటల్ యుగ యువత ఎదుర్కొంటున్న ముఖ్య సవాళ్ళలో సామాజిక(సోషియల్), భౌతిక(ఫిజికల్), మానసిక(సైకలాజికల్), నైతిక(మోరల్) అంశాలు అనేకం దాగి ఉన్నాయి.

సామాజిక (సోషయల్) సవాళ్ళు: చిరుప్రాయం నుంచే ఇంటర్నెట్ అద్భుత వలయంలో గంటల పాటు గడుపుతున్న డిజిటల్ కాలంలో ఏకాంతంలో కంప్యూటర్ గేమ్స్, సామాజిక మాధ్యమాల్లో విహారాలతో మానవ సంబంధాలు బలహీణ పడడం, నేత్ర జబ్బులు, అశ్లీల పోస్టుల పరిచయాలు, లైంగిక దురాలోచనలు, అత్యాచారాలు, సైబర్ బుల్లీయింగ్, అక్రమ మానవ రవాణలు, విచిత్ర ప్రవర్తనలు, బాలలపై అత్యాచారాలు, సామాజం నుంచి వెలి వేసిన భావన, అభ్యంతరకర ప్రవర్తన, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడం, ఆత్మహత్య ధోరిణి, బాల కార్మికులు, వెట్టిచాకిరీ, చదువుపై ఏకాగ్రత లోపించడం, ఆటపాటలకు దూరం కావడం, వ్యక్తిత్వ వికాసం ఆగి/తరిగి పోవడం, కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నం కావడం, సామాజిక ఘర్షణలు లాంటి అవలక్షణాలు కలుగుతాయి.

శారీరక (ఫిజికల్) సవాళ్ళు: గంటల తరబడి అంతర్జాలాన్ని పట్టుకొని సోఫాలు, కుర్చీలు, బెడ్స్‌కు వేలాడడం వల్ల శారీరక వ్యాయామాలు లోపించడంతో బాల్యంలోనే స్థూలకాయ సమస్యలు, ఫాస్ట్ ఫుడ్స్ పట్ల వ్యామోహం, కదలిక లేని నిశ్చల జీవనశైలితో నేటి బాలలు, మానసిక ఒత్తిడి, నేర ప్రవృత్తి, ఆన్‌లైన్ మోసాలు, ఆత్మన్యూనత భావన, వ్యక్తిగత సమాచారాన్ని దాచి పెట్టడం లాంటి పలు తీవ్రమైన శారీరక మానసిక సవాళ్ళను ఎదుర్కొంటున్నారు. డిజిటల్ ఉపకరణాల వలలో చిక్కి దృష్టి, కీళ్ళు, కండరాలు, వెన్నెముక, ఒత్తిడి, చర్మ, శ్వాస, మానసిక, నిద్రలేమి సమస్యలకు దారి తీస్తున్నాయి.

మానసిక (సైకలాజికల్) సవాళ్ళు: డిజిటల్ వలయ దుష్ప్రభావంతో పిల్లల్లో పలు మానసిక సమస్యలు కనిపిస్తాయి. అసాంఘిక ప్రవర్తనలు, లైంగిక వికృతాలోచనలు, కులమత వివక్షలు, వికృత క్రీడలు, మహిళల పట్ల విపరీత ధోరిణి, మానసిక విపరీతాలు లాంటి అనేక సమస్యలు యువత భవితకు అడ్డుగా నిలుస్తున్నాయి.

నైతిక, మతపర (మోరల్, రిలిజియస్) సవాళ్ళు: సాంస్కృతిక, నైతిక, మతపరమైన విపరీత ప్రవర్తనలతో పాటు ఛాందస వాదనలు, మత విద్వేషాలు, రెచ్చగొట్టే ఉపన్యాసాలు, భావ కాలుష్యాలు, జాతి వర్ణ వర్గ వివక్షలు, అసహనం, తీవ్రవాద ఆలోచనలు, ఉగ్రవాద భావనలు, అశాంతి, అస్థిర సమాజం లాంటి సమస్యలు పిల్లల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అశ్లీల మాధ్యమాలు అరచేతిలో అందుబాటులో ఉన్నందున ఆల్కహాల్, డ్రగ్స్, స్మోకింగ్ కన్న అతి ప్రమాదకరమైన దుష్పరిణామాలైన లైంగిక హింసలు, మహిళ వేధింపులు, అత్యాచార హత్యలు లాంటి అనైతిక సమస్యలు పెరుగుతున్నాయి. స్మార్ట ఫోన్ రూపంలో నీలి వీడియోలు అందుబాటులోకి రావడంతో బాలికల్లో 33శాతం, బాలల్లో 13శాతం లైంగిక హింసకు గురికావడం జరిగినట్లు తేలింది.


డిజిటల్ యుగంలో అద్భుత అవకాశాలు: విద్య, డిజిటల్ నైపుణ్యం, ఆశావహ దృక్పథం కలిగిన యువతకు డిజిటల్ ప్రపంచం రెడ్ కార్పెట్ వెల్‌కమ్ పలుకుతోంది. పుట్టుకతోనే ఇంటర్నెట్ అనుభవిస్తున్న పిల్లల్ని 'డిజిటల్ నేటివ్స్', ఇంటర్నెట్ వినియోగాన్ని నేర్చుకుంటున్న పెద్దల్ని 'డిజిటల్ ఇమ్మిగ్రాంట్స్'గా తరాలను వర్గీకరించాల్సి వస్తున్నది. డిజిటల్ ప్రపంచంలో విహరిస్తున్న నేటి బాలబాలికలు, యువతీయువకులు తీవ్రమైన సమస్యలతో సంసారం చేస్తూ శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, భావోద్వేగ రోగులుగా మిగిలి పోవడంతో ప్రపంచ మానవాళి భవిత ప్రశ్నార్థకం అవుతున్నది. డిజిటల్ విప్లవ సునామీతో యువతకు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దారులు తెరుచుకున్నాయి. ఆధునిక యువత మారుతున్న శాస్త్ర సాంకేతికతలను ఆకలింపు చేసుకొని, క్రమం తప్పకుండా శాస్త్రసాంకేతికత లను ఒంటపట్టించుకొని, ఇందులోని సాను కూలతలను ప్రతికూలతను ఆకళింపుకుని వ్యవహరిస్తేనే పురోగమనం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి , సెల్: 9949700037

జోషీమఠ్... మానవ తప్పిదమే

పర్యావరణ లేదా సామాజిక సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా చేపట్టే అభివృద్ధి పనులు ప్రగతికి దారి తీయవని... అధికారులను ముఖ్యంగా ప్రస్తుత ప్రభుత్వ హయాంలోని అధికార యంత్రాంగాన్ని ఒప్పించాలంటే పూర్తిగా విపత్తు జరిగితే కాని వారికి అర్థమవనట్లు కనిపిస్తోంది. బద్రీనాథ్‌కు ముఖద్వారంలా భావించే పవిత్ర పట్టణమైన జోషీమఠ్‌లో చోటు చేసుకుంటున్న విషాదం, ఉత్తరాఖండ్ హిమాలయాల్లో వరుసగా జరుగుతూ వస్తున్న విషాదాలు, విపత్తుల్లో తాజాది. అడ్డూ అదుపులేని నిర్మాణాలు, మౌలిక వసతులు, పట్టణీకరణ వంటి చర్యల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడుతోంది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని పశ్చిమ హిమాలయాల్లో ఇలా మానవ తప్పిదాల కారణంగా సంభవిస్తున్న విపత్తులు ఇటీవల కాలంలో బాగా ఎక్కువవుతున్నాయి. మానవ ప్రేరిత వాతావరణ మార్పులు-భారీగా వర్షాలు పడడం ఫలితంగా వరదలు సంభవించడం, కొండ చరియలు విరిగిపడడం వంటివి-ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి.

ఆరు వేల అడుగుల ఎత్తులో ఉన్న జోషీమఠ్‌లో చాలా చోట్ల నేల కుంగుతుండడంతో పెద్దగా పగుళ్ళు ఏర్పడి ఇళ్ళు, భవనాలు, రోడ్లు బీటలు వారుతున్నాయి. పట్టణంలో దాదాపు నాలుగో వంతు ఇలాగే దెబ్బ తింది. ఇప్పటి వరకు బాగా ప్రభావితమైన నాలుగు జోన్‌లలో 720కి పైగా ఇళ్ళు తీవ్రంగా దెబ్బ తిన్నాయని అంచనా వేశారు. 89 భవనాలను తక్షణమే కూల్చివేసేందుకు గుర్తించారు. ఇవి నివాసయోగ్యతకు అనువుగా లేవని, పైగా వీటివల్ల సమీప భవనాలు కూడా ప్రమాదంలో పడతాయని భావించారు. ఆ 89 భవనాల్లో నివాస భవంతులు, హోటళ్ళు ఉన్నాయి. వందలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మిగిలినవారు ఈ తరలింపు ప్రక్రియ కోసం ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా, గతంలో పదే పదే హెచ్చరికలు వచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం చివరకు కేంద్ర ప్రభుత్వం కూడా చాలా ఉదాసీనంగా వ్యవహరించడం వల్లనే తమ పట్టణం ఇంతలా విధ్వంసానికి గురవుతోందంటూ జోషీమఠ్ బాధితులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆందోళనలకు దిగుతున్నారు. దెబ్బతిన్న భవనాల నుండి తక్షణమే తమను తాత్కాలిక షెల్టర్లకు తరలించాలని, నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తమను కూడా దేశంలోని 'అభివృద్ధి శరణార్థుల' జాబితాలో చేర్చాలని కోరుతున్నారు. ఒకపక్క ప్రజలు తమ ఇళ్ళను, ఆదాయాలను, జీవనోపాధులను కోల్పోతుంటే... మరోపక్క కాంట్రాక్టర్లు, కమర్షియల్ ప్రాజెక్టులు మాత్రం విధ్వంసకర అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్నారు. జోషీమఠ్ విపత్తు వల్ల దెబ్బతిన్న వారికి, ప్రభుత్వ ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యానికి బాధితులైన వారందరికీ పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించాలి. తమకు రావాల్సిన వాటి కోసం నిరవధికంగా వేచివుండే పరిస్థితి లేకుండా తక్షణమే వారికి అందాల్సిన నష్టపరిహారం అందచేయాలి.



పదే పదే హెచ్చరికలు వచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం చివరకు కేంద్ర ప్రభుత్వం కూడా చాలా ఉదాసీనంగా వ్యవహరించడం వల్లనే తమ పట్టణం ఇంతలా విధ్వంసానికి గురవుతోందంటూ జోషీమఠ్ బాధితులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆందోళనలకు దిగుతున్నారు. దెబ్బతిన్న భవనాల నుండి తక్షణమే తమను తాత్కాలిక షెల్టర్లకు తరలించాలని, నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అయితే, సున్నితంగా ఉండే పర్వత పర్యావరణ వ్యవస్థను, దాని దుర్బలత్వాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రమాదకరమైన పట్టణీకరణ చర్యలు చేపట్టడం, రహదారులు, జల విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించి నిర్మాణ కార్యకలాపాలను కొనసాగిస్తున్న సమస్యను తప్పనిసరిగా పరిష్కరించాల్సి ఉంది. జోషీమఠ్ విపత్తు తర్వాత తక్షణ స్పందన చర్యలకు సంబంధించిన నిర్ణయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల సమావేశంలో తీసుకున్నారు. జాతీయ విపత్తు నిర్వహణా సంస్థ, భారత జియాలాజికల్ సర్వే, జాతీయ జల విద్యుత్ సంస్థలు గతంలో ఇచ్చిన నివేదికలు, వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియా లజీ పెంచిన ప్రమాద సూచికలను పట్టించుకోలేదు. దాదాపు 50ఏండ్ల క్రితం నాటి ప్రఖ్యాత ఎం.సి.మిశ్రా కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ నివేదికతో సహా ఈ సంస్థలు ఇచ్చిన అధ్యయనాల నివేదికలు, ఇతర నిపుణులు ఈ ప్రాంత భౌగోళిక స్వరూపాన్ని, భూకంపాల పరంగా ఈ ప్రాంత దుర్బలత్వాన్ని, ప్రధాన నిర్మాణ కార్యకలాపాల పర్యవసాన ప్రమాదాలను నొక్కి చెప్పాయి. చాలా బలహీనమైన, అస్థిరమైన నేలపై... గతంలో కొండ చరియలు విరిగిపడడం, హిమనదీ ప్రవాహాల వల్ల వదులైన నేలతో కూడిన రాతి ఉపరితలంపై... జోషీమఠ్, ఈ ప్రాంతంలోని పలు ఇతర పట్టణాలు నిర్మించబడ్డాయని ఈ నిపుణులు తెలిపారు. దీనివల్ల నివాసితులు, పర్యాటకుల పరంగా ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్న భారాలను మోసే సామర్థ్యం పరిమితమవుతోంది. భూకంపాలు వచ్చే జోన్-5గా ఈ ప్రాంతాన్ని వర్గీకరించారు. అంటే భూకం పాలు ప్రకంపనలు రావడానికి అత్యధికంగా అవకాశమున్న ప్రాంతంగా గుర్తించారు. దీనికి తోడు, ఈ ప్రాంతంలో బ్లాస్టింగ్‌లు జరపడం, సొరంగాలు తవ్వడం వంటి భారీ నిర్మాణ కార్యకలాపాలతో పరిస్థితి మరింత తీవ్రతర మైంది. పేలవమైన నిర్మాణ ప్రణాళికల కారణంగా సహజసిద్ధమైన నీటి పారుదలకు ఆటంకం ఏర్పడి స్తంభించిపోవడం కూడా ఈ ప్రాంత అస్థిరతకు, కొండచరియలు ఎక్కువగా విరిగి పడేందుకు కారణమైంది. ఫలితంగా, జోషీమఠ్ ప్రాంతం ఏడాదికి 6.5 సెంటీమీటర్లు చొప్పున కుంగుతోందని ఉపగ్రహ డేటా వెల్లడిస్తోంది.

ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ దామి దీన్ని ప్రకృతి విపత్తుగా అభివర్ణిస్తూ, తప్పుదారి పట్టిస్తున్నారు. కాగా మరోవైపు ఎన్‌టిపిసి చేపట్టిన తపో వన్-విష్ణుఘడ్ జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ కార్యకలాపాల్లో భాగంగా చేపట్టిన సొరంగం పట్టణానికి, జోషీమఠ్-బద్రీనాథ్ హైవేకి దగ్గరగా ఉంది. అయితే స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో దీన్ని నిలిపివేశారు. ఈ ప్రాంతంలో పేలుళ్ళను నిషేధించారు. కానీ వివిధ నిర్మాణ ప్రాంతాల్లో బ్లాస్టింగ్ షెడ్యూళ్ళను ప్రకటించే సైన్ బోర్డులను స్థానికులు ఎత్తి చూపిస్తున్నారు. ఇప్పటికీ, నిర్మాణాలపై నిషేధం ఉన్నప్పటికీ, ఎలాంటి పర్యవేక్షణ లేకపోతే, ఏదో కొంత నిర్మాణ కార్యకలాపాలు ఆ ఏరియాలో కొనసాగుతూనే ఉంటాయని టి.వి చానెళ్ల చెబుతున్నాయి. ఇలా మొత్తంగా నియంత్రణ లేకపోవడం, నిబంధనల అమలు లేకపోవడం అనేది ఈ ప్రాంతంలోని మౌలిక నిర్మాణ కార్యకలాపాలన్నిట్లో కనిపిస్తుంది. ప్రధాన పుణ్యక్షేత్రాలతో కలిపే ప్రసిద్ధ చార్‌ధామ్ హైవేను విస్తరించడానికి సుప్రీం కోర్టు అనుమతిం చింది. దాంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగింది. ఆ కార్యకలాపాలపై ఎలాంటి నియంత్రణలు విధించలేదు. 'ఎలాంటి మూల్యాన్ని చెల్లించైనా అభివృద్ధిని సాధించాలనే' ఈ వైఖరికి జోషీమఠ్ ఈనాడు మూల్యాన్ని చెల్లిస్తోంది.

జోషీమఠ్‌లోని ఇతర ప్రాంతాల్లో కూడా రాబోయే నెలలు, సంవత్సరాల్లో ఇలా నేల కుంగు బాటుకు గురయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాంతం లోని ఇతర పట్టణాలు, ప్రాంతాలు కూడా ఇలాగే దుర్బలంగా ఉన్నాయి. రుద్రప్రయాగ్ లోయలో కూడా ఇప్పటికే ఇండ్లకు, ఇతర భవనా లకు పెద్ద పెద్ద పగుళ్ల వస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

ప్రస్తుతం జోషీమఠ్ విపత్తును ఎదుర్కొన డానికి ఏ విధమైన చర్యలు తీసుకున్నా దానికన్నా ముందుగా దుర్బలమైన పశ్చిమ హిమాలయాల పర్వత సానువుల్లో మౌలిక వసతులు, ఇతర నిర్మాణ కార్యకలాపాలకు సంబంధించి అవసరమైన సమగ్ర సమీక్ష జరగాల్సి ఉంది. స్థానికులకు, పర్యాటకులకు జరిగే ప్రమాదాన్ని కనీస స్థాయికి తగ్గిస్తూ పర్యావరణ పరంగా సున్నితమైన అభివృద్ధిని సాధించే దిశగా బాగా ఆలోచించిన మార్గాన్ని అనుసరించాల్సి ఉంది.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

ప్రతి సంవత్సరం డబ్బు నిర్వహణకు సంబంధించిన ఆర్థిక ప్రణాళికలు రచించుకోవడం.. వాటిని చేరుకోవడంలో విఫలమవడం.. చాలామంది విషయంలో జరిగేదే. దాంతో డబ్బు వృధా అవడంతో పాటు వెనక్కి తిరిగి చూసుకుంటే అనుకున్న పని ఒక్కటీ పూర్తి కాదు. మరి ఇలాంటి అలసత్వానికి చెక్ పెట్టాలంటే కొన్ని నియమాలు పాటించాలంటున్నారు నిపుణులు. దీనివల్ల ఏడాదంతా ఆర్థిక స్థిరత్వం సాధించడంతో పాటు డబ్బుతో ముడిపడి ఉన్న పనులన్నీ సవ్యంగా పూర్తయ్యే అవకాశాలూ ఉన్నాయంటున్నారు. అవేంటో తెలుసుకుందాం...



నియమాలు పాటించండి

డబ్బు పొదుపు చేసే విషయంలో 'వచ్చే నెల నుంచి మొదలుపెడతా!' అనే నియమం పెట్టుకుంటారు కొందరు. ఇక నెలలు గడిచినా దాన్ని ఆచరణలో పెట్టరు. అయితే ఈ వాయిదాను వాయిదా వేయాలంటే.. ఈ ఏడాది నుండే కచ్చితంగా 'మనీ సేవింగ్ ఛాలెంజ్' తీసుకోమంటున్నారు నిపుణులు. మీకొచ్చే ఆదాయంలో ఖర్చులు పోను.. దేనికెంత డబ్బు పక్కన పెట్టాలనుకుంటున్నారో ముందుగా ఓ ప్రణాళిక వేసుకోవాల్సి ఉంటుంది. అంటే నెలవారీ ఖర్చుల కోసం మినహాయించి.. మిగతా డబ్బులో అత్యవసర నిధి, ప్రయాణ నిధి, ఇంకా ఇంటికి కావాల్సిన వస్తువులేవైనా కొనాలనుకుంటే వాటి కోసం.. ఇలా విడివిడిగా కొంత మొత్తంలో డబ్బులు దాచుకోవడం మొదలుపెట్టాలి. ఇలా చేయడం వల్ల ఒక దాని కోసం దాచిన డబ్బును మరొకదానికి వినియోగించాల్సిన అవసరం రాదు. ఫలితంగా ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తపడచ్చు.



అవగాహన పెంచుకోండి

'మహిళలకు డబ్బు నిర్వహణ తెలియదు.. ఎంత డబ్బు సంపాదిస్తున్నా.. దాని పొదుపు-మదుపుల దగ్గరికొచ్చేసరికి మాత్రం ఇంట్లో ఉండే మగాళ్ల పైనే ఆధారపడతారు..' అనుకుంటారు చాలామంది. అయితే ఎంతోమంది మహిళలు ఆర్థిక విషయాల్లో అవగాహన పెంచుకొని సమాజంలో ఉన్న ఈ ధోరణిని క్రమంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాదు.. కోట్లు పెట్టుబడి పెట్టి సొంతంగా వ్యాపారాలు చేస్తున్నారు.. లాభాలూ ఆర్జిస్తున్నారు. ఈ కొత్త ఏడాదిలో మీరూ వాళ్ల జాబితాలో చేరచ్చు. పెట్టుబడులు, పొదుపు-మదుపులు, నష్టపోకుండా డబ్బును పొదుపు చేసే ఇతర మార్గాలేంటి?.. ఇలా ఆర్థికంగా ప్రతి విషయంలో అవగాహన పెంచుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో అవసరమైతే నమ్మకస్తులైన నిపుణుల సహాయం తీసుకోండి. అయితే ఇలా కొత్తగా తెలుసుకునే సమయంలో ఒక్కోసారి కొంత డబ్బు నష్టపోయినా బాధపడద్దు. ఎందుకంటే దానివల్ల మనకు బోలెడన్ని విషయాలు తెలుస్తాయి. ఇలా ఇకపై మీ డబ్బు నిర్వహణ బాధ్యతలన్నీ మీరే చూసుకోవడం వల్ల మరికొంతమందిలో స్ఫూర్తి నింపచ్చు.



అనుకున్నవి అనుకున్నట్టుగా

కొత్త సంవత్సరంలో ఇల్లు కట్టుకోవాలి, ఫ్లాట్ తీసుకోవాలి, ఇంటి స్థలం కొనుక్కోవాలి, కొత్త వ్యాపారం ప్రారంభించాలి.. ఇలా ఎంతోమందికి ఎన్నెన్నో కలలు, ఆశయాలు. కానీ అవి నెరవేరేది కొంతమంది విషయంలోనే అని చెప్పచ్చు. అయితే చాలామంది విఫలమవడానికి సరైన ప్రణాళికలు వేసుకోకపోవడమే ప్రధాన కారణం అంటున్నారు నిపుణులు. కాబట్టి అనుకున్న పనులు అనుకున్నట్టుగా పూర్తి కావాలంటే.. ఆదాయంలో నుంచి కొంత డబ్బు వెనకేసుకోవడమే ముందున్న మార్గమంటున్నారు.

అదనపు ఆదాయం

వచ్చే జీతం సరిపోక ఆ ఏడాదంతా ఆర్థిక కష్టాలు ఎదుర్కొనే వారూ లేకపోలేదు. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే.. అదనపు ఆదాయ మార్గం వెతుక్కోవడం మేలంటున్నారు నిపుణులు. అంటే.. ఒకేసారి రెండు ఉద్యోగాలు చేయమని దాని ఉద్దేశం కాదు.. వారాంతాల్లో లేదా సమయం దొరికినప్పుడు మీలోని సృజనకు పదును పెట్టి.. విభిన్న వస్తువులు తయారుచేయచ్చు. మీకు ఫ్యాషన్ డిజైనింగ్ వచ్చుంటే.. ఖాళీ సమయాల్లో ఆయా దుస్తుల్ని డిజైన్ చేయడంపై దృష్టి సారించచ్చు. మీలో ఉన్న సృజనను, వివిధ రకాల నైపుణ్యాలను వీడియోల రూపంలో రూపొందించి.. సోషల్ మీడియాలో పోస్ట్ చేయచ్చు.. ఇలా ఆలోచించాలే కానీ అదనపు ఆదాయ మార్గాలకు కొదవే లేదు.

బాగా ఆలోచించండి

దుస్తులు, చెప్పులు, ఇతర యాక్సెసరీస్.. ఇలాంటి విషయాల్లో చాలామంది అమ్మాయిలు అస్సలు రాజీ పడరు. కావాలంటే ఒక జత ఎక్కువే కొని పెట్టుకుంటారు.. కానీ అస్సలు అడ్జస్ట్ అవ్వరు. అయితే ఇలా అదనంగా కొనే వస్తువుల విషయంలో కాస్త ఆలోచించాల్సిందే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే అది మీకు నిజంగానే అవసరమా? లేదంటే ఇతరుల్ని చూసి మీరు కావాలనుకుంటున్నారా? అనేది ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలి. అలాగే మీరు కొనాలనుకున్న వస్తువులు కూడా ఏదైనా 'డిస్కౌంట్ ఆఫర్స్', 'క్యాష్ బ్యాక్', 'కూపన్ కోడ్స్'.. వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్న షాపింగ్ వెబ్‌సైట్స్ నుంచి కొనుగోలు చేయడం ఉత్తమం. ఇక ఆఫ్‌లైన్‌లో కొనాలనుకున్న వారు.. పండగలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో ఆయా షాపుల్లో పెట్టిన 'డిస్కౌంట్ సేల్స్' వినియోగించుకుంటే డబ్బూ ఆదా అవుతుంది. కావాలనుకున్న వస్తువులూ మన సొంతమవుతాయి.

వారి మనసు తెలుసుకుంటూ...



తల్లిదండ్రుల ప్రేమానుబంధం.. చిన్నారుల ఎదుగుదలపై మంచి ప్రభావాన్ని చూపిస్తుందంటున్నారు నిపుణులు. వారి మనసును తెలుసుకుంటూ.. ప్రేమను పంచే తల్లిదండ్రుల పెంపకంలో పిల్లల మానసికారోగ్యం పెంపొందుతుందని సూచిస్తున్నారు.

• రకరకాల కారణాల రీత్యా పిల్లలు చిన్న కుటుంబాల్లో పెరగాల్సి వస్తుంది. కొన్ని కుటుంబాల్లో అయితే తోబుట్టువులూ లేక ఒంటరితనానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల మధ్య ఉండే అన్యోన్యత, అనుబంధాలు చిన్నారుల మానసిక ఎదుగుదలపై మంచి ప్రభావాన్ని చూపిస్తాయి. అయితే ఉద్యోగ ఒత్తిళ్ల, పెరుగుతున్న గ్యాడ్జెట్ల వినియోగం, భార్యాభర్తలిద్దరికీ కనీసం మాట్లాడుకునే సమయం చిక్కకపోవడం వంటివన్నీ పిల్లలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. తమ ఆలోచనలను పంచుకోవడానికి తల్లిదండ్రులకు సమయం ఉండకపోవడంతో పిల్లలు ఒంటరితనానికి లోనై, కుంగుబాటుకు గురవుతున్నారు.

• ఉద్యోగ ఒత్తిడి, తల్లిదండ్రులు ఏదో ఒక కారణంతో ఒకరిపై మరొకరు నిందలు వేసుకోవడం, బాధ్యతలను పంచుకోవడంలో విమర్శించుకోవడం, దూషించుకోవడం వంటివన్నీ పిల్లలపై చెడు ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. పెద్దల ప్రవర్తన అర్థంకాక, వారెందుకు కోపంగా ఉంటున్నారో అవగాహన లేక చిన్నారులు తీవ్ర ఆందోళనకు గురవుతారు. తల్లిదండ్రుల సమస్యలు ఏంటో తెలియక, పిల్లలు తమ ఆలోచనలను పంచుకోవడానికి భయపడుతుంటారు. ఇవన్నీ వారి మానసిక ఆరోగ్యాన్ని కుంటుపడేలా చేసి, వారి ఎదుగుదలకు అవరోధాలవుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే పిల్లలెదుట సమస్యలను చర్చించుకోకూడదు. వారికి వీలైనంత ఎక్కువ సమయాన్ని కేటాయించడమే కాకుండా, దాన్ని ఆహ్లాదంగా ఉంచడానికి ప్రయత్నించాలి. దంపతుల సంభాషణ అన్యోన్యంగా, ప్రేమపూర్వకంగా, పరస్పర గౌరవంతో ఉండాలి. ఆ ప్రేమానుబంధం పిల్లలపై మంచి ప్రభావం చూపి వారూ ఇతరులతో ప్రేమపూర్వకంగా వ్యవహరించేలా చేస్తుంది.

• చిన్నారులకు కేటాయించే సమయంలో 80 శాతాన్ని వారి భావోద్వేగాలను గుర్తించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి వినియోగించాలి. మిగతా 20 శాతం వారితో ప్రేమగా, అనునయంగా మాట్లాడాలి. పిల్లలతో గడపాల్సిన సమయానికి అధిక ప్రాముఖ్యతనివ్వాలి. కలిసి భోజనం చేయడం, కథలు వినిపించడం, రోజూ వారికెదురైన అనుభవాలను తెలుసుకోవడం, ఆలోచనలను పంచుకోవడం వంటివన్నీ వారిని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి దోహదం చేస్తాయి.

ఇట్ల చేద్దాం



తలస్నానం చేశాక జుట్టుని డ్రయ్యర్లతో ఆరబెడుతున్నారా? ఇక మీదట ఆ పని చేయకండి. వేడి వల్ల వెంట్రుకలు చిట్లి పాడవుతాయి. తడి తలపై మెత్తటి తువాలుతో ఒత్తాలే కానీ, బలవంతంగా రుద్దడం, దులపడం వంటివీ చేయొద్దు. ఇవన్నీ జుట్టుని బలహీన పరుస్తాయి.

పిల్లల ఆరోగ్యం జాగ్రత్త

తీసుకునే ఆహారం విషయంలో మనమే మన కోరికల్ని కంట్రోల్ చేసుకోలేం. అలాంటిది పిల్లలెలా వింటారు. చలికాలమైనా ఐస్‌క్రీమ్ కావాలని, అనారోగ్యమని తెలిసినా పిజ్జా, బర్గర్లు తింటామని మారాం చేస్తుంటారు. ఇలాంటప్పుడు పిల్లల్ని నియంత్రించడం, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను పిల్లలకు అలవాటు చేయడం తల్లులకు కత్తి మీద సాములాంటిది. అయితే చిన్నారులకు ఒక్కో ఆహార పదార్థం అలవాటు చేసేటపుడు హెల్దీ ఆప్షన్స్ ఎంచుకోవాలని దానికోసం మన పూర్వీకులు పాటించిన ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను వారికి అలవర్చాలని సూచిస్తున్నారు నిపుణులు. ఇలా పిల్లలకు పసి వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తే.. పెద్దయ్యాక కూడా వారు అవే అలవాట్లను కొనసాగించే అవకాశం ఉంటుంది. దాంతో తల్లులకు తమ పిల్లల ఆరోగ్యం విషయంలో ఎలాంటి దిగులూ ఉండదని చెబుతున్నారు.

• ఆరోగ్యంగా ఉంటేనే అన్నీ సక్రమంగా జరుగుతాయి. అయితే పిల్లలు మాత్రం ఇవేవీ వినిపించుకోరు. అవి ఆరోగ్యానికి మంచివి కావు.. అని చెప్పినా అవే కావాలని పట్టుబడతారు. పెద్దయ్యాక పిల్లలు ఇలా తయారుకాకుండా ఉండాలంటే చిన్నతనం నుంచే వారికి ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను అలవాటు చేయాలి. మన పెద్దలు తమ పిల్లల విషయంలో పాటించిన చిట్కాలను, ఆరోగ్యకరమైన వంటకాలను మనమూ మన పిల్లలకు అలవాటు చేయించాలి.



• సీజన్ మారుతున్న కొద్దీ మనం ఎలాగైతే మన ఆహారపుటలవాట్లలో మార్పులు-చేర్పులు చేసుకుంటామో.. పిల్లల విషయంలోనూ ఇది పాటించాలి. తాజాగా, చక్కటి పోషకాహారంతో కూడిన పదార్థాలు అందిస్తే.. అవి వారిని ఆయా కాలాల్లో ఎదురయ్యే ఎన్నో అనారోగ్యాలకు దూరంగా ఉంచుతాయి. ఇక ఈ చలికాలంలో సాధారణంగానే పిల్లల్లో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంటుంది. పైగా ఇది పండగల సీజన్ కూడా. ఇలాంటి సమయాల్లో స్వీట్స్, డెజర్ట్స్.. వంటివి చేసుకోవడం మామూలే. అయితే చక్కెరకు బదులు బెల్లం, దాల్చినచెక్క పొడి.. వంటి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. పిల్లలకు అటు ఆరోగ్యకరమైన ఆహారం, ఇటు అప్పుడప్పుడూ వారికి నచ్చిన ఆహారం అందిస్తూ వారి ఆహారపు కోరికల్ని అదుపు చేస్తే వాళ్ళ మనం చెప్పిన మాట వింటారు. ఆరోగ్యంగా ఉంటారు. అలాగే ఎప్పుడైనా జలుబు, దగ్గు అనిపిస్తే ఆవిరి పట్టడంతో పాటు రోజూ రాత్రి పడుకునే ముందు పసుపు కలిపిన పాలు తాగించడం వంటివి చేయాలి.

బీజేపీది దుష్ట రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

సరుకుల మాదిరి కొనుగోలు చేస్తోందన్నారు. బీజేపీ వ్యతిరేక శక్తిగా ఉన్న బీఆర్ఎస్‌తో సీపీఐ, సీపీఐ(ఎం) కలిసివెళ్లాలని నిర్ణయించుకున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీని ఓడించే శక్తి లేదని మునుగోడులో స్పష్టమైందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఎజెండా అని తమ్మినేని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యలపై పోరాడుతామన్నారు. బీజేపీ పాలనలో దేశం తిరోగమనం వైపు నడుస్తోందన్నారు. తెలంగాణలో నైతిక విలువలు, అభ్యుదయ భావాలు అధికంగా ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రజల్లో వామపక్ష భావజాలం ఎక్కువగా ఉందన్నారు. బీజేపీ కాషాయ రాజకీయాలు, మత రాజకీయాలు తెలంగాణలో పారవని స్పష్టం చేశారు. 48కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేసి కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తున్న ప్రధాని మోడీని సీఎం కేసీఆర్ వ్యతిరేకిస్తే ఆయన వెంట కార్మికులు నడవడం సబబు అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, స్కైలాబ్‌బాబు, బట్టుపల్లి అనురాధ, జిల్లా నాయకులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, మాయ కృష్ణ పాల్గొన్నారు

భువనగిరి కోర్టుకు తమ్మినేని, నేతలు హాజరు

అంబోజు నరేష్, స్వాతి కుల దురహంకార హత్య దోషులను శిక్షించాలని టీ-మాస్ ఆధ్వర్యంలో జూన్ 9, 2017లో జరిగిన రాస్తారోకోపై కేసులో భాగంగా శుక్రవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, అరుణోదయ సాంస్కృతిక వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు విమలక్కలతోపాటు ఏడుగురు కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు ఎనిమిది మందిపై నమోదైంది. ఈ కేసులో ఏ1గా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఏ2 గా తమ్మినేని వీరభద్రం, ఏ3గా విమలక్క, ఏ4గా రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య, ఏ5గా రాజారాం నాయక్, ఏ6 గా కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ, ఏ7గా రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఏ8గా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య పేర్లను నమోదు చేశారు.

తమ్మినేని వీరభద్రం, విమలక్క... ఇతర నాయకులను బార్ అసోసియేషన్, ఐలు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఇస్మాయిల్, జిపి నాగారం అంజయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశవరెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సింహయాదవ్, ఐలు అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, లాయర్స్ యూనియన్ నాయకులు రామిరెడ్డి, సోమయ్య, జగతయ్య, బొల్లెపల్లి కుమార్ పాల్గొన్నారు.

31 నుంచి పార్లమెంట్

న్యూఢిల్లీ : 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ విషయాన్ని శుక్రవారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ 6 వరకు 66 రోజుల పాటు జరగనున్నాయి. పార్లమెంట్ నూతన భవనంలో తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభోపన్యాసం చేస్తారు. రాష్ట్రపతిగా ఆమె ఎన్నికైన తరువాత మొదటిసారిగా పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపర్చనున్నారు. ఆ తరువాత పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. మరుసటి రోజు ఫిబ్రవరి 1న వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు.

రెండు విడతలుగా..

ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. తొలి విడతలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు, రెండో విడతలో మార్చి 13 నుంచి ఏప్రిల్ 6 వరకు జరగనున్నాయి. ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12 వరకు విరామం ఉంటుంది. తొలి విడతలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, వార్షిక బడ్జెట్ పై చర్చ జరుగుతుంది. రెండో విడతలో ఆయా శాఖలకు సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు గ్రాంట్స్ కోసం డిమాండ్‌లను పరిశీలించడం, మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన నివేదికలను రూపొందించడం, పలు బిల్లులకు ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ చేయనున్నది.

బడి గోస

(మొదటిపేజీ తరువాయి)



విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని సూచిస్తున్నదని నిపుణులు తెలిపారు. కొందరు టీచర్లు స్కూళ్లలో అదనపు క్లాసులు తీసుకోగా, తల్లిదండ్రులు కొందరు తమ చిన్నారులను ప్రయివేటు కోచింగ్ క్లాసులకు పంపారు. ప్రభుత్వం కూడా సిలబస్‌ను తగ్గించి విద్యార్థులపై అధిక భారం మోపకుండా చేసింది. తమిళనాడు వంటి రాష్ట్రాలైతే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థుల కోసం కమ్యూనిటీ రెమిడియల్ క్లాసులను నిర్వహిస్తున్నాయి.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే 2021 ప్రకారం.. 2017తో పోలిస్తే గణితం, భాషలలో అభ్యాసనలు పడిపోయాయి. "గ్రామాల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు ఆన్‌లైన్ విద్యకయ్యే సౌకర్యాలు లేవు. లాక్‌డౌన్ కాలంలో చాలా కొద్ది మంది మాత్రమే ఆన్‌లైన్ తరగతులకు హాజరయ్యారు" అని వారణాసికి చెందిన ఒక ప్రభుత్వ స్కూల్ టీచర్ అన్నారు. దాదాపు 60 శాతం మంది చిన్నారులు ఆన్‌లైన్ విద్యావకాశాలను పొందలేకపోయారని 2020లో అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ తన అధ్యయనంలో పేర్కొన్న విషయం విదితమే. ఆన్‌లైన్ క్లాసులకు వాస్తవ తరగతులకు మధ్య తేడా ఉన్నదనీ, ఆన్‌లైన్ విద్య ఒక విరామం లాగా అనిపించిందని మీరట్‌లోని ఒక ప్రయివేటు పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి శిఖర్ జుబిన్ రాయ్ అన్నారు. తాను అదనంగా మరింత కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. డిజిటల్ తరగతుల కారణంగా చదవడం, రాయడం మందగించిందని చెప్పారు.

'ఆన్‌లైన్‌తో ఉపయోగం లేదు'

ఆన్‌లైన్ క్లాసులతో పిల్లలకు ఒరిగిందేమీ లేదని తల్లిదండ్రులు తెలిపారు. స్కూల్‌కు వెళ్తేనే వ్యక్తిత్వ వికాసం జరుగుతుందనీ, ఆన్‌లైన్ క్లాసులతో శారీరకంగానూ నష్టమేనని రష్మీరాయ్ అనే ఒక మహిళ అన్నారు. ఉపాధ్యాయులు సైతం ప్రత్యక్ష తరగతి బోధనలకే ప్రాధాన్యతనిచ్చారు. కోవిడ్-19 ప్రేరేపిత లాక్‌డౌన్ అనంతరం స్కూళ్లు తెరుచుకున్నాక.. విద్యార్థులు తాము నేర్చుకున్నది మరిచిపోయారని యూపీలోని ఒక ప్రభుత్వ స్కూల్ టీచర్ దిగ్విజయ్ సింగ్ చెప్పారు. విషయాన్ని అర్థం చేసుకోవడానికి చాలా సమయాన్ని తీసుకున్నారని తెలిపారు. ఆఫ్‌లైన్ క్లాసుల్లో తాము విద్యార్థులను నేరుగా చూస్తామనీ, వారికి అర్థమైందా లేదా అనేది తెలుసుకోగలుగుతామని జార్ఖండ్‌లోని ఒక ప్రయివేటు స్కూల్ టీచర్ జ్యోతి సింగ్ తెలిపారు. ఒకవేళ విద్యార్థులకు ఏవైనా డౌట్‌లు ఉంటే తరగతి గదిలో సులభంగా నివృత్తి చేయగలుగుతామన్నారు

అదనపు క్లాసులు

తమ పిల్లలకు పాఠాలు అర్థమవడం కోసం సంపన్న కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా ట్యూటర్లను నియమించి తమ పిల్లలకు విద్యనందిస్తున్నారని ఢిల్లీ కేంద్రంగా పని చేసే థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ బడ్జెట్ గవర్నెన్స్ అండ్ అకౌంటబులిటీకి చెందిన ప్రోతివ కుండు చెప్పారు. అయితే, అందరు విద్యార్థులు ప్రయివేటు ట్యూషన్లను పొందలేకపోవడంతో అసమానతలు విస్తృతమవుతున్నాయని ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్‌కు నేతృత్వం వహిస్తున్న అంజెలా తనేజా అన్నారు. ఇటు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ విద్యార్థులపై భారాన్ని తగ్గించడంలో భాగంగా సిలబస్‌లో కోత విధించింది. ఇది విద్యా సంవత్సరాన్ని కోల్పోకుండా ఇటు విద్యార్థులకు.. అటు ఉపాధ్యాయులకు సులభతరం చేసిందని నిపుణులు తెలిపారు. మోడీ ప్రభుత్వం అనాలోచితంగా, ఏకపక్షంగా లాక్‌డౌన్ వంటి నిర్ణయాన్ని తీసుకొని అమలు చేసిందనీ, దీని ప్రభావం ముఖ్యంగా పేద విద్యార్థుల పైనే పడిందని నిపుణులు చెప్పారు. సిలబస్‌లో కోత అనేది విద్యార్థులకు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగించినా దీర్ఘకాలంలో ఇది నష్టాన్ని తీసుకొస్తుందని హెచ్చరించారు. కోల్పోయిన విద్యను విద్యార్థులకు అందించే విషయంలో కేంద్రం చొరవ చూపాలని తెలిపారు. ఇందుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అదనపు తరగతులు(రెమిడియల్ క్లాసులు) నిర్వహించాలని సూచించారు.

బీజేపీ నెంబర్ వన్ దోషి..

- వచ్చేనెల 10న జాతీయ రహదారుల దిగ్బంధనం
- అనాథల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి
- ఈ నెల 31న ఇందిరాపార్కు వద్ద దీక్ష : విలేకర్ల సమావేశంలో మందకృష్ణ

నవతెలంగాణ - హైదరాబాద్ బ్యూరో

ఎస్సీ వర్గీకరణకు ప్రారంభం నుంచి మద్దతు ప్రకటిస్తూ.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అంశాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న బీజేపీ అసలు దోషని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విమర్శించారు. మోడీ సర్కార్‌పై ప్రత్యక్ష పోరాట కార్యాచరణకు దిగుతామనీ, ఇక ఆ సర్కార్‌పై సమరమేనని తెలిపారు. డబులింజన్ సర్కారొస్తేనే సమస్యల పరిష్కారం సులువవుతుందని బీజేపీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పదేపదే చెబుతున్నారని గుర్తుచేశారు. మరి కర్నాటకలో డబులింజన్ సర్కారే కదా! ఉన్నది.. ఆ రాష్ట్రంలో జస్టిస్ సదాశివన్ కమిషన్ రిపోర్టును ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించటంలో కేంద్ర ప్రభుత్వంతోపాటు కర్నాటక ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ఎన్నికల సందర్భంలో బీజేపీ తమ ఎన్నికల ప్రణాళికలో ఉషామెహ్రా కమిషన్ సిఫారుసులను అమలు చేస్తామని ప్రకటించిందనీ, ఇప్పుడెందుకు నోరుమెదపటం లేదో చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన మోడీ, తొమ్మిదేండ్లయినా..ఈ అంశం చర్చకు రాకపోవటం మాదిగల పట్ల చిన్నచూపు తప్పితే మరొకటి కాదన్నారు.కార్పొరేట్లకు అనుకూలమైన బిల్లులను రాత్రికి రాత్రే తీసుకొస్తున్నారని గుర్తుచేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా బీజేపీపై ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించాలని భావిస్తున్నట్టు తెలిపారు.ఫిబ్రవరి ఒకటి నుంచి తొమ్మిది వరకు ఎల్బీ నగర్ చౌరస్తా నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పాదయాత్ర చేయనున్నట్టు తెలిపారు. పదో తేదీన 12గంటల జాతీయ రహదారి దిగ్బంధనం వేలాది మందితో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరనున్నట్టు చెప్పారు.

అనాథపిల్లల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం..

రాష్ట్ర ప్రభుత్వం అనాథపిల్లల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. అనాథ పిల్లలు ప్రభుత్వ బిడ్డలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే గతంలో ప్రకటించారనీ, వారిని ఆదుకుంటామని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ హామీకి ఏడున్నరేండ్లయిందని చెప్పారు. ఇదే అంశంపై వేసిన మంత్రి ఉపసంఘం సిఫారసులు ఎమయ్యాయో చెప్పాలని ప్రశ్నించారు.అనాథ పిల్లలను ఆదుకోవాలంటూ మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పీ) ఆధ్వర్యంలో ఈ నెల 22న సంబంధిత బాధ్యులకు వినతి పత్రాలు అందజేయనున్నట్టు తెలిపారు.23న అన్ని జిల్లా కేంద్రాల్లో స్వచ్ఛంద సంస్థలు,ప్రజాసంఘాలు, పార్టీలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తామన్నారు. 31న ఇందిరాపార్కు వద్ద మహాదీక్ష చేపడతామని ప్రకటించారు. విలేకర్ల సమావేశంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, అనాద వెంకటయ్య, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగమే సర్వోన్నతం

(మొదటిపేజీ తరువాయి)

శాసన వ్యవస్థ (పార్లమెంటు)కు జవాబుదారీ వహించాల్సి వుంటుందనీ, ఎంపీలు ప్రజలకు జవాబుదారీ వహించాల్సిందేనని తెలిపారు. ఈ మొత్తం రాజ్యాంగ నిర్మాణ క్రమంలో ఎక్కడ కూడా ప్రజల సార్వభౌమాధికారాన్ని భర్తీ చేసే వ్యవస్థ మరొకటి లేదని ఏచూరి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో భారత గణతంత్ర, లౌకిక, ప్రజాతంత్ర లక్షణాన్ని ధ్వంసం చేసి ఆ స్థానంలో అసహన ఫాసిస్టు హిందూత్వ రాష్ట్ర ఏర్పాటుకు జరుగుతున్న ఈ కుట్రలను అడ్డుకొని వాటిని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎస్సై, కానిస్టేబుల్

- తుది రాత పరీక్ష తేదీల్లో స్వల్ప మార్పులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) పరీక్షల నేపథ్యంలో ఎస్సై, కానిస్టేబుల్ తుది రాత పరీక్ష తేదీల్లో స్వల్ప మార్పులను చేస్తున్నట్టు రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వి.వి శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మార్చి 12న జరగాల్సిన ఎస్సై (ఐటీ), ఏఎస్ఐ (ఫింగర్ ప్రింట్స్ బ్యూరో) తుది రాతపరీక్షను ఒక రోజు ముందు 11వ తేదీకి మారుస్తూ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. గతంలో ప్రకటించిన విధంగానే పరీక్షా సమయం ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే, ఏప్రిల్ 23న జరగాల్సిన సివిల్ కానిస్టేబుల్, తత్సమాన పోస్టులకు జరగాల్సిన పరీక్షను 30వ తేదీన జరపనున్నట్టు ఆయన చెప్పారు. ఈ పరీక్షకు సైతం పరీక్షా సమయం గతంలో ప్రకటించిన విధంగానే ఉంటుందని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ పరీక్షలకు హాజరుకావడానికి గానూ అభ్యర్థులకు ఈ వెసులుబాటు కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఏసీబీకి చిక్కిన ఎస్సై

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఒక వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ బహద్దూర్‌పుర పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ డీజీ డాక్టర్ రవిగుప్తా తెలిపిన వివరాల ప్రకారం.. ముజీబుద్దీన్ అనే వ్యక్తి కుమారుడిపై బహద్దూర్‌పుర పోలీసు స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది.

హామీలను నెరవేర్చండి

- సీఎస్‌కు వీఆర్ఏల జేఏసీ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తమకిచ్చిన హామీలను నెరవేర్చాలని వీఆర్ఏ జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని వీఆర్ఏ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శభాకాంక్షలు తెలిపారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వీఆర్ఏలకు తక్షణమే పేస్కేలు ఇవ్వాలని కోరారు. అర్హులైనవారందరికీ ప్రమోషన్లు కల్పించాలనీ, వారసత్వ ఉద్యోగాలివ్వాలని విన్నవించారు. 80 రోజుల సమ్మె కాలపు వేతనాలను ఇవ్వాలనీ, సమ్మె కాలంలో పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ..సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మెన్ రాజయ్య, కోచైర్మెన్ రమేశ్ బహదూర్, కన్వీనర్ సాయన్న, కో కన్వీనర్లు వంగూరు రాములు, మాధవనాయుడు, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ మార్పునకు టీచర్లే నాంది..



నాగటి నారాయణ నగర్
(మన్నెగూడ)నుంచి బొల్లె జగదీశ్వర్

సమాజంలో మార్పు తెచ్చే శక్తి ఉపాధ్యాయులకే ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. అందుకు వారు నాంది పలకాలని ఆమె పిలుపునిచ్చారు. విలువలతో కూడిన విద్యనందించటం ద్వారా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి త్వరలోనే అనుమతిస్తామనీ, వాటిని భర్తీ చేసేందుకు నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని హామీనిచ్చారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ అంశంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలన్నింటికీ ఈ యేడాది పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఐదో మహాసభలు శుక్రవారం రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో స్ఫూర్తిదాయకంగా ప్రారంభమయ్యాయి. తొలుత రాగన్నగూడలోని జెడ్పీహెచ్ఎస్ నుంచి మన్నెగూడలోని బీఎంఆర్ సార్థ కన్వెన్షన్ సెంటర్ వరకు ఉపాధ్యాయులు మహా ప్రదర్శనను నిర్వహించారు. మహిళా టీచర్లు ప్రత్యేక డ్రెస్‌కోడ్‌తో హాజరు కావటంతో ర్యాలీ అత్యంత ఆకర్షణయంగా కొనసాగింది. 'సీపీఎస్‌ను రద్దు చేయాలి, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి, ఎన్ఈపీ- 2020ని రద్దు చేయాలి, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలి. పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను నియమించాలి' అంటూ ఉపాధ్యాయులు ఈ సందర్భంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జాతీయ పతాకాన్ని టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఎన్ పురుషోత్తంరావు, ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు ఆర్ నర్సింహాచారి, టీఎస్‌యూటీఎఫ్ పతాకాన్ని పి మాణిక్‌రెడ్డి ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

అనంతరం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభకు సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేరళ ప్రభుత్వ విప్, ఆ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కెకె శైలజా టీచర్ ప్రారంభోపన్యాసం చేశారు. శాసనమండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌తోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు కూడా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... టీఎస్‌యూటీఎఫ్ నాయకులు చెప్పే అంశాల్లో బాధ్యతలతోపాటు డిమాండ్లు కూడా ఉంటాయని చెప్పారు. కరోనా సమయంలో సంక్షోభంలో ఉన్న విద్యా వ్యవస్థను కాపాడటంలో ఉపాధ్యాయుల కృషి ప్రత్యేకమైందని అన్నారు. టీవీలు, డిజిటల్ విధానంలో బోధనకు సహకరించటం ద్వారా ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులు నష్టపోకుండా వారు చూశారని వివరించారు. రాష్ట్రంలోని ఉద్యోగుల్లో సగం మంది ఉపాధ్యాయులే ఉంటారని చెప్పారు. వారి సమస్యలపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను న్యాయపరమైన సమస్యల్లేకుండా చేపట్టాలంటూ సీఎం ఆదేశించారని గుర్తు చేశారు. మోడల్ స్కూళ్ల టీచర్లకు పదోన్నతుల ప్రక్రియను చేపట్టగానే కొందరు కోర్టుకెళ్లారని చెప్పారు. పండితులు, పీఈటీల అప్‌గ్రెడేషన్ ప్రక్రియ కోర్టు పరిధిలో ఉందని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.



మనువాద భావజాలం ప్రమాదం : శైలజా టీచర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగంలో మనువాద భావజాలాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నదనీ, ఇది దేశానికే ప్రమాదకరమని శైలజా టీచర్ హెచ్చరించారు. పాఠ్యాంశాల్లో మనుస్మృతిని ప్రవేశపెట్టడం సరైంది కాదన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ ఉండాలని చెప్పడంతోపాటు స్త్రీకి స్వేచ్ఛ లేదని చెప్పే మనుస్మృతిని అంగీకరించేది లేదని ఆమె నొక్కి చెప్పారు. కర్నాటకలో బడుల గోడలకు కాషాయరంగును వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రంగంటే తమకు భయం లేదనీ, కానీ సంఘ్ పరివార్ విధానాలే ప్రగతికి వ్యతిరేకమని వివరించారు. పెట్టుబడిదారీ విధానంతో ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభంలో మునిగిపోయిందని చెప్పారు. దానికి ప్రత్యామ్నాయం సోషలిజమేనని ఉద్ఘాటించారు. సోషలిజంలో ఉపాధి అనేది హక్కుగా మనకు లభిస్తుందన్నారు. విప్లవం ఒక్కరోజులో వచ్చేది కాదని శైలజా టీచర్ ఈ సందర్భంగా తెలిపారు. అది నిరంతర ప్రక్రియని వివరించారు. మోడీ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని యువతకు ఉద్యోగాలు, ఉపాధితోపాటు భావప్రకటనా స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందన్నారు. ఫ్యూడల్ భావజాలాన్ని పెంచడం కోసమే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని రూపొందించిందని విమర్శించారు. ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం దాన్ని అంగీకరించలేదని వివరించారు. విద్యా కేంద్రీకరణ, ప్రయివేటీకరణ, కాషాయీకరణే నూతన విద్యావిధానం లక్ష్యాలని విడమరిచి చెప్పారు. ఆ రకంగా బీజేపీ విద్యారంగంలో సైతం తన మతతత్వ ఎజెండాను అమలు చేస్తున్నదని చెప్పారు. దాంతో అసలు మన రాజ్యాంగమే ప్రమాదంలో పడిందని హెచ్చరించారు. మోడీ సర్కారు దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరిస్తున్నదని వాపోయారు. ఈ క్రమంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికతత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత టీచర్లపై ఉందని ఆమె సూచించారు. సామాజిక సంస్కరణవాదులుగా, విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేలా ఉపాధ్యాయులు పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని సూచించారు. రాజ్యాంగ రక్షణ కోసం దేశంలోని అన్ని పార్టీలూ ఐక్యం కావాల్సిన తరుణం ఆసన్నమైందని చెప్పారు. బీజేపీపై పోరాడేందుకే సీఎం కేసీఆర్ బీ ఆ ర్ ఎ స్ న ు స్థాపించారని గుర్తు చేశారు. మోడీ పాలనతో ఫాసిజం రాబోతున్నదని హెచ్చరించారు. దానికి వ్యతిరేకంగా అందరం కలిసి ఐక్యంగా ఎ ం ా డ ా ల ని పిలుపునిచ్చారు.



వైషమ్యాలను రెచ్చగొడుతున్న బీజేపీ : నాగేశ్వర్

మతం పేరుతో బీజేపీ ప్రభుత్వం వైషమ్యాలను రెచ్చ గొడుతున్నదని మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్ అన్నారు. సమాజంలో భావజాల యుద్ధం నడుస్తున్నదనీ, ఈ సమయంలో ప్రగతిశీల ఉపాధ్యాయులు మౌనంగా ఉండొద్దని కోరారు. ఆర్థిక అంతరాలుండొద్దంటూ రాజ్యాంగం చెప్తున్నదనీ, సామాన్యులకు రోజు కూలి రూ.300 వస్తే, అదానీకి రోజుకు రూ.1,600 కోట్ల మేర ఆదాయమొస్తుందని వివరించారు. పాలకుల విధానాల వల్ల ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని చెప్పారు. రాజ్యాంగం, ఫెడరల్ వ్యవస్థ, భావప్రకటనా స్వేచ్ఛపై దాడి జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సీబీఐ, ఈడీ తరహాలో న్యాయమూర్తులను నియమిస్తామంటూ కేంద్ర న్యాయ శాఖ మంత్రి చెప్పటం శోచనీయమని అన్నారు. తమిళనాడు గవర్నర్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వాకౌట్ చేయడం సరైంది కాదన్నారు. తెలంగాణ గవర్నర్‌కు రాజ్యాంగం గురించి తెలియదని ఆయన ఎద్దేవా చేశారు. మంత్రిమండలి సలహా మేరకే నిర్ణయాలు తీసుకోవాలనీ, గవర్నర్లకు ప్రత్యేక అధికారాల్లేవని గుర్తు చేశారు.



పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని రద్దు చేస్తావా..? పీఠాన్ని వదులుకుంటావా? : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) చట్టాన్ని రద్దు చేస్తావా... ఢిల్లీ పీఠాన్ని వదులుకుంటావా? అంటూ మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తున్నదని తెలిపారు. ఆ విధానాల్లో భాగంగానే సీపీఎస్ విధానాన్ని అమల్లోకి తెచ్చారని వివరించారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆగకుండా సీపీఎస్ విధానం రద్దు కాబోదని చెప్పారు. మోడీ సర్కార్ కేంద్రీయ విశ్వవిద్యాలయాలను మనువాద కేంద్రాలుగా మారుస్తున్నదని అన్నారు. రోహిత్ వేములది ఆత్మహత్య కాదనీ, అది ప్రభుత్వ హత్య అని చెప్పారు. మోడీ విధానాలతో దేశంలోని ఆర్థిక, సామాజిక రంగాల్లో అసమానతలు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే కాకుండా కేంద్రీయ విద్యాలయాల్లోనూ ఉపాధ్యాయ ఖాళీలున్నాయని తెలిపారు. సీపీఎస్, ఎన్ఈపీ రద్దు కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కోసం వెంటనే షెడ్యూల్‌ను ప్రకటించాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలుంటేనే ఉపాధ్యాయులకు హక్కులుంటాయని ఎస్టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం సంయుక్త అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని పురాతన కాలంనాటి పరిస్థితులను విద్యారంగంలోకి తెచ్చేందుకు నూతన విద్యావిధానాన్ని కేంద్రం తీసుకొచ్చిందని ఆమె తెలిపారు. ఎన్ఈపీని రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రికా ప్రధాన సంపాదకులు పి మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం వద్ద మహాసభలను నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఉపాధ్యాయులంతా టీఎస్‌యూటీఎఫ్ వైపు చూస్తున్నారని చెప్పారు. తమ సంఘం సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడం తోపాటు ప్రతి అంశాన్నీ శాస్త్రీయంగా ఆలోచిస్తుం దని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జి.జైపాల్ యాదవ్, రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ అనితా హరినాథ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకట రమణారెడ్డి, డీసీసీబీ చైర్మెన్ మనోహర్‌రెడ్డి, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్, టీఎస్‌యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి, ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, సిహెచ్ దుర్గాభవాని, కోశాధికారి టి లక్ష్మారెడ్డి, ఆహ్వానసంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఈ గాలయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్, టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.





ఘనంగా ప్రారంభమైన టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభ

- వేలాదిగా తరలివచ్చిన ఉపాధ్యాయులు
- రాగన్నగూడెం నుంచి సభ ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన
- జాతీయ పతాకం, ఎస్టీఎఫ్ఐ, యూటీఎఫ్ పతాకాల ఆవిష్కరణ
- అమరులను స్మరిస్తూ స్థూపానికి ప్రముఖుల నివాళి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర 5వ మహాసభ రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లోని బీఎమ్ఆర్ కన్వెన్షన్ కామ్రేడ్ అంబటి నాగయ్యనగర్, కామ్రేడ్ ముంత ఆంజనేయులు ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం 9గంటలకు రాగన్నగూడెం నుంచి సభ ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సుమారు రెండు కిలో మీటర్ల మేర సాగిన ఈ ర్యాలీలో వేలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 'ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.. విద్యా హక్కులను కాపాడాలి.. యూటీఎఫ్ జిందాబాద్.. ఉపాధ్యాయుల ఐక్యత వర్ధిల్లాలి.. సాధిస్తాం సాధిస్తాం అమరుల ఆశయాలు సాధిస్తాం' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా ఉపాధ్యాయులు నినాదాలతో హోరెత్తించారు. తమ సమస్యలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. 'పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అన్న నినాదాలతో ర్యాలీ ఉత్సాహవంతంగా సాగింది. ఈ ర్యాలీలో మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో ర్యాలీ ముందు వరుసలో ఉన్నారు.

జెండా ఆవిష్కరణలు..

ర్యాలీ అనంతరం సభా ప్రాంగణంలో సంఘం సీనియర్ నాయకులు జెండాలను ఆవిష్కరించారు. టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతినిధులు జాతీయ పతాకానికి గౌరవ వందనం చేస్తూ జనగణమన గీతాన్ని ఆలపించారు.

ఎస్టీఎఫ్ఐ జెండాను సీనియర్ నాయకులు ఆర్.నర్సింహాచారి ఎగురవేశారు. టీఎస్‌యూటీఎఫ్ 5వ మహాసభ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జెండాను సీనియర్ నాయకులు, ఉమ్మడి మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.మాణిక్‌రెడ్డి ఎగురవేశారు. ప్రతినిధులు పతాకానికి అభివాదం తెలుపుతూ నినాదాలు చేశారు. 'ఎగరాలి ఎగరాలి, ఎర్రెర్రని జెండా.. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ జెండా.. అధ్యయనం-అధ్యాపన సామాజిక స్పృహతో.. హక్కులు, బాధ్యతలు ఎదలో నింపుకున్న జెండా' అంటూ పాటలు ఆలపించారు. పిడికిలెత్తి రెడ్ సెల్యూట్ చేశారు. అనంతరం అమర వీరులను స్మరిస్తూ.. మహాసభలకు హాజరైన కేరళ ప్రభుత్వ విప్ కె.కె శైలజా టీచర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జంగయ్య, చావ రవి, మహాసభ ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాలయ్య, వెంకటప్ప, తదితరులు అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

సంక్లిష్టంగా విద్యావ్యవస్థ

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

నేడు దేశంలో విద్యా వ్యవస్థ సంక్లిష్టంగా ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇందుకు కారణమని వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులే అవసరం లేదని మోడీ సర్కారు అంటున్నదనీ, దీంతో హక్కులు ప్రశ్నార్థకం అయ్యాయని చెప్పారు. ఈ చిక్కుముడి విప్పాల్సిన బాధ్యత టీచర్లదేనని స్పష్టం చేశారు. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఐదో మహాసభ ప్రతినిధుల సభలో ప్రారంభోపన్యాసం చేశారు. సామాజిక వివక్ష కొనసాగుతోందని, చదువు అందరికీ చేరేలా యూటీఎఫ్ పరిష్కారం కనుకొనాలని అన్నారు. ప్రజలంతా చదువుకునేలా విద్యా వ్యవస్థను నిర్మించాలని సూచించారు. అంబానీ, బిర్లా కమిషన్ చేసిన సిఫార్సులను నేటి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ప్రైవేటు యూనివర్సిటీలు అందులో భాగమేనని అభిప్రాయపడ్డారు. మన్మోహన్, మోడీ విధానాలు ప్రయివేటీకరణను ప్రోత్సహించేలా ఉన్నాయని విమర్శించారు. మతోన్మాదం ఎదైనా ఉన్మాదమేనని అన్నారు. విద్యారంగంలో యూటీఎఫ్ నమూనా ముందుకు రావాల్సిన అవసరంలేదని అభిప్రాయపడ్డారు. కొత్త విధానాలతో ప్రజల్ని చైతన్యం చెయ్యాలని పిలుపు నిచ్చారు. విద్యా వ్యవస్థను నాశనం చేసే చర్యలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. వృత్తిరీత్యా పాఠాలు చెబుతూనే, ప్రవృత్తిగా ప్రజలను చైతన్యం చెయ్యాల్సిన అవసరం ఎంతైనా వుందని చెప్పారు. నిజమైన మేధావులుగా టీచర్లు వ్యవహరించాలనీ కోరారు.



డేటాపై ముసుగు

ప్రభుత్వ నిర్ణయాలకు, విధానాల రూపకల్పనకు...ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసే 'డాటా'నే ఆధారం. సర్వేల్లోని సమాచారమే కీలకం. కానీ మోడీ సర్కార్ 'డేటా' అనే మాట వినడానికి ఇష్టపడటం లేదు. 'సామాజిక ఆర్థిక, కుల గణన' సర్వే అంతా పూర్తయ్యింది. విడుదలకు నో చెప్పింది. అలాగే కుటుంబ వినియోగదార్ల వ్యయ నివేదిక-2017-18ను కూడా విడుదల చేయలేదు. జన గణన, సామాజిక, ఆర్థిక, కుల గణన, ఆరోగ్య నిర్వహణ వార్షిక నివేదిక, పేదరికం..మొదలైన నివేదికలేవీ కేంద్రం విడుదల చేయటం లేదు. దేశంలో ప్రజల జీవన స్థితిగతులపై ఒక అంచనాకు రావడానికి దోహదం చేసే 'డేటా'పై మోడీ సర్కార్ ముసుగేసి దాస్తోంది. వారాంతపు, నెలవారీ నివేదికలతో ప్రజల్ని మభ్యపెడుతోంది.

న్యూఢిల్లీ : జన గణన-2021, కుల గణన చేపట్టకుండా కేంద్రం కాలయాపన చేస్తోంది. జాతీయ నేర గణాంకాల నివేదిక విడుదల ఏడాది ఆలస్యమైంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే కూడా సమయానికి విడుదల కాలేదు. దేశంలో వాస్తవ పరిస్థితులు బయటకు రాకుండా చేయటమే లక్ష్యంగా మోడీ సర్కార్ వెళ్తోందని, అందులో భాగంగానే 'డేటాకు ముసుగు' వేస్తోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సర్వేలు..అందులోని సమాచారం ప్రభుత్వ విధాన రూపకల్పనకు అత్యంత కీలకం. ఈ నివేదికల్లోని డాటా ఆధారంగానే సంక్షేమ, అభివృద్ధి పథకాలు, వాటికి కేటాయించాల్సిన నిధులపై ప్రభుత్వాలు ఒక అంచనాకు రాగలుగుతాయి. అయితే ఈ నివేదికల సమాచారం బయటకు రాకుండా మోడీ సర్కార్ వీలైనన్ని ఎత్తులు వేస్తోంది.

కీలకమైన 12 నివేదికలు

భారత ప్రభుత్వం విడుదల చేసే నివేదికల్లో అత్యంత ముఖ్యమైనవి 20 ఉన్నాయి. ఇందులో జన గణన, సామాజిక, ఆర్థిక, కుల గణన, ఆరోగ్యం, పేదరికం, వ్యవసాయ వేతనాలు, ఉన్నత విద్య..మొదలైన సర్వేల సమాచారం బయటకు రావటం కేంద్రంలోని పాలకులకు ఇష్టం లేదు. కాలయాపన చేస్తూ, ప్రభుత్వ సమాచారాన్ని తారుమారు చేయటమే పనిగా కేంద్రం ముందుకు వెళ్తోందన్న విమర్శలున్నాయి. రాజకీయ ప్రేరేపితమైన సమాచారాన్ని మోడీ సర్కార్ ప్రజలకు అందుబాటులో ఉంచుతోంది. ఉన్నత విద్య, వైద్యం, నేరాలు...నివేదికలు చాలా కీలకం. వీటి ఆధారంగానే ప్రభుత్వ విధానాల రూపకల్పన సాధ్యపడుతుంది. వార్షిక నివేదికలను పక్కకు పెట్టడం మరో ఎత్తుగడ. వారాంతపు, నెలవారీ నివేదికలను రూపొందించే వ్యవస్థలను కేంద్రం తయారుచేసిందని, విస్తారమైన 'డేటా బేస్'ను రూపొందించే వ్యవస్థను కేంద్రం బలహీనపర్చిందని నిపుణులు చెబుతున్నారు.

సర్వే పూర్తయినా..నో

ఆయా శాఖల్లో సర్వేలు పూర్తయి డాటా విడుదలకు సిద్ధంగా ఉన్నా..కేంద్రం అడ్డుకుంటోంది. ప్రజలకు అందుబాటులోకి తేవడానికి మోడీ సర్కార్ ఆమోదం తెలపటం లేదు. సర్వేలో వెలువడ్డ సమాచారం మింగుడుపడక పోవటం, రాజకీయంగా తమకు ప్రతికూలంగా ఉండటం వల్లే సర్వే సమాచారాన్ని బయటపెట్టక పోవడానికి కారణమని నిపుణులు ఆరోపిస్తున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రతి మూడేండ్లకు ఒకసారి విడుదల కావాలి. కానీ మోడీ హయాంలో చాలా నెలలపాటు విడుదల కాకుండా ఆపారు. పదేండ్ల క్రితం నాటి 2011-12 సర్వేనే పాలకులు వాడుతున్నారు. 2017-18 సర్వే విడుదలకు సిద్ధమైనా కేంద్రం విడుదల చేయటం లేదు. నిజానికి దేశవ్యాప్తంగా సర్వే చేపట్టి..పెద్ద ఎత్తున సమాచారాన్ని సేకరించి, విశ్లేషించే వ్యవస్థ భారత్‌లో లేదని నిపుణురాలు అవనీ కపూర్ విమర్శించారు.

వీలైనంతమేరకు కాలయాపన..

కేంద్ర ప్రభుత్వ నివేదికల్లో చాలామటుకు ఏడాదికిపైగా ఆలస్యంగా విడుదలవుతున్నాయి. ఉదాహరణకు 'బేసిక్ రోడ్ స్టాటిస్టిక్స్' నివేదిక 2018-19 మాత్రమే అందుబాటులో ఉంది. "ఓటింగ్, ఆర్థిక శాఖ నిధుల బదిలీ, జనాభా ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు..ఇవన్నీ డేటా ఆధారంగా జరుగుతాయి" అని ముంబయికి చెందిన ప్రొఫెసర్ ఎస్.చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వ స్కూల్స్, ఆరోగ్య కేంద్రాలు ఎన్ని ఉండాలి? తెలుసుకోవాలంటే జన గణన తప్పనిసరి. కుటుంబ వ్యయం, పేదరికం నివేదికలు ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ప్రధాన ఆధారం. వీటికి సంబంధించి దేశవ్యాప్త సర్వే వివరాలు లేకుండానే మోడీ సర్కార్ ముందుకు వెళ్తోంది. అంతేకాదు మిగతా సర్వేల నిర్వహణ కూడా ప్రభావితమవుతుందని నిపుణులు చెప్పారు.



జనాభా లెక్కలు

రాజకీయంగా, ప్రభుత్వ పరంగా అత్యంత కీలకం జనాభా లెక్కలు. ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ఆధారంగా కేంద్రం ముందుకు వెళ్తోంది. గ్రామీణ స్థాయిలో జనాభా, అక్షరాస్యత, వలసలు..మొదలైన అనేక విషయాలు పదేండ్ల క్రితం నాటివే ప్రామాణికంగా తీసుకుంటోంది. 2021 జన గణన చేపట్టలేకపోతున్నామని కోవిడ్-19 సంక్షోభాన్ని కేంద్రం సాకుగా చూపుతోంది. కోవిడ్ నియంత్రణలు ఎత్తేసినా..జన గణన ఎప్పుడు ఉంటుందన్నది ఎవ్వరికీ తెలియదు. కేంద్రం ఇప్పటివరకూ స్పష్టత ఇవ్వలేదు.

పేదరికం

ప్రతి 5ఏండ్లకు ఒకమారు ప్లానింగ్ కమిషన్ 'పేదిరికం అంచనాల' నివేదికను విడుదల చేయాలి. 1973-74 నుంచి ప్రతి ఐదు, ఆరేండ్లకొకమారు నివేదిక విడుదలవుతోంది. 2013 తర్వాత రావాల్సిన నివేదికను మోడీ సర్కార్ ఆపేసింది. ఇప్పటివరకూ అధికారికంగా 'పేదరికం'పై ప్రభుత్వ అంచనాలు విడుదల కాలేదు. "ఊహాజనితమైన ఎన్నికల వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన అధికార పార్టీ నాయకులకు, పాలకులకు 'డేటా సెట్స్' విడుదల కావటం ఇష్టం లేదు.

దాంతో విధాన నిర్ణయాలు సంక్లిష్టంగా మారుతాయి. ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుంది. దీన్నుంచి బయటపడటానికి డాటాను తారుమారు చేయటం, చేతివాటం ప్రదర్శించటం వంటి పనులకు పాల్పడతాయి" అని అజీం ప్రేమ్‌జీ వర్సిటీలో ప్రొఫెసర్ వికాస్ కుమార్ అన్నారు. రాజకీయాల్లో మత ప్రభావం పెరగటమూ సర్వేలు ఆలస్యం కావటం, విడుదల కాకపోవటానికి కారణమని ఆయన అన్నారు. డాటా నిర్వహణ వ్యవస్థనే కుప్పకూల్చారని, కొన్ని చోట్ల బలహీనపర్చారని ఆయన వివరించారు. గణాంకాల నిర్వహణ విభాగానికి నిధులు విడుదలు కేటాయించటం వృథా అని పాలకులు భావిస్తున్నారని అన్నారు.

చేద్దాం..చూద్దాం..

వీఆర్‌ఏల సమస్యపై సాగదీస్తున్న రాష్ట్ర సర్కారు

- ప్రగతిభవన్‌కు పిలిచారు..కూర్చోబెట్టి పంపారు
- న్యాయం చేస్తామంటూనే తాత్సారం
- ఈ సీఎస్ అయినా చొరవ చూపేనా.. సీఎం పరిష్కరించేనా..?
- కోటి ఆశలతో వీఆర్‌ఏల ఎదురుచూపులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వీఆర్‌ఏల నిరీక్షణ ఇంకా కొనసాగుతూనే ఉంది. చేద్దాం..చూద్దాం.. అంటూ నాలుగైదు నెలలుగా రాష్ట్ర సర్కారు తాత్సారం చేస్తూ సమస్యను తేగేదాక సాగదీస్తూనే ఉంది. మంత్రి కేటీఆర్ ఇప్పటిదాకా నాలుగు సార్లు చర్చలు జరిపారు...'మీ డిమాండ్లన్నీ న్యాయమైనవే..సీఎం సార్ సానుకూలంగా ఉన్నారు' అంటూనే కాలం వెళ్లదీస్తున్నారు. మరోమారు హరీశ్‌రావు కూడా పిలిచి మాట్లాడినా ప్చ్. నిష్ప్రయోజనం. ప్రగతిభవన్ నుంచి పిలుపొస్తే ఇగ తమ సమస్య పరిష్కారం అయినట్టే అని వీఆర్‌ఏలు మురిసిపోయారు. ప్రగతిభవన్‌లో పొద్దస్తమానం కూర్చోబెట్టి..ఇన్ని చాయ్‌నీళ్లు పోసి...బుక్కెడు బువ్వపెట్టి...పంపించేయటంతో వారి మురిపెం ఒక్క రోజు ముచ్చటగానే మారిపోయింది. కొత్తగా వచ్చిన సీఎస్ అయినా తమ సమస్యకు ఫుల్‌స్టాఫ్ పెడతారేమోనన్న కొండంత ఆశతో ఆమెనూ కలిశారు. సానుకూలంగా మాట్లాడిన ఆమె అయినా చొరవ చూపి...సీఎం సార్‌ని మెప్పించి సమస్య పరిష్కరిస్తుందా? అట్లాగే సాగదీస్తుందా? అనేది కాలగమనంలో తెలియాల్సిందే. రాష్ట్ర సర్కారు వీర్‌ఏల ఓపికకు ఇంకెంత కాలం పరీక్ష పెడుతున్నది చూడాల్సిందే.

రాష్ట్రంలో 24 వేలకుపైగా వీఆర్‌ఏలున్నారు. వీరిలో నూటికి 95 శాతానికిపైగా ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల వారే ఎక్కువగా ఉన్నారు. వారి చేతికొచ్చేది అరకొర వేతనాలే. అదీ చిక్కుముడులతో కూడిన కొలువే. తుమ్మితే ఉంటుందో..ఊడుతుందో తెలియని ఉద్యోగం. అలాంటి సమయంలోనే పర్మినెంట్ చేస్తామన్న సీఎం కేసీఆర్ ప్రకటన వారిలో ఆశలు రేపింది. అర్హులందరికీ ప్రమోషన్లు, పేస్కేలు, వారసత్వ ఉద్యోగాలు వస్తాయని సంబురపడ్డారు. కండ్లల్లో కాయలు కాచేలా ఎదురుచూసినా సీఎం చెప్పిన హామీ నోటికే పరిమితమైంది తప్ప ఆచరణలో గడప దాటలేదు. విధిలేని పరిస్థితుల్లో వీఆర్‌ఏలు సమ్మెలోకి వెళ్లారు. 80 రోజుల పాటు ఒకేమాట మీద కట్టుబడి ఐక్యతతో ముందుకుసాగారు. సర్కారు స్పందించకపోవడంతో గతేడాది సెప్టెంబర్ 13న చలో అసెంబ్లీకి పిలుపునిచ్చారు. సద్దిమూటలతో ఎవరికివారు తరలొచ్చి వేలాదిగా పోగవ్వటంతో సర్కారు సైతం ఖిన్నురాలైపోయింది. అసెంబ్లీ సమావేశాలుండటంతో సమస్య తీవ్రం కాకుండా జేఏసీ బృందాన్ని మంత్రి కేటీఆర్ అసెంబ్లీకి పిలుపించుకున్నారు. 'వీఆర్‌ఏల డిమాండ్లు న్యాయమైనవి. సానుకూలంగా ఉన్నాం. చనిపోతున్న వీఆర్‌ఏలందరూ తెలంగాణ బిడ్డలే. బాధగా ఉంది. స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలు, జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు కార్యక్రమాలు ముగియగానే సెప్టెంబర్ 20న చర్చలకు పిలుస్తాం' సమ్మె విరమిస్తే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి పంపారు. మంత్రి కేటీఆర్, హరీశ్‌రావు, సీఎస్ సోమేశ్‌కుమార్‌తో పలుసార్లు చర్చలూ జరిపారు. హామీలన్నీ నెరవేరినట్టేనన్నంత నమ్మించారు. 'నవంబర్ ఏడో తేదీ వరకు ఆగండి. మునుగోడు ఉప ఎన్నికల కోడ్ అయిపోగానే సమస్యను పరిష్కరిస్తాం. సీఎం మీ పట్ల సానుకూలంగా ఉన్నారు. దయచేసి సమ్మె విరమించండి' అంటూ స్వయంగా అప్పటి సీఎస్ సోమేశ్‌కుమార్‌తో నచ్చజెప్పించారు. దాంతో 80 రోజుల సమ్మెకు ఫుల్‌స్టాప్ పడింది. ఆ రోజు చర్చల సందర్భంగా సమ్మెకాలానికి సంబంధించిన వేతనాన్ని ఇప్పించేందుకు ప్రయత్నిస్తామనీ, చలో అసెంబ్లీ, ఆర్టీసీక్రాస్‌రోడ్డులో జరిగిన మెరుపు ధర్నాల సమయంలో వీఆర్‌ఏలపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని సీఎస్ హామీనిచ్చారు. మునుగోడు ఉప ఎన్నిక అయిపోయిన తర్వాత తర్వాత ఎవ్వరూ పట్టించుకోలేదు. వీఆర్‌ఏలు మరోమారు పోరాటానికి సన్నద్ధమవుతున్న మంత్రి కేటీఆర్ డిసెంబర్ 21వ తేదీన జేఏసీ బృందాన్ని పిలిపించి మాట్లాడారు. త్వరలో సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. తర్వాతి రోజే ప్రగతిభవన్‌కు పిలుపు రావటంతో ఇక తమకిచ్చిన హామీలు నెరవేరినట్టేననుకున్నారు. ఏమైందో ఏమోగానీ వీఆర్‌ఏలను పొద్దంతా అక్కడే కూర్చోబెట్టారు. రెండుమూడు సార్లు చాయ్ తాపించారు. మధ్యాహ్నం బుక్కెడు బువ్వపెట్టి సాయంత్రం కాగానే పంపించేశారు. అసలు అక్కడకు ఎందుకు పిలిచారో? పొద్దస్తమానం ఎందుకు కూర్చోబెట్టారో? అర్థంకాక వీఆర్‌ఏ జేఏసీ నాయకులు తలలు పట్టుకున్నారు. దీనినే ఉన్నతాధికారుల వద్ద జేఏసీ నేతలు ప్రస్తావిస్తే...సీఎం సార్ మీ పట్ల సానుకూలంగా ఉన్నారు. జర ఓపిక పట్టండి' అంటూ సమాధానం రావటం కొసమెరుపు. కొత్త సీఎస్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చిన సందర్భంలోనూ అదే హామీ. 80 రోజుల సమ్మె కాలం నాటి వేతనాలు ఇస్తామన్నదీ బుట్టదాఖలైంది. కేసుల ఎత్తివేత అంశమూ మరుగున పడిపోయింది. ఓపికకూ సహనం ఉంటుంది. వీఆర్‌ఏలలో అది కాస్తా నశిస్తే అంతిమంగా సర్కారుకే నష్టం.

CYIENT

CYIENT LIMITED

Regd. Office: 4th Floor, 'A' Wing, Plot No. 11, Software Units Layout, Infocity, Madhapur, Hyderabad – 500 081. Telangana, India.
Ph: 040- 67641322, Fax: 040 – 66624368. Email: company.secretary@cyient.com; Website: www.cyient.com
CIN: L72200TG1991PLC013134

Statement of Unaudited Consolidated and Standalone Financial Results for the Quarter and Nine Months Period Ended December 31, 2022 (₹ in Millions)

Sl. No.	Particulars	Consolidated results						Standalone results					
		Quarter Ended			Nine Months Ended		Year Ended	Quarter Ended			Nine Months Ended		Year Ended
		31-Dec-22	30-Sep-22	31-Dec-21	31-Dec-22	31-Dec-21	31-Mar-22	31-Dec-22	30-Sep-22	31-Dec-21	31-Dec-22	31-Dec-21	31-Mar-22
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1	**Income**												
	(a) Revenue from operations	16,182	13,962	11,834	42,645	33,532	45,344	6,053	5,166	4,559	16,307	12,737	17,505
	(b) Other income (refer note 3)	275	197	221	809	627	1,121	215	144	238	646	679	2,753
	Total income	**16,457**	**14,159**	**12,055**	**43,454**	**34,159**	**46,465**	**6,268**	**5,310**	**4,797**	**16,953**	**13,416**	**20,258**
2	**Expenses**												
	(a) Employee benefits expense	8,251	7,215	5,806	21,846	16,893	22,665	3,119	3,022	2,236	8,884	6,478	8,954
	(b) Cost of materials consumed	1,662	1,433	1,738	4,561	4,479	5,881	-	-	-	-	-	-
	(c) Changes in inventories of finished goods, stock-in-trade and work-in-progress	113	(66)	(89)	94	(157)	(175)	-	-	-	-	-	-
	(d) Finance costs	263	312	105	738	289	393	44	39	26	116	77	104
	(e) Depreciation and amortisation expense	699	630	486	1,840	1,493	1,922	271	296	246	852	737	967
	(f) Other expenses	3,323	3,334	2,261	9,333	6,263	8,795	1,360	1,320	880	3,872	2,433	3,423
	Total expenses	**14,311**	**12,858**	**10,307**	**38,412**	**29,260**	**39,481**	**4,794**	**4,677**	**3,388**	**13,724**	**9,725**	**13,448**
3	**Profit before share of loss from joint venture, exceptional items and tax (1-2)**	**2,146**	**1,301**	**1,748**	**5,042**	**4,899**	**6,984**	**1,474**	**633**	**1,409**	**3,229**	**3,691**	**6,810**
4	Share of profit/loss from joint venture	-	-	-	-	-	-	-	-	-	-	-	-
5	**Profit before exceptional items and tax (3+4)**	**2,146**	**1,301**	**1,748**	**5,042**	**4,899**	**6,984**	**1,474**	**633**	**1,409**	**3,229**	**3,691**	**6,810**
6	Exceptional items (refer note 4)	89	216	-	305	-	-	-	-	-	-	-	-
7	**Profit before tax (5-6)**	**2,057**	**1,085**	**1,748**	**4,737**	**4,899**	**6,984**	**1,474**	**633**	**1,409**	**3,229**	**3,691**	**6,810**
8	**Tax expense**												
	(a) Current tax	565	536	418	1,513	1,227	1,692	380	174	346	853	896	1,162
	(b) Deferred tax	(68)	(242)	12	(288)	(9)	69	(19)	(26)	-	(53)	(22)	(43)
	Total tax expense	**497**	**294**	**430**	**1,225**	**1,218**	**1,761**	**361**	**148**	**346**	**800**	**874**	**1,119**
9	**Net Profit for the period/year (7-8)**	**1,560**	**791**	**1,318**	**3,512**	**3,681**	**5,223**	**1,113**	**485**	**1,063**	**2,429**	**2,817**	**5,691**
	Attributable to:												
	Shareholders of the Company	**1,560**	**791**	**1,318**	**3,512**	**3,681**	**5,223**	**1,113**	**485**	**1,063**	**2,429**	**2,817**	**5,691**
	Non-Controlling interest	-	-	-	-	-	-	-	-	-	-	-	-
10	**Other comprehensive income**												
	Items that will not be reclassified subsequently to statement of profit and loss												
	(a) Remeasurements of the net defined benefit liability	1	(57)	(23)	(10)	(57)	(52)	1	(56)	(23)	(9)	(52)	(47)
	(b) Equity instruments through other comprehensive income	-	-	-	-	-	(1)	-	-	-	-	-	(1)
	(c) Income tax relating to items that will not be reclassified to statement of profit and loss	-	13	5	3	12	11	(1)	13	5	2	11	10
	Items that will be reclassified subsequently to statement of profit and loss												
	(a) Exchange differences in translating the financial statements of foreign operations	522	25	(86)	558	(95)	57	-	-	-	-	-	-
	(b) Effective portion of gain/(loss) on designated portion of hedging instruments in a cash flow hedge	(443)	63	44	(461)	199	6	(443)	63	44	(461)	199	6
	(c) Income tax relating to items that will be reclassified to statement of profit and loss	105	(15)	(15)	129	(69)	(2)	105	(15)	(15)	129	(69)	(2)
		185	**29**	**(75)**	**219**	**(10)**	**19**	**(338)**	**5**	**11**	**(339)**	**89**	**(34)**
	Attributable to:												
	Shareholders of the Company	**185**	**29**	**(75)**	**219**	**(10)**	**19**	**(338)**	**5**	**11**	**(339)**	**89**	**(34)**
	Non-controlling interests	-	-	-	-	-	-	-	-	-	-	-	-
11	**Total comprehensive income (9+10)**	**1,745**	**820**	**1,243**	**3,731**	**3,671**	**5,242**	**775**	**490**	**1,074**	**2,090**	**2,906**	**5,657**
	Attributable to:												
	Shareholders of the Company	**1,745**	**820**	**1,243**	**3,731**	**3,671**	**5,242**	**775**	**490**	**1,074**	**2,090**	**2,906**	**5,657**
	Non-controlling interests	-	-	-	-	-	-	-	-	-	-	-	-
12	**Paid up equity share capital [Face Value of ₹ 5 per share]**						**552**						**552**
13	**Other equity**						**30,614**						**25,435**
14	Earnings Per Share [Face Value of ₹ 5 per share]*												
	(a) Basic (in ₹)	14.26	7.24	12.07	32.12	33.64	47.75	10.17	4.44	9.74	22.22	25.74	52.03
	(b) Diluted (in ₹)	14.17	7.20	12.01	31.93	33.49	47.54	10.11	4.41	9.69	22.08	25.63	51.80

* EPS for the quarterly periods are not annualised

NOTES :

1. The above statement of unaudited consolidated and standalone financial results of Cyient Limited ("the Company"), which have been prepared in accordance with the Indian Accounting Standards ('Ind AS') prescribed under Section 133 of the Companies Act, 2013 ("the Act") read with relevant rules issued thereunder, other accounting principles generally accepted in India and guidelines issued by the Securities and Exchange Board of India ("SEBI") were reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors at their meetings held on January 11, 2023 and January 12, 2023 respectively. The Statutory Auditors have carried out a limited review on the unaudited consolidated and standalone financial results and issued unmodified reports thereon.

2. i Pursuant to Share Purchase Agreement ('SPA') dated April 26, 2022, the Company through its wholly owned subsidiary, Cyient Singapore Private Limited, Singapore has acquired 100% of the issued capital of Grit Consulting Pte Ltd, Singapore ('Grit') for an upfront cash consideration of ₹1,380 Mn and earn out payments based on future performance over the next two years. Consequent to this acquisition, Grit became a wholly-owned step-down subsidiary of the Company with effect from April 29, 2022 upon satisfactory completion of the closing conditions under the SPA and has been consolidated with effect from that date. During the current quarter, the Group has completed the purchase price allocation and recognised ₹826 Mn towards the fair value of net assets acquired and ₹1,697 Mn towards Goodwill. The acquisition pertains to the Company's Services Segment.

   ii Pursuant to Share Purchase Agreement ('SPA') dated June 6, 2022, the Company through its wholly owned subsidiary, Cyient Europe Limited, United Kingdom ('Cyient UK') has acquired 100% of the issued capital of Celfinet - Consultoria EM Telecomunicacoes, S.A, Portugal ('Celfinet') for an upfront cash consideration of ₹1,977 Mn and earn out payments based on future performance over the next two years. Consequent to this acquisition, Celfinet became a wholly-owned step-down subsidiary of the Company with effect from June 30, 2022 upon satisfactory completion of the closing conditions under the SPA and has been consolidated with effect from that date. During the current quarter, the Group has completed the purchase price allocation and recognised ₹1,158 Mn towards the fair value of net assets acquired and ₹2,150 Mn towards Goodwill. The acquisition pertains to the Company's Services Segment.

   iii In the quarter ended June 30, 2022, the Company entered into a business purchase agreement with Klaus IT Solutions Private Limited which also entailed the movement of manpower to the Company at a consideration of ₹850 Mn.

   iv Pursuant to Share Purchase Agreement ('SPA') dated April 22, 2022, the Company through its wholly owned subsidiary, Cyient UK has acquired 100% of the issued capital of Sentiec Oyj, Finland (Citec) for an upfront cash consideration of ₹5,667 Mn (EUR 71 Mn). Consequent to this acquisition, Citec along with its subsidiaries became wholly-owned step-down subsidiaries of the Company with effect from September 1, 2022 upon satisfactory completion of the closing conditions under the SPA and has been consolidated with effect from that date. During the current quarter, the Group has completed the purchase price allocation and recognised ₹1,428 Mn towards the fair value of net assets acquired and ₹5,168 Mn towards Goodwill. The acquisition pertains to the Company's Services Segment.

3. Other income includes: (₹ in Millions)

Particulars	Quarter ended			Nine Months Ended		Year ended
i. Net foreign exchange gain/(loss)	31-Dec-22	30-Sep-22	31-Dec-21	31-Dec-22	31-Dec-21	31-Mar-22
Standalone results	128	4	105	244	197	378
Consolidated results	176	59	111	413	207	416

   ii. In the year ended March 31, 2022, the Company received a dividend of ₹1,711 Mn from Cyient Inc, its wholly owned subsidiary and the same is recognised as 'Other income' in the standalone financial results.

4. Exceptional items:
   In the earlier period, a consolidated civil class action antitrust lawsuit was filed in a U.S. District Court, against one of the Company's US subsidiaries, among various other companies. It is alleged in the suit that the defendants agreed to restrict the employment of individuals. The Company's US subsidiary has incurred legal costs of ₹89 Mn ($ 1.1 Mn) and ₹305 Mn ($ 3.8 Mn) on the antitrust lawsuit for the quarter and nine months period ended December 31, 2022 respectively.
   Based on the information available to date, we do not believe that the aforesaid matter will have any material adverse effect on the Company's operations, financial condition, or liquidity."

5. During the quarter and nine months period ended December 31, 2022, the Company has allotted 42,569 and 2,01,282 equity shares of ₹5 each respectively, consequent to the exercise of the stock options by the associates of the Company under the Associate Stock Option Plan.

6. The Board of Directors at their meeting held on October 13, 2022 declared an interim dividend of ₹10 per share on face value of ₹5 each, total aggregating to ₹1,105 Mn and the same was paid on November 06, 2022.

7. SEGMENT REPORTING (₹ in Millions)

Particulars	Quarter Ended			Nine Months Ended		Year Ended
	31-Dec-22	30-Sep-22	31-Dec-21	31-Dec-22	31-Dec-21	31-Mar-22
	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
Segment revenue						
Services	13,798	12,068	9,674	36,481	27,705	37,541
Design Led Manufacturing (DLM)	2,384	1,896	2,161	6,176	5,839	7,815
Total	**16,182**	**13,964**	**11,835**	**42,657**	**33,544**	**45,356**
Less : Inter segment revenue	-	2	1	12	12	12
Revenue from operations	**16,182**	**13,962**	**11,834**	**42,645**	**33,532**	**45,344**
Segment results						
Services	1,988	1,246	1,485	4,600	4,163	5,753
Design Led Manufacturing (DLM)	181	166	147	424	403	646
Total	**2,169**	**1,412**	**1,632**	**5,024**	**4,566**	**6,399**
Less :						
Finance costs	263	312	105	738	289	393
Exceptional items (refer note 4)	89	216	-	305	-	-
Add:						
Other unallocable income (net of unallocable expenditure)	240	201	221	756	622	978
Share of profit/ (loss) from joint venture	-	-	-	-	-	-
Profit before tax	**2,057**	**1,085**	**1,748**	**4,737**	**4,899**	**6,984**

	As at			
	31-Dec-22	30-Sep-22	31-Mar-22	31-Dec-21
	Unaudited	Unaudited	Audited	Unaudited
Capital employed (Segment assets - Segment liabilities)				
Segment assets				
Services	39,366	37,666	19,417	18,023
Design Led Manufacturing	11,458	11,121	9,802	10,072
Unallocable	11,310	16,768	18,654	17,732
Total Segment Assets	**62,134**	**65,555**	**47,873**	**45,827**
Segment liabilities				
Services	11,329	11,171	7,004	6,246
Design Led Manufacturing	4,332	4,185	3,172	3,409
Unallocable	13,956	18,415	6,563	6,708
Total Segment Liabilities	**29,617**	**33,771**	**16,739**	**16,363**

Notes:

Segment information is presented for the "consolidated financial results" as permitted under the Ind AS 108 - 'Operating Segments'. The Chief Operating Decision Maker (CODM) reviews the business as two operating segments - 'Services' and 'Design led Manufacturing' (DLM).

Effective April 1, 2022, the Group has re-organised its business units within the services segment into ARC (Aero, Rail & Communication), MEU (Mining Energy & Utilities) and NGA (New Growth Areas such as HiTech, Automotive, Semicon and Medical Technologies) while the Digital, Embedded Solutions are across all the Business Units. The DLM (Design Led Manufacturing) segment is engaged in providing electronic manufacturing solutions predominantly in the fields of ARC, Energy and Medical Technologies as well as Digital Services & Solutions.

The DLM segment includes Cyient DLM Limited (formerly Cyient DLM Private Limited), Cyient Solutions and Systems Private Limited and Aerospace Tooling and Parts division of Cyient Defense Services Inc, USA.

8. Previous period / year figures have been regrouped/reclassified, where necessary, to conform to the current period / year classification. Current quarter/period numbers may not be strictly comparable with comparative numbers due to the acquisitions in the nine months period ended December 31,2022 (refer note 2).

Place: Hyderabad
Date : January 12, 2023

for CYIENT LIMITED
Sd/-
KRISHNA BODANAPU
Managing Director and CEO

For a detailed investor update please visit our website: **www.cyient.com** or mail to **company.secretary@cyient.com**

చిన్నారి గొంతుకు మాంజా తగిలి తీవ్ర గాయం

● నాగోల్ బ్రిడ్జిపై ఘటన

నవతెలంగాణ-నాగోల్/సరూర్‌నగర్

తండ్రితో కలిసి బైక్‌పై వెళ్తున్న ఓ చిన్నారి గొంతుకు పతంగుల మాంజా తగిలి తీవ్ర గాయమైంది. ఈ ఘటన నాగోల్ వంతెనపై చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం కమలానగర్ ప్రాంతానికి చెందిన వినయ్‌కుమార్ తన ఆరేండ్ల కూతురు కీర్తితో కలిసి నాగోల్ బ్రిడ్జి పై నుంచి వెళ్తున్నాడు. ఈ క్రమంలో బ్రిడ్జిపైన ఉన్న విద్యుత్ స్తంభానికని వేలాడుతున్న మాంజా (దారం) చిన్నారి గొంతుకు తగలడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన బాలికకు స్థానిక ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎల్బీనగర్ చింతల్ కుంటలోని రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు తరలించారు. కీర్తికి ఎలాంటి ప్రాణాపాయం లేదని ప్రస్తుతం ఐసీయూలో ఉందని తెలిసింది. వినయ్ కుమార్‌కు ముక్కుకు గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం'

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తుందని, పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ అన్నారు. శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని డివిజన్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సబ్బులు, చేతులకు గ్లౌజులు తదితర సరుకులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే కాలనీల్లోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వం కార్మిక సమస్యలను పరిష్కారం చేసి వారి అభివృద్ధి సంక్షేమానికి ఎంతో కృషి చేయాలన్నారు. కార్పొరేషన్‌లో మున్సిపల్ కార్మికులు బాగా పని చేయటం వల్లనే దేశంలోనే స్వచ్ఛ్ సర్వేక్షణ్ అవార్డు అందుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, మనోహర్, ఎర్ర మహేశ్వరి జైహింద్, బాలు నాయక్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో సంక్రాంతి సంబురాలు




నవతెలంగాణ-ఎల్బీనగర్

బోగీ మంటలు, ముగ్గుల పోటీలు, ముచ్చటగొలుపు గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు, పతంగుల రెపరెపలతో సంక్రాంతి సందడి మొదలైంది. ఎల్బీనగర్‌లో బిగ్ బజార్ పక్కన ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సంబురాల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా పతంగులు ఎగురవేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను, మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు, పరిశ్రమలు మంజూరు చేయకుండా మోసం చేస్తున్న తీరును ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. అలాగే పెరిగిన పెట్రోల్, డీజల్, గ్యాస్ వల్ల సామాన్యులు బతకలేక తీవ్ర నిరాశతో ఉన్నారని తదితర వాటిమీద కూడా ముగ్గులు వేశారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మెన్ ఈశ్వరమ్మ యాదవ్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, పద్మ నాయక్, సీనియర్ నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

దాడులు చేస్తున్నా..నిర్లక్ష్యం వీడరు..!

● ప్రమాదాలెన్ని జరిగిన పట్టించుకోని ప్రయివేటు ట్రావెల్స్ ఆపరేటర్లు
● పండుగవేళ..ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం
● తనిఖీల్లో బయటపడిన ప్రయివేట్ బస్సు నిర్వాహకుల డొల్లతనం
● నాలుగు రోజులుగా 54 బస్సులపై కేసులు
● రూ.1.20 లక్షల జరిమానా వసూలు
● 19 వరకు కొనసాగనున్న తనిఖీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వం ఎన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నా ప్రయివేటు ట్రావెల్స్ బస్సుల నిర్వహకుల తీరులో ఎలాంటి మార్పు రావడం లేదు. నిత్యం ఎక్కడో ఒక చోట ఆయా బస్సులు ప్రమాదానికి గురవుతున్నా.. నిర్లక్ష్యం వీడడం లేదు. ఫలితంగా అనేక మంది గాయపడడమే కాకుండా.. కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. అయినా ప్రయివేటు ట్రావెల్స్ ఆపరేటర్లు నిబంధనలు పట్టించుకోకపోవడం శోచనీయం. కేవలం సంపాదనే లక్ష్యంగా ట్రావెల్స్ బస్సులను నడిపిస్తున్న యజమానులు వక్రమార్గంలో సీజన్‌ను బట్టి ప్రయాణికులను నట్టేట ముంచుతున్నారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల అవసరాన్ని ఆసరా చేసుకుని కొన్ని ప్రయివేటు ట్రావెల్స్ నిర్వహకులు ఇష్టారీతిన చార్జీలు పెంచి ప్రయాణికుల నుంచి అందినకాడికి దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్యాసింజర్ సర్వీసులను నడిపిస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాల పట్ల రవాణా శాఖ కఠిన నిబంధనలు విధించినప్పటికీ ఈ పండుగ సీజన్‌లో వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదని అధికారుల తనిఖీల్లో తేటతెల్లమైంది. ఈనెల 10 తేదీ నుంచి శుక్రవారం వరకు నగరంలోని పలు జాతీయ రహదారులపై హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్, మలక్‌పేట్, తిరుమలగిరి, టొలిచౌకి, బండ్లగూడ ఆర్టీవో అధికారులు చేపట్టిన తనిఖీల్లో ప్రయివేటు బస్సుల యాజమాన్యాల డొల్లతనం బయటపడింది. ఆపరేటర్లు యథేచ్ఛగా నిబంధనలను తుంగలో తొక్కినట్టు స్పష్టమైంది. అయితే అధికారులు సైతం కేవలం ప్రమాదాలు జరిగినప్పుడో, పండుగ సీజన్‌లోనో కాకుండా అప్పుడప్పుడు ప్రత్యేక తనిఖీలు చేపడితే ఇలాంటి వాటికి ముకుతాడు వేయవచ్చునని పలువురు ప్రయాణికులు సూచిస్తున్నారు.

ఇదిలావుంటే సంక్రాంతి పండుగ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఆంధ్ర, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు దాదాపు 900 నుంచి వెయ్యి వరకు ట్రావెల్స్ బస్సులు రాకపోకలు సాగిస్తుండగా.. ఇందులో వందలాది ప్రయాణికులను తరలిస్తాయి. వీటిల్లో చాలా బస్సులు కాంట్రాక్ట్ క్యారియర్ కింద నమోదు చేసుకుని స్టేజీ క్యారియర్ల కింద తిప్పుతున్నాయి. సంపాదనే పరమావధిగా నడిపిస్తూ.. ప్రయాణికుల భద్రతకు సంబంధించి నిబంధనలు తుంగలో తొక్కుతున్నాయి. అగ్ని ప్రమాద నిరోధక చర్యలు లాంటి కనీస జాగ్రత్తలు సైతం తీసుకోవడం లేదు. అగ్నిమాపక యంత్రాలతో పాటు డ్రైవింగ్, ఫిట్‌నెస్, పీయూసీ వంటి కీలకమైన సర్టిఫికెట్లు లేకుండానే వందల కిలోమీటర్ల మేర బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రవాణాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మరో అయిదు రోజులు పాటు ఈ తనిఖీలు నిర్వహించనున్నారు. కాగా గత నాలుగు రోజులుగా రవాణా అధికారులు 200లకుపైగా బస్సులను తనిఖీ చేయగా 54 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఇందులో కొన్ని బస్సులను స్వాధీనం చేసుకున్నారు. ఆయా బస్సుల నుంచి కాంపౌండింగ్ ఫీజు కింద రూ.1.20 లక్షల వరకు జరిమానా వసూలు చేయడం గమనార్హం. అధికారులు ఇంత చేసినా ప్రయివేటు ట్రావెల్స్ నిర్వహకులు పట్టించుకోవడం లేదు. ప్రతియేటా పండుగ సమయంలో పట్టుకోవడం.. జరిమానాలు విధించడం పరిపాటిగా మారింది. కానీ వారిలో ఏ మాత్రం మార్పు కనిపించడంలేదు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

అధిక ధరలు వసూలు చేయొద్దు



పండుగ వేళ ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఆపరేటర్లు టీఎస్ ఆర్టీసీ లాగే చార్జీలు వసూలు చేయాలి. ఇష్టారాజ్యంగా వ్యవహరించొద్దని హెచ్చరిస్తున్నాం. వ్యాలిడ్ పర్మిట్లు, ఫిట్‌నెస్, పరిమితికి మించకుండా ప్రయాణికులు తీసుకువెళ్లాలి. క్వాలిఫై డ్రైవర్లు, ఫస్ట్ ఏయిడ్ బాక్స్, అగ్నిమాపక సిలిండర్ వంటివి ఏర్పాటు చేయాలి. లేకుంటే కఠిన చర్యలు తప్పవు. అక్రమ రవాణాను అరికట్టేందుకు ఇప్పటికే ఆర్టీఏ అధికారులతో కూడిన బృందాలు తనిఖీలు చేపడుతున్నాయి. ప్రజలు సైతం ప్రభుత్వ ప్రమాణాలు పాటించని వాహనాల్లో ప్రయాణం చేయకూడదు. అదే సమయంలో ప్రయివేట్ ఆపరేటర్లు నిబంధనలు అతిక్రమించొద్దు. ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాలి. సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి.

-జె.పాండురంగ నాయక్, జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్, హైదరాబాద్

జీహెచ్ఎంసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

● సీఐటీయూ నాయకులు కీసరి నర్సిరెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ హయత్‌నగర్ సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి, జీహెచ్ఎంసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్ పరిధిలో ఉన్న కార్మికులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం జీహెచ్ఎంసీ కార్మికులు అనేక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని వారికి ప్రమాద బీమా ఇన్సూరెన్స్, వైద్యానికి అయ్యే ఖర్చును జీహెచ్ఎంసీ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు నష్టపరిహారం, జీహెచ్ఎంసీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని తదితర డిమాండ్లపై ఈనెల 20న జీహెచ్ఎంసీ జోనల్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జీహెచ్ఎంసీ ఉపాధ్యక్షులు టి.చుక్కమ్మ, అంజమ్మ, పద్మ, ప్రమీల, శ్రీరాములు, వెంకటేశ్ పాల్గొన్నారు.

భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

● విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రజలకు భోగి, మకర సక్రాంతి పండుగ సందర్భంగా విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందడిలు, పైరుపచ్చల కళకళలకు నెలవు కావాలని మంత్రి ఆకాంక్షించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను జిల్లాలో ఉన్న ప్రతీ కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని కోరారు. రైతుల కృషి ఫలించి పంటలు ఇళ్లకు చేరే సంతోష సమయంలో ఈ పండుగను జరుపుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావు నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెట్టుబడిని అందిస్తూ, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుండటంతో అన్నదాతలకు అసలైన సంక్రాంతి వచ్చిందని పేర్కొన్నారు. ఈ ఏడాదంతా రైతులకు శుభం జరగాలని, జిల్లా అంతటా కొత్త వెలుగులు నిండి భోగభాగ్యాలతో కళకళలాడాలని జన జీవితాలకు కొత్త వెలుగులు రావాలని ఆమె ఆకాంక్షించారు.

పతంగుల కళ.. పీర్జాదిగూడ ఫిదా

● మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మురిసిన చిన్నాపెద్దా
● మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు




నవతెలంగాణ-బోడుప్పల్

సంక్రాంతి పండుగ అంటేనే నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. అందులో ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలతో చిన్నాపెద్దలు మురిసిపోయారు. శుక్రవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన పతంగుల పండుగ అందరినీ సందడిలో ముంచెత్తింది. ఏవీ ఇన్ఫోసైడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన కైట్ ఫెస్టివల్‌లో చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా అందరూ పాల్గొని ఉత్సాహంగా పతంగులను ఎగురవేసి సంబర పడ్డారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పండుగ రోజున అందరూ ఒకే సమూహంగా చేరి సంబురాలు జరుపుకోవాలనే ఉద్దేశంతో గత ఆదివారం ముగ్గుల పోటీలు, నేడు కైట్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు కొడే పోచయ్య, కె.సుభాష్ నాయక్, అమర్ సింగ్, మద్ది యుగంధర్ రెడ్డి, భీంరెడ్డి నవీన్ రెడ్డి, హరిశంకర్ రెడ్డి, బచ్చా రాజు, బీఆర్ఎస్ నేతలు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, యడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఎండీ జావేద్ ఖాన్, పైళ్ల ప్రభాకర్ రెడ్డి,మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెలు కూల్చివేత అక్రమం

● మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్



నవతెలంగాణ-సంతోష్‌నగర్

సైదాబాద్ లోకాయుక్త కాలనీలో ప్రభుత్వయేతర భూముల్లో పేదల గుడిసెలను కూల్చివేయడం అక్రమం అని మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్ అన్నారు. సైదాబాద్ ఎస్బీహెచ్ కాలనీ, ఏ-వన్ కమ్యూనిటీ హాల్‌లో ఆశ్రయం పొందుతున్న గుడిసెవాసులను పరామర్శించి వారికి రూ.5వేలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలను నిస్సహాయులుగా మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బాధితులకు ఇండ్ల పట్టాలు లేదా అక్కడే డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చారకొండ మండల అగ్రహారం తండా ఉప సర్పంచ్ నేనవత్ రూప్ సింగ్ నాయక్, హీరాలాల్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ మీడియా ఇన్‌చార్జి సింగ్ జర్నలిస్ట్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, పెద్దలు, మహిళలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జేటీసీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో శుక్రవారం హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేటీసీకి ఆర్టీవో ఎల్.రాంచందర్, ఎంవీఐలు శ్రీనుబాబు, బోదీశ్రీ, ఏవోలు హనుమంతేశ్వర్ రావు, పద్మావతి, మహిళ ఉద్యోగులు, ఇతర సిబ్బంది కలిసి పూలబొకే అందించారు. అనంతరం జేటీసీతో కేక్ కట్ చేసి తినిపించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఉద్యోగులకు జేటీసీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగను అధికారులు, ఉద్యోగులు, వినియోగదారులు ఆనందంగా జరుపుకోవాలని, సుఖ శాంతులతో జీవించాలని ఆయన కోరారు.

అరోరా కాలేజీలో సంక్రాంతి సంబురాలు



నవతెలంగాణ-బోడుప్పల్

పర్వతాపూర్‌లోని అరోరా టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కాలేజీలో స్టూడెంట్ ఆక్టివిటీ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, గంగిరెద్దుల విన్యాసాలు, ఆకాశాన్ని అంటిన పతంగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల, వివిధ విభాగాధిపతులు కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హ్యూమానిటీస్ అండ్ అప్లైడ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ అజయ్ కుమార్, సాక్ కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, ఫస్టివిటీస్ కో ఆర్డినేటర్ సుప్రియ, అసిస్టెంట్ రిజిస్టర్ బాలకృష్ణారెడ్డి, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపార సముదాయాలు సీజ్

● కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్



నవతెలంగాణ-మీర్‌పేట్

ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపార సముదాయాలను సీజ్ చేస్తామని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ హెచ్చరించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలో సీనియర్ అసిస్టెంట్ కిషోర్ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం జిల్లెలగూడలోని షాపులను, వ్యాపార సముదాయాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపార సముదాయాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఇప్పటికే చాలా సార్లు నోటీసులు జారీ చేశామని చెప్పారు. కొంత మంది వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా షాపులు, హోటల్స్, హాస్పిటల్స్, హాస్టల్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికీ ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారికి ఈరోజు చివరి అవకాశంగా నోటీసులు అందజేశామని తెలిపారు. ఈతనిఖీల్లో ట్రేడ్ లైసెన్స్ విభాగం బిల్ కలెక్టర్లు మైకాంత్, పరమేశ్, నాగేష్, రమేష్, బాబు, హరి, ప్రవీణ్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-హయత్‌నగర్

మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ వీరన్న గుట్టలో ప్రతిభావంతుల వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలకు స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి విచ్చేసి అక్కడున్న వికలాంగులకు ట్రై సైకిల్లు, సంక కర్రలు అంధులకు చేతి కర్రలు, క్యాలెండర్లు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అందించిన లిపి ద్వారా ఎంతోమంది జీవితాల్లో మనోధైర్యాన్ని, వెలుగుని నింపారని తెలియజేశారు. క్యాలెండర్‌లో పేపర్ స్పర్శ తాకుతూ వివరిస్తున్న వ్యక్తిని చూడటం తన అదృష్టంగా భావిస్తూ ఎంతో ఆశ్చర్యంగా అనిపించిందన్నారు. సంవత్సరం, తేదీ, నెలలు, వారాలు ప్రతి ఒక్కటి ఆ చుక్కల ద్వారా వివరిస్తూ స్పష్టంగా తెలియజేసిన అంధులుకు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పండరయ్య, రామచంద్రయ్య, రావు, పాండు, భాస్కర్, సుధాకర్, వెంకన్న, రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు కోటయ్య మంగయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా యూటీఎఫ్ మహాసభ

● భారీ ర్యాలీగా బయలుదేరి సభ ప్రాంగణానికి చేరుకున్న ఉపాధ్యాయులు
● పాల్గొన్న కేరళ మాజీ మంత్రి



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని సార్థ కాన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న టీఎస్ యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయ నాయకులు రాగన్నగూడ ప్రభుత్వ పాఠశాల నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి నినాదాలతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ ర్యాలీలో కేరళ మాజీ మంత్రి కె.కె శైలజ టీచర్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె. జంగయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గాలయ్యతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించారు. నాయకులు సభ ప్రాంగణాన్ని స్వాగత తోరణాలతో, యూటీఎఫ్ జెండాలతో అందంగా అలంకరించారు. ఆహూతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. సభ ప్రాంగణంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటు చేసిన కార్టూన్లు ప్రభుత్వం విద్యా విధానంపై అవలంబిస్తున్న విధానాన్ని ఎత్తి చూపాయి. విశ్లేషకులను ఆలోచిపచేసే విధంగా ఉన్నాయి. శనివారం ప్రతినిధుల సభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నవతెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బుక్ హౌస్‌లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పుస్తకాలు కొనుగోలు చేశారు.





రెండు వారాల్లో ఆరు చోట్ల చైన్ స్నాచింగ్‌లు

నవతెలంగాణ-హయత్‌నగర్

నూతన సంవత్సరం ప్రారంభమై కనీసం రెండు వారాలు కూడా గడవకముందే రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఆరు చోట్ల చైన్ స్నాచింగ్‌లు జరిగాయి. నిత్యం పోలీసు గస్తీ, పెట్రోలింగ్ వాహనాలు, చాలా చోట్ల సీసీ కెమెరాల నిఘా ఉన్న కూడా స్నాచింగ్‌లు జరుగుతున్నాయి. గతంలో సంక్రాంతి పండుగ వచ్చింది అంటే దొంగలు తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకుని చోరీలకు పాల్పడేవారు. కానీ ప్రస్తుతం ట్రెండ్ మార్చుకుని ద్విచక్ర వాహనాలపై వచ్చి ఒంటరి మహిళలు వెళ్లే ప్రాంతాల్లో నిఘా పెట్టి, స్నాచింగ్‌లు చేస్తున్నారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 3, నాచారం, మేడిపల్లి, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో చైన్ స్నాచింగ్‌లు జరిగాయి. నిందితులు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఒకేసారి రెండు, మూడు చోట్ల స్నాచింగ్‌లు చేస్తూ అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై పారిపోతున్నారు. ఫిర్యాదు స్వీకరించిన తర్వాత ఘటన స్థలానికి క్లూస్ టీం, ఎస్‌ఓటీ, క్రైమ్ టీం, సీసీఎస్, ఐటీసెల్ విభాగాల సిబ్బంది, అధికారులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పక్కా సమాచారంతో పట్టుకుంటున్నారు.

నగరంలో ఎంత పెద్ద నేరం జరిగినా, కరుడుగట్టిన నేరస్తుడు అయిన ఇట్టే దొరికిపోతాడు. అందుకు గల ప్రధాన కారణం ప్రతి గల్లీలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు ఉండటం. మహిళలు ప్రధానంగా ఒంటరిగా వెళ్తున్న వారిని దొంగలు దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా పోలీసుల సూచనల మేరకు మహిళలు వారి ఒంటిపై విలువైన ఆభరణాలు ధరించి వాహనాలపై, ఒంటరిగా వెళ్తున్న క్రమంలో చీర కొంగును చుట్టూ కప్పుకొని, స్నాచింగ్ జరిగినప్పుడు ధైర్యంగా ప్రతిఘటించాలి. దొంగతనాలు గాని, స్నాచింగ్‌లు గాని జరిగిన వెంటనే 100కు లేదా 9490617111కు సమాచారం చేరవేయాలి.

ప్రతి చోటా సీసీ కెమెరాలతో నిఘా



నగరంలో ఎలాంటి నేరాలకు పాల్పడిన, ఎంత కరుడు గట్టిన నేరస్తుడు అయిన వెంటనే పోలీసులకు చిక్కడం ఖాయం. ప్రతిచోటా సీసీ కెమెరాల నిఘా ఉంది. ఇటీవల ఎల్బీనగర్‌లో జరిగిన చైన్ స్నాచింగ్ నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటాం.

-శ్రీధర్ రెడ్డి, ఏసీపీ, ఎల్బీనగర్

ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

- మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ హరీశ్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లా ప్రజలకు కలెక్టర్.. భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలి పారు. సంక్రాంతి పండగ సకల సంపదలతో విరజిల్లాలని.. అందరూ కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావడంతో పాటు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండు గను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.

సీఎస్ శాంతికుమారికి శుభాకాంక్షలు తెలిపిన ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సేవారత్న డాక్టర్ ఎస్.ఎమ్.హుస్సేని(ముజీబ్), జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్‌లు శుక్రవారం నూతన తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా నియమితులైన శుభసందర్భంగా ఆమెకు ముజీబ్ మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించడంతో పాటు అన్ని సమస్యలు అతి త్వరలో పరిష్కారమవుతాయని వారికి హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగులకు ఈ సందర్భంగా ముజీబ్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

డ్రగ్స్ సరఫరాదారుల గుట్టురట్టు

- రెండు వేర్వేరు ప్రాంతాల్లో 1.9 కిలోల డ్రగ్స్ స్వాధీనం
- ఐదుగురు నిందితుల అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ సరఫరా చేస్తున్న నలుగురు సరఫరాదారులతోపాటు అంతరాష్ట్ర నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ నార్కొటెక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-ఇన్‌ఈ డబ్ల్యూ) బృందం రూ.10లక్షల విలువగల కిలో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోగా, వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు రూ.12,32,000 విలువగల 53గ్రాముల ఎండీఎంఏ, 850గ్రాముల కెటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం డీసీపీ పి.రాధాకిషన్‌రావుతో కలిసి డీసీపీ జీ.చక్రవర్తి తెలిపిన వివరాల మేరకు తమిళనాడుకు చెందిన ఎస్.ముత్తు కుమార్, ఏ.సౌందర్య రాజన్, నిజామాబాద్‌కు చెందిన కేతావత్ భారత్, నేదురు చిన్న గంగాధర్ కలిసి ఒక ముఠాగా ఏర్పాడ్డారు. పరారీలో ఉన్న నిమాబాద్‌కు చెందిన యోగేష్, మహేశ్వర్‌తో చేతులు కలిపారు. తమిళ నాడు నుంచి డ్రగ్స్, ఆల్ప్రజోలంను తెప్పిస్తున్నారు. కిలోకు రూ.5లక్షలు చెల్లించి మత్తుపదార్థాలను తీసుకొచ్చి నిజామాబాద్‌తోపాటు ఇతర తెలంగాణ జిల్లాల్లో గుట్టు చప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారు. కల్లు విక్రయదారులకు సైతం విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న హెచ్-ఇన్‌ఈడబ్ల్యూ బృందం నిందితులను అరెస్టు చేశారు.

ఎండీఎంఏ, కెటమైన్ స్వాధీనం

నగరంలో గుట్టచప్పుడు కాకుండా ఎండీఎంఏ, కెటమైన్ డ్రగ్స్‌ను విక్రయిస్తున్న అంతరాష్ట్ర నేరస్తున్ని వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వెస్టుబెంగాళ్‌కు చెందిన ఎండీ.షబీర్ అలీ ఆయుర్వేద్ కోర్సు పూర్తి చేశాడు. 2009లో హైదరాబాద్‌కు వచ్చాడు గచ్చిబౌలీలో డెంటల్ డాక్టర్ వద్ద పనిచేశాడు. చంద్రయాణగుట్టలో 'ఫర్‌ఫెక్టు డెంటల్ అండ్ పిల్స్'పేరుతో క్లినిక్ కొనసాగిస్తున్నాడు. జల్సాలకు అలవాటైన షబీర్ డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నాడు. చెన్నైయ్‌కు చెందిన కాలు, శివా అనే డ్రగ్స్ సప్లయ్ దారులతో చేతులు కలిపాడు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.



జవహర్‌నగర్‌లో అక్రమ కట్టడాలపై కొరడా

- బహుళ అంతస్తుల కూల్చివేత



నవతెలంగాణ-జవహర్‌నగర్

బహుళ అక్రమ నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు కొరడా ఝుళిపించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు జవహర్‌నగర్ కార్పొరేషన్ కమిషనర్ రామలింగం నేతృత్వంలో డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ టీం, మున్సిపల్ సిబ్బంది కలిసి కార్పొరేషన్‌లోని మోహన్ రావు కాలనీ, శ్రీరామనగర్ కాలనీ, ఆనందనగర్ కాలనీ, మార్వడిలైన్ నందు అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రామకంఠం పరిధిలో నూతనంగా ఎలాంటి అనుమతులు ఇవ్వడంలేదని ఎన్నిసార్లు హెచ్చరించిన పట్టించుకోవడంలేదన్నారు. చాలా మంది యజమానులకు నోటీసులు ఇచ్చామని, వీలైనంత త్వరలో వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. కూల్చివేతల సమయంలో ఇబ్బందులు పెడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ డిపార్ట్మెంట్ సీఐ శేఖర్‌రెడ్డి, ఆర్‌అండ్ బీ డిపార్ట్మెంట్ ఈఈ రంజిత్, సీఐ కె.చంద్రశేఖర్, ఎస్సైలు అనిల్ కుమార్, మోహన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్, టీపీఎస్ స్రవంతి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ పాండు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతికి ఊరెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి

- కీసర సీఐ రఘువీరా రెడ్డి
- ప్రజలకు అవగాహన సదస్సు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీసర సీఐ రఘువీరారెడ్డి అన్నారు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం, మున్సిపాల్టీలో నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డితో కలిసి ప్రజలకు వారు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలు కాలనీల ప్రజలు ఎక్కువ సంఖ్యలో పండుగకు తమ సొంతూళ్లకు వెళున్నారని.. అయితే ఇండ్లల్లో దొంగలు దొంగతనాలకు పాల్పడే అవకాశముందని హెచ్చరించారు. అందుకే కాలనీల్లో రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేశామన్నారు. ఊరికి వెళ్లే ముందు ఇంట్లోని డబ్బు, బంగారం, విలువైన వస్తు వులను బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవడం మంచిదని సూచించారు. ఇంటికి సెంట్రల్ లాక్ వేసుకోవాలని, ఇంట్లో పగలు, రాత్రి చిన్న విద్యుత్ బల్బు ఏర్పాటు చేసు కోవడం మంచిదన్నారు. ఇండ్లు, పరిసరాలు, లోపల నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే కీసర పోలీసు స్టేషన్ లో పిర్యాదు. చేసుకొని వెళ్ళవచ్చు అని ప్రజలకు సీఐ రఘువీరా రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ లు, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య సంరక్షణే సీఎం కేసీఆర్ లక్ష్యం

- కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి



జవహర్‌నగర్‌లో

నవతెలంగాణ-జవహర్‌నగర్

పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే సీఎం కేసీఆర్ లక్ష్యమని, పేద ప్రజల ఆరోగ్యానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న మానవతావాది ఆమర అని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ సంతోష్ నగర్‌కు చెందిన క్రిష్ణగౌడ్ అనారోగ్యానికి గురికాగా వైద్య పరీక్షల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు మంజూరైన రూ.60 వేల చెక్కును శుక్రవారం కార్పొరేటర్ శారదామనోధర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు పల్లపు రవి, కుతాడి సాయికుమార్, సీనియర్ నాయకుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టింకు గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా పతంగుల పంపిణీ

కంటోన్మెంట్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టింకుగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పతంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పతంగులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తమ చిన్నతనంలో మాంజాలను తామే తయారు చేసుకుని పతంగులను ఎగురవేస్తూ సంక్రాంతి పండుగను గొప్పగా జరుపుకునే వారమని గుర్తు చేసుకున్నారు. సంక్రాంతి పండుగ దష్ట్యా పిల్లలంతా జాగ్రత్తగా వేడుకలను జరుపుకోవాలని ఆయన సూచించారు.. ప్రతి ఏటా టింకూ గౌడ్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ కార్యక్రమం జరుపుతూ వారిలో జోష్ నింపడం సంతోషకరమని అన్నారు.



బోయిన్‌పల్లిలో పతంగుల పంపిణీ

18న కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మల్లాపూర్, సూర్యనగర్ కాలనీలోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆస్పత్రిలో శుక్రవారం వైద్య అధికారిణి మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్‌పేట్-హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పాల్గొన్నారు. కంటి వెలుగు కేంద్రంను మల్లాపూర్ కౌండిన్య భవనంలో 18వ తేదీన ప్రారంభించనున్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ వాసులను కార్పొరేటర్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో పద్మరెడ్డి, తండా వాసుగౌడ్, పీఆర్ ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి, బుసాని రఘు, నర్సిరెడ్డి, ముత్యాలు, రాపోలు శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీకాంత్, మోహన్, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

రైల్వే ఆర్‌ఓబీని వేగవంతంగా పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి
- చర్లపల్లి ఆర్‌ఓబీ పనుల పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి రైల్వే ఆర్‌ఓబిని వేగవంతంగా పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తెస్తామని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చర్లపల్లి ఆర్‌ఓబీ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్లపల్లి ఆర్‌ఓబీ పనుల పురోగతిపై రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిపోయిన ఆరోఓబీ నిర్మాణ పనులకు నిధుల లేమి లేకుండా ఉండేందుకుగాను చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ట్రైల్స్ ర్యాంపు రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని, సాధ్యమైనంత తొందరలో పూర్తి చేసి ఆర్‌ఓబీని ప్రజా వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ కార్యదర్శ, సారా అనిల్ ముదిరాజ్, నవనీత, రెడ్డినాయక్, మోర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమ సంఘం భవనం నిర్మాణమయ్యేలా చర్యలు : ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

దుర్గామాత చర్లపల్లి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం భవనం పక్కాగా నిర్మాణం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్ద చర్లపల్లి చౌరస్తాలో జరిగిన దుర్గామాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అందాల్సిన సం క్షేమ ఫలాలు భవన నిర్మాణ కార్మికులకు అందేలా చూస్తామన్నారు. రానున్న రోజుల్లో చర్లపల్లిలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ భవనం అన్ని హంగులతో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం అధికారులు రాజేశ్వర్, సాయి సుమన్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్, బి. ఆర్. ఎస్ చర్లపల్లి డివిజన్ కార్యదర్శి సారా అనిల్ ముదిరాజ్, దుర్గామాత భవన నిర్మాణ సంక్షేమ సంఘం ప్రతినిధులు వెంకటయ్య, మల్లేష్, లక్ష్మయ్య, నవనీత, రెడ్డి నాయక్, మోర నరసింహ తదితరులు పాల్గొన్నారు.



సహకార సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

సహకార సొసైటీ క్యాలెండర్‌ను కీసర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి కీసర మండల కేంద్రంలోని కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పన్నాల బుచ్చి రెడ్డి, డైరెక్టర్‌లు మాలోత్ ధర్మ, కందాడి పోచిరెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, మచ్చాని మల్లేష్, మాదిరెడ్డి భూపాల్ రెడ్డి,,కౌకుట్ల చిన్న అంజి రెడ్డి, సీఈఓ క్రిష్ణ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఉచిత విద్య

నవతెలంగాణ-కాప్రా



ఎంబీబీఎస్ సీటు సాధిస్తే బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్య అందిస్తామని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఎల్ఆర్ ట్రస్టు ద్వారా నేమురి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం బీఎల్ఆర్ ట్రస్ట్ ఆఫీస్ వద్ద ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డితో కలిసి పిల్లలకు పంతగులు పంపిణీ చేసి మాట్లాడారు. జాగ్ర త్తగా పతంగులు ఎగరవేయాలని, కరెంట్ తీగల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బంగ్లా మీద చూసి ఎగరవేయలని సూచించారు. అలాగే పిల్లలు బాగా చదువుకోవాలని, విద్యాబుద్ధులు నేర్చుకొని రాష్ట్రానికి, దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. తమ ట్రస్ట్ విద్య పరంగా అండగా ఉంటుందని తెలిపారు. ప్రతీ సంవత్సరం పంతగులు పంపిణీ చేస్తున్న బీఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి, ట్రస్టు ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్‌కు చిన్నారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవ రెడ్డి, స్వామి, నెహ్రూ, అర్జున్,రమణ, కొండ రెడ్డి, వెంకటేశ్, సంతోష్,రాజు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదల కుటుంబాల్లో వెలుగు

నవతెలంగాణ-అంబర్‌పేట

పేదల కుటుంబాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ వెలుగును నింపుతున్నదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నల్లకుంట డివిజన్ రత్ననగర్ చెందిన ఏడు నెలల చిన్నారి బ్రెయిన్ ఆపరేషన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.60 వేల చెక్కును చిన్నారి అమ్మ సౌందర్యకి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి అందజేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.



సీసీ రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్‌మండిలోని బసవతారక నగర్‌లో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ సామల హేమ శుక్రవారం పరిశీలించారు. ఈ పనులను రూ.7 లక్షలతో చేపట్టినట్టు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలనీ, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ఎస్ నాయకులు హరి, తదితరులు పాల్గొన్నారు.



152 కేంద్రాల్లో కంటి పరీక్షలు

- హైదరాబాద్ జిల్లాలో 45.38 లక్షల మందికి స్క్రీనింగ్ లక్ష్యం
- మొదటి దశలో 42.21లక్షల మందికి
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- 91 పీహెచ్‌సీల పరిధిలో స్క్రీనింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని హైదరాబాద్ జిల్లాలో ఈనెల 18 నుంచి జూన్ 30వ తేదీ వరకు సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో 152 కేంద్రాల్లో కంటి వెలుగు స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు.

మౌలిక వసతులు

కంటి వెలుగు స్క్రీనింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జీహెచ్ఎంసీ ప్రధాన భూమిక పోషిస్తున్నది. ముఖ్యంగా స్క్రీనింగ్‌కు వచ్చే నగరవాసులకు తాగునీరు, టాయిలెట్, టెంటు, కుర్చీలు, ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ సన్నాహాలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయడానికి సిద్ధమయ్యారు. జీహెచ్ఎంసీలో క్షేత్ర స్థాయిలో పని చేసే అధికారులు, సిబ్బంది కంటి వెలుగు కార్యక్రమాన్ని నగర వాసులందరూ సద్వినియోగం చేసుకునే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.



91 పీహెచ్‌సీల పరిధిలో

హైదరాబాద్ జిల్లా పరిధిలో 91 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మొత్తం 152 స్క్రీనింగ్ కేంద్రాల ద్వారా 45.38 లక్షల మందికి 100 రోజుల పాటు స్క్రీనింగ్ చేయనున్నారు. రీడింగ్ సమస్య ఉన్నవారికి వెంటనే కండ్ల అద్దాలు పంపిణీ చేస్తారు. ప్రిస్క్రిప్షన్ ప్రకారంగా కావాల్సిన వారికి కంటి అద్దాలను వారి ఇంటికే పంపించే ఏర్పాటు కూడా చేస్తున్నారు. కంటి చికిత్స, మందులు కంటి అద్దాలు ఉచితంగా అందరికీ పంపిస్తారు. హైదరాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన 91 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 152 కేంద్రాల్లో కంటి వెలుగు క్యాంపులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

మొదటి దశలో ఇలా..

నగరంలో మొదటి దశలో 42.21 లక్షల మందికి స్క్రీనింగ్ టెస్టులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 92 టీమ్‌లతో 176 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 8.92 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. 1.47 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ అందజేశారు. ఇతర సమస్యలకు 1.37లక్షల మందికి ఇతర కండ్ల అద్దాలు తీసుకోవాలని సూచించారు. కేటారాక్ట్ 22,081, కార్నియా 4576, కాంప్లికేటెడ్ కాటారాక్ట్ 11,681, స్క్వింట్ 4042, సస్పెక్టెడ్ గ్లాకోమా 1848, సస్పెక్టెడ్ అంబ్లీపియా 3560 పలు పరీక్షలు నిర్వహించారు. అయితే మొదటి దశలో మిగిలినవారందరికీ రెండో దశలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల డిమాండ్లను నెరవేర్చాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

31 రోజులుగా ఉద్యమాలు చేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో 14 బీసీ సంఘాల ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సై/ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అభ్యర్థులకు వివిధ రకాల పరీక్షలు జరుగుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దేహదారుఢ్య పరీక్షలకు 3.8 మీటర్లు ఉన్న లాంగ్ జంప్‌ను 4 మీటర్స్ పెంచారనీ, అందులో 50శాతం మంది కూడా క్వాలిఫై అవ్వడం లేదన్నారు. గతంలో నోటిఫికేషన్, టెస్ట్‌లలో 5 రకాల ఈవెంట్స్ నిర్వహించేవారనీ, అందులో నుంచి ఏవేని 3 క్వాలిఫై అయిన వారికి సివిల్/ కమ్యూనికేషన్/ ఎక్సైజ్/ ఫైర్/ జైల్ వార్డెన్ లాంటి వివిధ రకాల పోస్టులకు మెయిన్స్ ఎగ్జామ్ రాయడానికి అవకాశాన్ని కల్పించేవారని తెలిపానెరు. దానికి భిన్నంగా ఈ నోటిఫికేషన్‌లో 3 ఈవెంట్స్ పెట్టారనీ, ఇందులో అన్ని క్వాలిఫై అవుతూనే మెయిన్స్ రాయడానికి అవకాశం కల్పిస్తున్నారు అని తెలిపారు. దీని వల్ల ఒక ఈవెంట్లో క్వాలిఫై అవకుండా దాదాపు నాలుగు రకాలు ఎస్సై/ కానిస్టేబుల్ పోస్టులకు అర్హత కోల్పోతున్నారు అని తెలిపారు. పోలీస్ అభ్యర్థులు 1600/800 మీటర్స్ క్వాలిఫై అయినా వారికి సివిల్/ కమ్యూనికేషన్/ జైలు వార్డెన్/ డ్రైవర్/ ఎక్సైజ్ వంటి పలు పోస్టులకు మెయిన్స్ ఎగ్జామ్ రాసే అవకాశం కల్పించాలనీ, ఇదే నిరుద్యోగుల ప్రధాన విన్నపం అన్నారు. ఈ నోటిఫికేషన్ లో జరిగిన మార్పుల వల్ల 3 నెలలు గ్రౌండ్ ప్రాక్టీస్ చేసినప్పటికీ లాంగ్ జంపులో ఒక అడుగు దూరం వల్ల సుమారు 14 రకాల ఉద్యోగాలకు దూరం అవుతున్నారన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న ఈ రోజుల్లో ఫిజికల్‌గా చేయాలనీ, గత నోటిఫికేషన్ వల్లే రన్నింగ్ కంపల్సరీ అనీ, మెంటల్ ఫిట్ గా ఉండి చదువుతో ఉద్యోగం సాధించుకునేలా అవకాశం ఇవ్వాలి అని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే వచ్చే వారం వేలాది మందితో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు నీలా వెంకటేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల సుధాకర్, వేముల రామకృష్ణ, బీసీ యువజన సంఘం కన్వీనర్ రాజ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సుచిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

త్యాగరాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల 70వ వార్షికోత్సవం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రామ్ కోఠిలోని శ్రీ త్యాగరాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల 70వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మృదంగం వయోలిన్, సంగీతంతో విద్యార్థినులు అలరించారు. కళాశాలలో సంగీతాన్ని నేర్చుకున్న విద్యార్థులు కళాకారులుగా రాణిస్తున్నారని ప్రిన్సిపాల్ రాఘవ రాజ్ బట్ చెప్పారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ తంగే దు కిషన్‌రావు, హైదరాబాద్ బ్రదర్స్ ప్రముఖ విద్వంసు లు శ్రీ రాఘవాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాఘవ రాజ్ భట్, అధ్యాపకులు జి.లావణ్య, బి.పవన్ కుమార్‌రెడ్డి, టి.రవికాంత్, జి శ్వేత, పీవీ రమణమూర్తి. కె.సంతోష్. పి.రవీందర్ రాజు, ఇందిరా హేమ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు రమ, కృష్ణ, టైపిస్ట్ నాగ రాజు, వినోద్ విక్రం, ఫిరోజ్, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-ధూల్‌పేట్

నిజాంబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి చేసిన నిందితులను కఠిన శిక్షించాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ అధ్యక్షరాలు ఎం.మీనా, జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్ అన్నారు. టీచర్ మల్లిఖార్జున్‌పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి సీఐటీయూ శుక్రవారం సౌత్ కమిటీ ఆఫ్ కార్యాలయంలో సమావేశమై మాట్లాడారు. కులం పేరుతో దూషించి దాడి చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈ నెల 17వ తేదీన సంతోష్ నగర్ చౌరస్తాలో ఆందోళనా కార్యక్రమం చేపట్టనున్నట్టు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని సామాజిక సంఘాలు అభ్యుదయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వినాయక చవతి చందాలను ఇవ్వడానికి నిరాకరించడనే కారణంతో ఉపాధ్యాయుని అవమానించి దాడి చేయడాన్ని ప్రజా సంఘాలు, ప్రజా తంత్రవాదులు, సామాజిక సంస్థలు ఖండించాలన్నారు. కులం పేరుతో దూషించిన బలవంతంగా గుడిలో బొట్టు పెట్టించి అవమానించి గ్రామ వీధుల్లో ఊరేగించిన అనాగరికత చర్యలకు పా ల్పడిన ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాదుల చర్యలు దుర్మార్గమన్నారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తున్నట్టు తెలిపారు.

పేద విద్యార్థులకు అండగా 'అన్నా ఫౌండేషన్'

నవతెలంగాణ-అంబర్‌పేట

పేద విద్యార్థులకు అండగా అన్న ఫౌండేషన్ ముందుంటుందని ఫౌండేషన్ ఛైర్మన్ రాజగోపాల్ నాయుడు అన్నారు. శుక్రవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని అన్నా ఫౌండేషన్ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా కొడవలి సత్యనారాయణ జయంతిని పురస్కరించుకుని మైత్రి విద్యానికేతన్ హైస్కూల్‌లో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల నాయుడు మాట్లాడుతూ తన తండ్రి ఆశయాల సాధన కోసం ఈ ఫౌండేషన్ స్థాపించినట్టు తెలిపారు. నాలుగేండ్లుగా ముఖ్యంగా విద్యార్థులకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. మునుముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదనీ, అన్నా ఫౌండేషన్ తప్పకుండా అండగా నిలబడుతుందని తెలిపారు. అనంతరం చిన్నారులకు పండ్లు, బిస్కెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్, సౌమ్య రాజు, ఆమేర్, అన్నా ఫౌండేషన్ సభ్యులు కొండ లోకేష్ శెట్టి, కన్నా, మురళి, సురేష్, కొడవలి కార్తికేయ నాయుడు, చైతన్య నాయుడు, నాని, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-అంబర్ పేట

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తి చేయాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాగ్‌అంబర్ పేట డివిజన్ పరిధిలోని రహత్‌నగర్ లో స్థానిక అధికారులతో కలిసి పర్యటించి అక్కడ జరుగుతున్న డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకుని, పనుల్లో నాణ్యతా లోపం లేకుండా చూడాలనీ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పనులను పూర్తి చేయాలనీ, అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఉండే విధంగా అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తమిళనాడు గవర్నర్‌ను బర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరును చదవకుండా అవమానకరంగా ప్రవర్తించిన ఆ రాష్ట్ర గవర్నర్ కెఎన్.రవిని వెంటనే బర్తరఫ్ చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షు లు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూ ప్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేంద్ర సర్కార్‌ను డిమాండ్ చేశారు. తమిళనాడు బడ్జెట్ సమావేశాలు, నూతన సంవత్సరం సందర్భంగా జరిగిన రాష్ట్ర గవర్నర్ ప్రసంగంలో ఆ రాష్ట్ర నేతల పేర్లు, తమిళనాడు రాష్ట్రం పేరు, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరును చదవకుండా ఉద్దేశ్య పూర్వకంగా కుల వివక్షత చూపి అంబేద్కర్ ను అవమానించే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. జనగణమన జాతీయ గీతం పూర్తి కాకుండా రాజ్యాంగ నిబంధనలను అతిక్రమించారని ఆరోపించారు. జాతీయ నేత అంబేద్కర్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన గవర్నర్ ను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై దేశద్రోహం నేరం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉండాల్సిన గవర్నర్లు కేంద్ర ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్, బీజేపీ ఏజెంట్లుగా మారిపోయారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ హెడ్ క్వార్టర్ ఆదేశాలు మేరకే ద్రావిడ ఉద్యమంకు కేంద్ర బిందువుగా ఉన్న తమిళనాడును తమిళ బాష పట్ల గవర్నర్ అవమానకరంగా విమర్శలు చేశారని తెలిపారు. ఇండియా రాజ్యాంగ స్ఫూర్తి, లౌకిక, సోషలిస్ట్, ప్రజాస్వామ్యంకు వ్యతిరేకంగా జాతీయ సమక్యతా ఫెడరేషన్ స్ఫూర్తికి విరుద్ధంగా గవర్నర్ ప్రవర్తించారనీ, అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్రపతి, ప్రధాని స్పందించాలని కోరారు.

జీవో 72తో 346 జూనియర్ కళాశాలలకు లబ్ది

తెలంగాణ ప్రయివేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు జూనియర్ కళాశాలలకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 72 వల్ల 346 జూనియర్ కాలేజీలకు లబ్ది చేకూరినట్లయిందని తెలంగాణ ప్రయివేటు జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం (టిపిడేఎంఏ) రాష్ట్ర కమిటీ పేర్కొంది. కళాశాలలకు 2023-2024 సంవత్సరానికి ఈ జీవో ద్వారా అఫిలియేషన్ ఇచ్చినందుకు టిపిజెఎంఏ నాయకత్వాన్ని అభినందించే కార్యక్రమం శుక్రవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టిపిడే ఎంఏ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు డాక్టర్ శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గౌరీ సతీష్ మాట్లాడుతూ జీవో 72 రావడానికి కృషి చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంమంత్రి మహమూద్ అలీ, హైదరాబాద్ లోకసభ సభ్యుడు సల్లాఉద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలను అభినందిస్తున్నామన్నారు. జీవో 112 ప్రకారం ఏటా 10శాతం చొప్పున ట్యూషన్ ఫీజును ప్రభుత్వం పెంచాల్సి ఉన్నా, 2014 నుంచి ఈ నిర్ణయాన్ని అమలు చేయకపోవడం తగదనీ, వెంటనే సీఎం కేసీఆర్ స్పందించి వెంటనే ట్యూషన్ ఫీజును పెంచేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేటు జూనియర్ విద్యాసంస్థల గుర్తింపు, పరీక్షల ఫీజును ప్రభుత్వం ఏటా పెంచుతోందనీ, తమ ట్యూషన్ ఫీజును మాత్రం పెంపుదల విషయంలో ప్రత్యేక దృష్టిని సారించాలని కోరారు. ఒకే భవనంలో జూనియర్ కాలేజీ, వాణిజ్య సముదాయాలుంటే కళాశాలలకు మిక్స్‌డ్ అక్యుపెన్సీ పేరిట అనుమతులు ఇవ్వడం లేదనీ, ఈ నిబంధనను శాశ్వతంగా తొలగించాలనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలనూ సత్వరం విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు వరదారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోర్ కమిటీ సభ్యులు బాలకృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజనవర్ధన్‌రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యమ కారుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న సర్కార్



నవతెలంగాణ-అంబర్‌పేట/ముషీరాబాద్

తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ సాధన అనంతరం రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ప్రొఫెసర్ హామీనిచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీ స్టీవెన్ సన్, ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ వెంకన్న, కోశాధికారిగా రామచందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా శశిధర్ శిల్ప, కార్యవర్గ సభ్యులుగా బంగారం శ్రీనివాస్, శివకుమార్, అశోక్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్, ఉద్యమ కారులు రామగిరి ప్రకాష్, గొల్లపూడి నాగేష్, ముత్తయ్య, మాణిక్ ప్రభు, తిరుమల రావు, వాడపల్లి మాదవ్, రాజమహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుల్తాన్‌బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ఎన్ రామలక్ష్మి అన్నారు. శుక్రవారం సుల్తాన్‌బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు ఆహ్వాన పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎంహెచ్ ఓ డాక్టర్ వెంకటి, కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మజ ఆదేశాల మేరకు బస్తీల్లోని ప్రజల ఇంటి వద్దకు వెళ్లి కంటి వెలుగు ఆహ్వాన పత్రాన్ని ప్రజలకు అందజేసి శిబిరం వద్దకు ఆహ్వానిస్తామని చెప్పారు. ప్రతిరోజూ 250 మంది వచ్చి ఉచిత కంటి పరీక్ష చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఉచిత కంటి పరీక్ష శిబిరానికి వచ్చే ప్రజలు ఆధార్, రేషన్, ఆరోగ్యశ్రీ కార్డును వెంట తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రమాదేవి, లలిత, మాధవి, మరియమ్మ నాగమణి, స్టాఫ్ నర్స్ సుధారాణి, ఫార్మసిస్ట్ అలేఖ్య, ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



అంధత్వ రహిత సమాజమే లక్ష్యం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అంధత్వ రహిత సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి అన్నారు. ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విక్రమ్ నగర్ కమ్యూనిటీ హాల్ నుంచి బర్కత్ పుర మున్సిపల్ పార్క్ వరకు తెలంగాణ ఉచిత కంటి వెలుగు పథకంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ తెలంగాణ కంటి వెలుగు ఆహ్వాన పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి ఉచిత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉచిత కంటి పరీక్ష శిబిరాలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. శని, ఆది వారాలు, ప్రభుత్వ సెలవుల్లో ఈ శిబిరాలకు సెలవులు ప్రకటించినట్టు ఆయన తెలిపారు. తెలంగాణలోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు ఏ కంటి సమస్య ఉన్నా నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత గల వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తీసుకురావడానికి కంటి వెలుగు ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారు ఉచిత కంటి పరీక్ష శిబిరాల్లో పాల్గొనవచ్చుననీ, ఉచితంగా, మందులు కండ్లద్దాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.పద్మజా, డాక్టర్ సి.మాధవి, ఏఎన్ఎంలు సుహాసిని, పద్మ, సునీత, ఆశా వర్కర్లు డి.ఉమాదేవి, పుష్పవతి, లావణ్య పాల్గొన్నారు.



సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. మాకు సమాచారం ఇవ్వండి..



నవతెలంగాణ-అడిక్‌మెట్

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. తమకు సమాచారం ఇవ్వండి.. జాగ్రత్తలు పాటించండి అని నల్లకుంట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మొగిలిచెర్ల రవి తెలిపారు. ఈ మేరకు సంక్రాంతి పండుగకు ఊరెళ్లే వారికి పత్రికా ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. తాళం వేసిన ఇండ్లనే లక్ష్యంగా చేసుకుని దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఊరు వెళ్తున్నట్లు ఎట్టి పరిస్థితిలో సోషల్ మీడియాలో తెలపవద్దనీ, దీనివల్ల సమాచారం దొంగలకు చేరి వారు మీ ఇండ్లను టార్గెట్ చేసే అవకాశం ఉందన్నారు. ఇంట్లోని బంగారం వెండి ఆభరణాలను నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోండి అని తెలిపారు. ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళాన్ని అమర్చండి అన్నారు. వీటితో పాటు ముఖ్యంగా ఊరెళ్లేవారు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలనీ, మీ ఏరియాలో పెట్రోలింగ్ చేసే సిబ్బందికి సమాచారం తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ పెంచి నేరాలను అదుపు చేస్తామని తెలిపారు. మీ కాలనీలు బస్తీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. తమ ద్విచక్ర వాహనాలకు పకడ్బందీగా లాక్ వేయడంతో పాటు చక్రాలకు చైన్ లాక్ వేయండని సూచించారు. ఇంట్లో డోర్‌లాక్ అలారం అమర్చుకోవాలని కోరారు.

గుడిమల్కాపూర్ కార్పొరేటర్ కన్నుమూత

- కిషన్‌రెడ్డి, తలసాని, మేయర్, జీహెచ్ఎంసీ కమిసనర్ సంతాపం



నవతెలంగాణ-మెహదీపట్నం/సిటీబ్యూరో

బీజేపీ సీనియర్ నాయకులు, గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ (58) శుక్రవారం ఉదయం కన్ను మూశారు. గురువారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు అతన్ని హుటాహుటిన బంజారాహిల్స్‌లోని సిటీ న్యూరో హాస్పిటల్‌కి తరలించారు. డాక్టర్లు చికిత్సనందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో చనిపోయాడు. దేవరకరుణాకర్ గతంలో రెండుసార్లు గుడిమల్కాపూర్ కార్పొరేటర్‌గా పనిచేశారు. అతని ఆకాల మరణానికి బీజేపీ కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి తలసాని, ఎమ్మెల్యే రాజాసింగ్ సంతాపం తెలియజేశారు.

మేయర్ సంతాపం

జీహెచ్ఎంసీలోని వార్డు నెంబర్-71 (గుడిమల్కాపూర్) కార్పొరేటర్ దేవర కరుణాకర్ మృతి పట్ల మేయర్ సంతాపం వ్యక్తం చేశారు. దేవర కరుణాకర్ మరణ సమాచారం అందిన వెంటనే హుటాహుటిన సిటీ న్యూరో హాస్పిటల్‌కు వెళ్లి భౌతికకాయానికి నివాళ్లర్పించారు. ఆయన గుడి మల్కాపూర్ కార్పొరేటర్‌గా రెండు పర్యాయాలు పనిచేసినట్టు మేయర్ తెలిపారు. కార్వాన్, నాంపల్లి కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేశారని తెలిపారు. సీనియర్ కార్పొరేటర్ చనిపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. కార్పొరేటర్‌గా నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడేవారనీ, అన్ని పార్టీల కార్పొరేటర్లతో చాలా సఖ్యతగాను, సౌమ్యుడుగాను ఉండేవారని గుర్తు చేసుకున్నారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలోనూ సభ సజావుగా జరిగేందుకు సహకరించేవారని మేయర్ గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మేయర్ సానుభూతిని వ్యక్తం చేశారు.

దేవరకరుణాకర్ మృతికి కమిషనర్ సంతాపం

గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవరకరుణాకర్ మరణించడం పట్ల జీహెచ్ఎంసీ కమిషనర్ డీఎస్.లోకేష్ కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కార్పొరేటర్‌గా రెండు పర్యాయాలు పని చేశారనీ, ఎంతో సౌమ్యుడుగా పేరు గాంచాడని కొనియాడారు. ఆయన మృతి బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.


డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

డ్రయినేజీ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని పటేల్ బడాలో స్థానిక అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి డ్రయినేజీ సమస్యని పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రయినేజీ సమస్య శాశ్వత సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, మహేష్ ముదిరాజ్, రంగు ఉదయ్ గౌడ్, జమీల్, సంతోష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో అపశృతి



నవతెలంగాణ-ముషీరాబాద్

లోయర్ ట్యాంక్ బండ్ నుంచి విద్యానగర్‌లోని హిందీ మహావిద్యాలయం వరకు నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పనుల్లో శుక్రవారం క్రేన్ పనుల్లో ప్రమాదం జరిగి కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సంజయ్ కుమార్ వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ కు చెందిన రాజేష్ కుమార్ రామ్ నిర్మాణ పనుల్లో కార్మికుడిగా పని చేసేందుకు 20 రోజుల క్రితం నగరానికి వచ్చి స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి క్రేన్ తో బ్రిడ్జి నిర్మాణ పనులను చేసి అక్కడే నిద్రించి శుక్రవారం ఉదయం నిర్మాణ పనులకు సంబంధించిన వస్తువులను క్రేన్‌లో లోడ్ చేస్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యంగా క్రేన్‌ను ముందుకు పోనివ్వడంతో టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఘనంగా కైట్ ఫెస్టివల్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ, దయార్ గూడా ప్రాంతాల్లో కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాధవరం కాంతారావు హాజరై బస్తీలోని చిన్నారులకు గాలిపటాలు ఉచితంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో అభియాన్ సభ్యులు, బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి:ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సీఐటీయూ జాతీయ మహాసభలు జయప్రదం చేద్దాం

- తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నిజాంపేట్ అధ్యక్షులు వెంకట రాజం



నవతెలంగాణ-దుండిగల్

ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు బెంగళూరులో నిర్వహించే సీఐటీయూ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని నిజాంపేట్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి వెంకట రాజం పిలుపునిచ్చారు. శుక్రవారం బాచుపల్లి వార్డ్ కార్యాలయం వద్ద సీఐటీయూ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నిజాంపేట్ అధ్యక్షులు వెంకట రాజం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్మిక చట్టాల సవరణ చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చూసే ప్రక్రియ ప్రారంభించిందన్నారు. దీన్ని దేశంలో ఉన్నటువంటి అన్ని రంగాల కార్మికులు ఏకమై ప్రతిఘటించాలన్నారు. అదే సందర్భంలో కార్మిక చట్టాల సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్‌లుగా అమలు చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చూస్తుందన్నారు. అలాగే కార్మిక చట్టాలను, భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. సమగ్ర చట్టం చేయాలని ఈఎస్ఐ, పీఎఫ్ పెన్షన్ సౌకర్యం లాంటివి కల్పించాలని అన్నారు. మున్సిపల్, అసంఘటిత కార్మికులకు రాష్ట్రవ్యాప్త రంగాల్లో పనిచేస్తున్న వారందరికీ కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని కోరారు. సీఐటీయూ జాతీయ మహాసభలలో దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రానున్న కాలంలో సమస్యల పరిష్కారానికి రూపకల్పన చేసి పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు బాలపీర్, నరసింహ, శ్రీను, విజయ్ తదిరులు పాల్గొన్నారు.

జలమండలిలో ఘనంగా కైట్ ఫెస్టివల్

- గాలిపటాల కోసం రోడ్లపై పరుగెత్తకండి
- డైరెక్టర్లు రవికుమార్, స్వామి, ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సంక్రాంతి సంబురాల్లో భాగంగా శుక్రవారం జలమండలిలో కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో టీఎన్జీవో జలమండలి విభాగం అధ్యక్షుడు మహేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్లు రవి కుమార్, ప్రవీణ్ కుమార్, స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులు, వినియోగదారులకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల మధ్య సుఖ సంతోషాలతో పండగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. గాలిపటాలను ఎగిరేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. గాలిపటాల కోసం యువకులు రోడ్లపై పరుగులు తీయ్యరాదని కోరారు. అనంతరం ఉద్యోగులతో కలిసి గాలి పటాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఇంజినీరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, హెచ్‌సీఎలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ సెక్రటరీ రవీందర్ రెడ్డి, ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుగంధిని, టీజీవో జలమండలి శాఖ నాయకురాలు చంద్రజ్యోతి, టీఎస్‌జీవో సంఘం జనరల్ సెక్రటరీ అజయ్ సింగ్, నాయకులు సంతోష్, సాయికష్ణ, భరత్, నవీన్, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జయరాజ్, నారాయణ, లక్ష్మి నారాయణ, తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సతీశ్ కుమార్ లతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

- దళిత హక్కుల పోరాట సమితి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుడిపై విచక్షణ మరిచిపోయి దాడి చేయడం హేయమైన చర్య అని, వారిని కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె ఏసురత్నం డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో డీహెచ్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కత్తుల దుర్గయ్య ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు హిందుమతం పేర ప్రజలపై తీవ్ర దాడికి దిగుతున్న బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలను, వెంటనే శిక్షించి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు రాజ్యాంగం ద్వారా కల్పించిన భావవ్యక్తీకరణ హక్కును, వాక్స్వాతంత్రం హక్కును కాలరాస్తు కేంద్ర ప్రభుత్వం, దేశాన్ని పెట్టుబడులకు తాకట్టుపెట్టి కార్మికుల కర్షకుల హక్కులను కాలరాస్తుందన్నారు. మతం ముసుగులో ప్రజలను మభ్యపెడుతూ ప్రజల మధ్య మతం గొడవలు సృష్టించి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని మండిపడ్డారు.. ప్రజలంతా రానున్న రోజుల్లో మనకు రాజ్యాంగం ద్వారా కలిగిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుని మతోన్మాద బీజేపీని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు, బాబు, సామ్యూల్, రాజు, మల్లేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ అనుబంధ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్. కార్యక్రమంలో కాసాని వీరేష్ ముదిరాజ్, వంగు చంద్రశేఖర రావు, కరణం గోపి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ, దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో రూపొందించిన 2023 సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నివాసం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కస్తూరి బాలరాజు, గౌసుద్దీన్, గుమ్మడి మధుసూదన్ రాజు, కుంట సిద్ధిరాములు, కిషోర్ చారి, మల్లేష్, రామిరెడ్డి, మల్లారెడ్డి, సతీష్, సాంబయ్య, వసంత, శేఖర్, శారద, వెంకటేష్, నారాయణరెడ్డి, ప్రభాకర్ చారి, లక్ష్మణ్ గౌడ్, ఉప్పలయ్య, ఇర్ఫాన్, క్రాంతి యాదవ్, భారతి తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సీఐ సుధాకర్ అరెస్ట్: బెయిల్ మంజూరు



నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్‌లో ఓ సీఐ అరెస్టయ్యాడు. అంబర్‌పేట ఎస్‌హెచ్‌వో సీఐ సుధాకర్‌ను శుక్రవారం వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. భూమి వ్యవహారంలో ఓ వ్యక్తిని మోసగించినట్టు సీఐపై ఆరోపణలు ఉన్నాయి. దాంతో ఈ కేసులో విచారణ అనంతరం సీఐను వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండల పరిధిలో కందుకూరు లిమిట్స్‌లో పది ఎకరాల భూమిని ఇప్పిస్తానని ఎన్ఆర్ఐ విజయ్‌కుమార్‌ను సీఐ నమ్మించాడు. ఈ మేరకు అతని నుంచి సీఐ పలు దఫాలల్లో రూ. 54 లక్షలు తీసుకున్నాడు. ఇదిలావుండగా ఆర్ఐగా విధులు నిర్వర్తిస్తూ సస్పెండ్‌కు గురైన రాజేశ్‌కు రూ.14లక్షలు సీఐ చెల్లించాడు. రాజేశ్‌ను ఎంఆర్‌వోగా విజయ్‌కుమార్‌కు పరిచయం చేశాడు. అతనే భూమిని రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తాడని ఎన్ఆర్ఐను సీఐ నమ్మించాడు. అయితే మొత్తం డబ్బులు చెల్లించినప్పటికీ, ల్యాండ్ రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ఎన్ఆర్ఐ తాను మోసపోయానని గ్రహించి ఈ నెల 6న వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నగదు, భూమికి సంబంధించిన వివరాలన్నింటినీ పోలీసులకు ఎన్ఆర్ఐ సమర్పించారు. వివరాలను పరిశీలించిన వనస్థలిపురం పోలీసులు సుధాకర్‌తోపాటు రాజేశ్‌ను అరెస్టు చేశారు. హయత్‌నగర్ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

చిన్నారులకు గాలిపటాల పంపిణీ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సంక్రాంతి పండుగ అంటేనే పతంగుల పండుగని మహానుభావుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు కట్టా నర్సింగ్రావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కట్టా వారి సేవా కేంద్రం ఆధ్వర్యంలో బీజేపీ రఘురామ్ సౌజన్యంతో కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ రమ్య గ్రౌండ్ ఎదురుగా కట్టా వారి సేవా కేంద్రం వద్ద శుక్రవారం15 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఉచితంగా గాలిపటాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కట్టా నరసింగరావు మాట్లాడుతూ రంగురంగుల గాలిపటాలతో చిన్నారులు సంబరాలు జరుపుకుంటారన్నారు. నింగికి నిచ్చెన వేసినట్టుగా గాలిపటాలను ఎగరేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందంగా జరుపుకునే పండుగే సంక్రాంతి పండుగన్నారు. ఈ సంవత్సరం చిన్నారులకు 500 పతంగులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొల్లా శంకర్, అతోట శివరామ కుమార్, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, పబ్బిసీడి తిరుపతిరావు, కట్టా సృజన్ తేజ తదితరులు పాల్గొన్నారు.

బీవీఆర్ఐటీలో సంక్రాంతి సంబురాలు





నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా కళాశాల ప్రాంగణంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మొదట కళాశాల వైస్ ప్రిన్సిపల్ సీహెచ్ సునీల్ కుమార్ అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సవాన్ని ప్రారంభించారు. పండుగ పురస్కరించుకొని వివిధ విభాగాలు ముగ్గులు వేయటం, గోరింటాకు డిజైన్లు, సంప్రదాయ వస్త్రధారణ, గాలి పటాలు ఎగురవేయడం, త్రీడీ మోడల్స్ తయారీ వంటి, అంశాలలో పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్యంగా కళాశాల ప్రాంగణంలో పల్లె వాతావరణం కల్పించి గుడిసె నిర్మాణం, కోళ్లు, పొట్టేలు కట్టెల పొయ్యి మీద పొంగలిని వండటం, గంగిరెద్దు నృత్యం, రంగ వల్లికలు, చెరుకు గడలు, గొబ్బెమ్మలు వంటి వాటితో ఒక చిన్న గ్రామం వాతావరణ సృష్టించగా చూపరులను ఆకట్టుకునే విధంగా ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. అకాడమిక్ ప్రొఫెసర్ జే విష్ణువర్ధన్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈసీఈ విభాగం అధిపతి అన్వర్ భాషా పటాన్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి కారణంగా మూడేండ్లుగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించలేకపోయామని ఇకనుంచి ప్రతి సంవత్సరం ఇదేవిధంగా జరుపనున్నామని తెలిపారు. విద్యార్థినిలు పలు నృత్య ప్రదర్శనలు, హరికథలు, వంటి కార్యక్రమాలతో అలరించారు. అనంతరం కళాశాల ఆచార్యులు, విద్యార్థినిలు గాలి పటాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, వివిధ విభాగాధిపతులు వివిధ ఇన్‌చార్జులు, కళాశాల ఏవోలు సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకు ముగ్గులు దోహదం

- గాయత్రి గ్రామర్ స్కూల్ కరస్పాండెంట్ చైర్మెన్ అలివేలు మంగతాయారు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థినిల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సంక్రాంతి ముగ్గులు దోహదపడతాయని గాయత్రి గ్రామర్ హైస్కూల్ చైర్మెన్ కరస్పాండెంట్ అలివేలు మంగతాయారు అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి నగర్ డివిజన్ ఆదర్శ్ నగర్‌లోని పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి ప్రతిబింబించే విధంగా ముగ్గుల పోటీలతోపాటు విశిష్టతను తెలియపరిచే కైట్ ఫెస్టివల్, హరిదాసు కీర్తనలు, గోరింటాకు కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి పండుగ విశిష్టత తెలియజేసే విధంగా పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి ముగ్గులు

- అబిడ్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి




నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి ముగ్గులు నిలుస్తాయని అబిడ్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్‌లోని శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు, పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు వారి తల్లులచే ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు జగద్గిరిగుట్ట సీఐ వి.సైదులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, ఎస్సై యాదగిరి, హాజరై ముగ్గులు తిలకించారు. పేరెంట్స్ విభాగంలో ప్రథమ బహుమతి తరిగొప్పుల జ్యోతి, రెండో విజేతగా స్వాతి, మూడో విజేతగా యశోద, ప్రోత్సాహక బహుమతి చంద్రకళతోపాటు విద్యార్థుల విభాగంలో ప్రథమ బహుమతి రాగవర్షిని, రెండో బహుమతి ప్రజ్ఞతేజ, మూడో బహుమతి వి. అక్షయ అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీస్తే సమాజంలో పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. సీఐ పి. సైదులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు. మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు, పాఠశాల కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ ప్రతి ఏడు సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివరాత్రి మంగ యాదగిరి, నాయకులు మోజెస్ రాము, ఇన్‌చార్జ్ గీత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవచిత్రం

ఊహించిన దాని కంటే పెద్ద విజయం


గోపీచంద్ మలినేని

బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కలయికలో రూపొందిన చిత్రం 'వీరసింహారెడ్డి'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీగా నిర్మించిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై, అన్ని చోట్ల రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో వీర మాస్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది.

ఈ నేపథ్యంలో దర్శకుడు గోపీచంద్ మలినేని విలేకరులతో మాట్లాడుతూ, 'ఈ సినిమా ఊహించిన దానికంటే పెద్ద విజయం సాధించడం ఆనందంగా ఉంది. ఈ సినిమాని ఒక అవకాశం కంటే ఒక బాధ్యతగా చేశాను. బాలకృష్ణ 'అఖండ', అన్‌స్టాపబుల్ షోతో మాస్, యూత్, ఫ్యామిలీ అనే తేడా లేకుండా అందరిలోకి వెళ్ళిపోయారు. అలాగే అందరి హీరోల ఫ్యాన్స్ బాలయ్య అభిమానులే. దీన్ని దృష్టిలో పెట్టుకుని, ఆయన గాడ్ అఫ్ మాసెస్ ఇమేజ్ , నా ఫ్యాన్ మూమెంట్స్‌తో కలిపి ఈ కథ చేశాను. సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్‌గా సిస్టర్ సెంటిమెంట్ పెట్టాం. అలాగే ఇందులో డైలాగులు కథ నుండి పుట్టాయి. కథలో అంత సహజంగా ఉన్నాయి. కాబట్టే ప్రేక్షకులందరూ ఇంత గొప్పగా ఆదరిస్తున్నారు. 'క్రాక్' తర్వాత మా అబ్బాయి ఇందులోనూ చక్కగా నటించాడు. తమన్ మ్యూజిక్, రామ్‌లక్ష్మణ్ ఫైట్స్, మైత్రీ మూవీ మేకర్స్ మేకింగ్ అత్యద్భుతం' అని అన్నారు.

ప్రతి మహిళ పోల్చుకునే పాత్ర


ప్రియా భవానీ శంకర్

'కళ్యాణం కమనీయం' సంక్రాంతికి విడుదలవుతున్న కుటుంబ కథా చిత్రం. సంతోష్ శోభన్ హీరోగా, ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించింది. యువి కాన్సెప్ట్ నిర్మించిన ఈ చిత్రంతో అనిల్ కుమార్ ఆళ్ళని దర్శకుడిగా పరిచయం చేశారు. తన తొలి తెలుగు సినిమా సంక్రాంతికి రిలీజ్ అవుతున్న సందర్భంగా నాయిక ప్రియా భవాని శంకర్ మీడియాతో మాట్లాడుతూ,'యువి వంటి పెద్ద బ్యానర్‌తో తెలుగులో లాంచ్ అవ్వడం చాలా హ్యాపీగా ఉంది. ఇగో సమస్యలు లేని ఒక భార్య, భర్త మధ్య జరిగిన సంఘటనలు, వాటితో కూడిన సన్నివేశాలతో చిత్రం ఆద్యంతం అలరిస్తుంది. పనిలేని భర్త శివ, ఉద్యోగానికెళ్ళే భార్య శృతి, ఇద్దరి మధ్య చుట్టూ ఉన్నవాళ్ళ మాటలు, అభిప్రాయాల వల్ల మొదలైన ఒక సమస్య ఎంత దూరం వెళ్ళింది అన్నదే కథాంశం. నేను పోషించిన శృతి పాత్రకి, నాకు దాదాపు 90 % పోలికలున్నాయి. ఈ శృతి పాత్రలో మీ చెల్లెళ్ళు, అమ్మలు, కూతుర్లు అందరూ తమని తాము చూసుకుంటారు' అని చెప్పారు.


ఎస్.నాగవంశీ, విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి

క్రేజీ కాంబినేషన్‌లో సినిమా

విజయ్ దేవరకొండ హీరోగా, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ చేతులు కలిపాయి. విజయ్ కెరీర్‌లో 12వ సినిమాగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్.నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్ర ప్రకటన సందర్భంగా మేకర్స్ కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో ఓ వ్యక్తి పోలీసు దుస్తుల్లో ముఖానికి ముసుగు ధరించి గూఢచారిని తలపిస్తున్నాడు. దీంతో ఇదొక స్పై ఫిల్మ్ అని పోస్టర్‌ని బట్టి అర్థమవుతోంది. అలాగే సముద్రతీరంలో యుద్ధ సన్నివేశాన్ని తలపించేలా మంటల్లో దగ్ధమవుతున్న పడవలతో పోస్టర్‌ను ఆసక్తి రేకెత్తించేలా రూపొందించారు. చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానున్న ఈ చిత్రంలోని నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాతలు ప్రకటించనున్నారు.

నాన్నని చూస్తుంటే పండగలా ఉంది


సుస్మిత కొణిదెల


చిరంజీవి, రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి (కెఎస్ రవీంద్ర) కాంబోలో రూపొందిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మించిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి మెగామాస్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది.

ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కాస్ట్యూమ్ డిజైనర్‌గా పని చేసిన చిరంజీవి తనయ సుస్మిత కొణిదెల మీడియాతో మాట్లాడుతూ, 'దర్శకుడు బాబీ కథ చెబుతున్నపుడు నా ఆలోచనలు చాలా వరకూ మ్యాచ్ అయ్యాయి. వాల్తేరు, పోర్ట్ , ఫిషర్ మ్యాన్ అని చెప్పగానే ఒక ఇమాజినేషన్ వచ్చింది. బాబీ ముఖ్యంగా చెప్పిన విషయం ఏమిటంటే.. మాకు వింటేజ్ చిరంజీవి లుక్ కావాలని చెప్పారు. లుంగీ డిజైన్, ఎక్కడ ఎలాంటి కళ్ళజోడు ఉంటే బావుంటుందనే కొన్ని సూచనలు నాన్న కూడా ఇచ్చారు. 'వాల్తేరు వీరయ్య'గా నాన్నని తెరపై చూసినప్పుడు అద్భుతంగా అనిపించింది. ఒక పెద్ద పండగలా అనిపించింది. లుక్ టెస్ట్ చేసినప్పుడే అమ్మ రామ్‌చరణ్ ఎలా ఉందో చెప్పేస్తారు. ఇక నిర్మాతగా భవిష్యత్‌లో నాన్నతో సినిమా తీస్తాను. ప్రస్తుతం నాన్నతోనే 'భోళాశంకర్'కి చేస్తున్నాను. అలాగే రెండు వెబ్ సిరిస్‌లపై వర్క్ చేస్తున్నాం. 'శ్రీదేవి శోభన్ బాబు' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది' అని తెలిపారు.

ఆటలు

భారత్ శుభారంభం

- స్పెయిన్‌పై 2-0గోల్స్‌తో గెలుపు
- హాకీ ప్రపంచకప్



బెంగళూరు: హాకీ ప్రపంచకప్‌లో భారత జట్టు శుభారంభం చేసింది. శుక్రవారం రూర్కెలలోని బిర్సాముండా హాకీ స్టేడియంలో జరిగిన పోటీల్లో ఇంగ్లండ్ జట్టు వేల్స్‌ను చిత్తు చేయగా.. రెండో మ్యాచ్‌లో భారతజట్టు స్పెయిన్‌ను ఓడించింది. గ్రూప్-డిలో ఉన్న భారత్ తొలి లీగ్ మ్యాచ్‌ను 8వ ర్యాంక్ స్పెయిన్‌తో తలపడింది. తొలి క్వార్టర్‌లోనే భారత్ ఒక గోల్ కొట్టి 1-0 ఆధిక్యతను సంపాదించింది. ఆ గోల్‌ను రోహిదాస్ చేశాడు. రెండో గోల్‌ను హర్దిక్ సింగ్ 26వ ని.లో చేశాడు. దీంతో ప్రథమార్థం ముగిసే సమయానికే భారత్ 2-0గోల్స్ ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. రెండో అర్థభాగంలో స్పెయిన్‌కు లభించిన పెనాల్టీ స్ట్రోక్‌ను హర్మన్‌ప్రీత్ సింగ్ అద్భుతంగా నిలువరించి గోల్ చేయకుండా అడ్డుగోడగా నిలిచాడు. మూడో అర్థభాగంలో భారత్‌కు రెండు పెనాల్టీ కార్నర్‌లు లభించినా ప్రయోజనం లేకపోయింది. 47వ నిమిషంలో అభిషేక్ స్పెయిన్ ఆటగాడ్ని ప్రమాదకరంగా నిరోధించడంతో ఫీల్డ్ అంపైర్ 10నిమిషాలు సస్పెండ్ చేసి మైదానం నుంచి బయటకు పంపాడు. అప్పటినుంచి భారతజట్టు 10మంది ఆటగాళ్లతోనే మ్యాచ్‌ను కొనసాగించింది. 57వ ని.లో మళ్లీ అభిషేక్ మైదానంలోకి రాగా.. 53, 57వ ని.లో స్పెయిన్‌కు పెనాల్టీ కార్నర్లు లభించినా ప్రయోజనం లేకపోయింది. రెండో అర్థభాగంలో స్పెయిన్ పుంజుకున్నా.. భారత డిఫెండర్లు అడ్డుగోడగా నిలవడంతో స్పెయిన్ ఆశలు అడియాశలయ్యాయి. ఇదే గ్రూప్‌లో ఉన్న ఇంగ్లండ్ తొలి మ్యాచ్‌లో 4-0తో వేల్స్‌ను చిత్తుచేసింది. దీంతో ఇంగ్లండ్, భారత్ 3పాయింట్లతో టాప్‌లో నిలిచాయి. 15న భారతజట్టు ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యమివ్వడం ఇది వరుసగా రెండోసారి. ప్రతి గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచి నాలుగుజట్లు నేరుగా క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌లు దక్కించుకోనున్న సంగతి తెలిసిందే.

క్రెగ్, జెరేమీ హ్యాట్రిక్స్..

పూల్-ఏలో ఆస్ట్రేలియా ఆటగాళ్లు టామ్ క్రెగ్, జెరెమీ హైవార్డ్ హ్యాట్రిక్ గోల్స్ కొట్టారు. వీరితోపాటు ఫ్లెన్, విక్రమ్ కూడా ఒక్కో గోల్ కొట్టడంతో ఆస్ట్రేలియా జట్టు 8-0గోల్స్ తేడాతో ఫ్రాన్స్‌పై ఘన విజయం సాధించింది. టామ్ క్రెగ్ 9వ, 32, 45ని., జెరెమీ హైవార్డ్ 27, 29, 39వ ని., హ్యాట్రిక్ గోల్స్ కొట్టగా.. ఫ్లెన్ ఒగీవిర్ 27వ ని., టామ్ విక్రమ్ 54వ ని.లో ఒక్కో గోల్ కొట్టారు. ఆస్ట్రేలియా జట్టు ఎటాకింగ్ ఆటను ప్రదర్శించి ఫ్రాన్స్‌ను గుక్క తిప్పుకోకుండా చేసింది. ఈ మ్యాచ్‌కు కలింగ స్టేడియంలో జరిగింది. ఇదే గ్రూప్‌లో ఉన్న 2016 ఒలింపిక్స్ ఛాంపియన్ అర్జెంటీనా జట్టు దక్షిణాఫ్రికాపై గెలుపుకు చెమటోడ్చాల్సి వచ్చింది. అర్జెంటీనా తరఫున ఏకైక గోల్‌ను 42వ ని.లో కసెల్లా మైకో చేశాడు. దీంతో ఆ జట్టు 1-0తో దక్షిణాఫ్రికాపై గెలిచి ఊపిరి పీల్చుకుంది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా 14వ ర్యాంక్‌లో ఉండగా.. అర్జెంటీనా 7వ స్థానంలో ఉంది. అర్జెంటీనా తర్వాతి మ్యాచ్‌లో టాప్ ర్యాంక్ ఆస్ట్రేలియాతో 16న తలపడనుండగా.. దక్షిణాఫ్రికా జట్టు ఫ్రాన్స్‌తో అదేరోజు రెండోమ్యాచ్‌లో తలపడనుంది.

ఇదే నా చివరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ

- సానియా ప్రకటన



హైదరాబాద్: భారత మహిళా స్టార్ క్రీడాకారిణి సానియా మీర్జా(35) ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ అనంతరం టెన్నిస్‌కు గుడ్ బై చెబుతున్నట్లు తాజాగా ప్రకటించింది. 'ఇదే నా చివరి గ్రాండ్ స్లామ్ టోర్నీ.. ఈ టోర్నమెంట్ అనంతరం మళ్లీ టెన్నిస్ రాకెట్ పట్టను.. ఈ నిర్ణయాన్ని మీతో పంచుకోవాలంటే నా కళ్లల్లో కన్నీళ్లు వస్తున్నాయి' అని ట్విటర్‌లో పోస్ట్ చేసింది. ఫిబ్రవరిలో జరిగే దుబాయ్ ఓపెన్ తర్వాత ఆటకు వీడ్కోలు చెబుతున్నట్లు ఇటీవల ప్రకటించినా.. 16నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ తర్వాతే మరో టోర్నమెంట్ ఆడాలనే ఉద్దేశ్యం లేదని అందుకే ముందే గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నట్లు తాజాగా వెల్లడించింది. గత ఏడాది ఆగస్టులో గాయపడ్డ సానియా మళ్లీ ఏ టోర్నీ బరిలోకి దిగలేదు.

హ్యాండ్‌బాల్ ఫెడ్‌కప్ చాంపియన్ రైల్వేస్

- ట్రోఫీ ప్రదానం చేసిన హ్యాండ్‌బాల్ చీఫ్ జగన్



హైదరాబాద్: హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ కప్ ట్రోఫీని పురుషుల విభాగంలో భారత రైల్వేస్ జట్టు, మహిళల విభాగంలో రాజస్థాన్ జట్టు కైవసం చేసుకున్నాయి. గత కొద్దిరోజులుగా రాజస్థాన్‌లో జరుగుతున్న ఈ పోటీలు శుక్రవారం ముగిశాయి. పురుషుల ఫైనల్‌లో రైల్వేస్ 35-25తో సర్వీసెస్ జట్టుపై నెగ్గగా, ఉత్కంఠభరితంగా జరిగిన మహిళల ఫైనల్‌లో రాజస్థాన్ 22-21తో హరియాణాపై గెలిచి ట్రోఫీలను సొంతం చేసుకున్నాయి. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) మాజీ కోశాధికారి ఆనందీశ్వర్ పాండేతో కలిసి, జాతీయ హ్యాండ్‌బాల్ సంఘం (హెచ్ఏఐ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు విజేత జట్లకు ట్రోఫీలను, పతకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ ఒలింపిక్ క్రీడైన హ్యాండ్‌బాల్‌కు దేశంలో ఇప్పుడిప్పుడే ఆదరణ లభిస్తుందని అన్నారు. కిందటి ఏడాది హైదరాబాద్ వేదికగా ఆసియా క్లబ్ చాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించామని.. భవిష్యత్‌లో భారత్ వేదికగా మరిన్ని ప్రతిష్టాత్మక టోర్నమెంట్లను నిర్వహిస్తామని అన్నారు. ఏడాదిన్నరగా తాము చేస్తున్న కృషి ఫలితంగా అంతర్జాతీయ వేదికల్లో భారత యువ జట్లు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు.

2028 ఒలింపిక్స్ కల్లా భారత్ జట్టును ప్రపంచంలోని టాప్-10 జట్లలో ఒకటిగా నిలపాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని చెప్పారు. ఐఓఏ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) సహకారంతో తప్పనిసరిగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంటామని జగన్‌మోహన్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

మేటి సోషలిస్టు, రైతు నేతను దేశం కోల్పోయింది

- శరద్ యాదవ్ మృతిపై టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సంతాపం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

ఆర్జేడీ నేత, కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ మృతిపై తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సంతాపం ప్రకటించారు. అపార రాజకీయ అనుభవం కలిగిన మేటి సోషలిస్టు నాయకుడిని దేశం కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని చెప్పారు . వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజకీయాల్లో అంచెలంచెలుగా ఉన్నతస్థాయికి ఎదిగిన శరద్ యాదవ్ పేద, బడుగు వర్గాలు, రైతాంగ సమస్యలపైనే కాకుండా లౌకిక, ప్రజాతంత్ర శక్తుల బలోపేతం కోసం రాజీలేని పోరాటం చేశారని జ్ఞానేశ్వర్ కొనియాడారు. బీహార్‌తో పాటు దేశ రాజకీయాలకు చిరపరిచితుడైన ఆయన ఏడు సార్లు లోకసభకు, మూడుసార్లు రాజ్యసభకు ఎన్నికైన రాజకీయ దురందురుడు అని పేర్కొన్నారు. 80 దశకంలో ఎదురులేని కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా సోషలిస్టు భావాజాలంతో విపి సింగ్ నేతృత్వంలోని జనతాదళ్ పార్టీ ఏర్పాటులోనూ శరద్‌యాదవ్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. రైతులకు వెన్నుదన్నుగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన శరద్ యాదవ్ లాంటి ఒక గొప్ప నేతను కోల్పోవడం ఆ వర్గాలకే కాకుండా దేశంలోని ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటని కాసాని జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇద్దరు బాలింతల మృతి దారుణం : కాసాని జ్ఞానేశ్వర్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

మలక్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు బాలింతలు వైద్యుల నిర్లక్ష్యంతో చనిపోవడం అత్యంత దారుణమని, ఇది మనసును కలిచివేస్తున్నదని తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ విచారం వ్యక్తం చేశారు. హైదరాబాదుకు చెందిన శివాని అనే గర్భిణికి డెంగ్యూ, బీపీ ఉన్నప్పటికి తగిన వైద్య పరీక్షలు చేయకుండా వైద్యులు ఆపరేషన్ చేయడంతో ఆమెకు తీవ్ర రక్తస్రావమై మరణించారని చెప్పారు. నాగర్ కర్నూలుకు చెందిన మరో గర్భిణి సిరివెన్నెలకు సైతం డెంగ్యూ ఉన్నప్పటికి.. దాన్ని గుర్తించకుండా వైద్యులు నిర్లక్ష్యంగా డెలివరీ చేయడంతో ఆమె ప్లేట్ లెట్స్ పడిపోయి చనిపోయిందని వివరించారు. ఇద్దరి మహిళల ప్రాణాలను బలి పెట్టిన ఈ ఘోర ఘటనకు ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్యశాఖ మంత్రి హరీష్ రావు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మృతి చెందిన బాలింతల కుటుంబాలకు రూ. 50 లక్షల పరిహారం తో పాటుగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబులు బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన చేశారు.

ఖమ్మంలో బీఆర్ఎస్‌కు స్థానంలేదు

- సీఎం కేసీఆర్‌ను అక్కడి ప్రజలు నమ్మరు : కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు స్థానం లేదనీ, ఎప్పుడో కాంగ్రెస్‌కు ఖరారయ్యాయంటూ కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు స్టార్ క్యాయింపెనర్లుగా మారి కాంగ్రెస్‌కు ఆరు సీట్లలో గెలిపించారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లోనూ అదే జరుగుతుందని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు మానవతారాయ్, కల్వసుజాతతో కలిసి ఆమె విలేకర్లతో మాట్లాడారు. బీజేపీ ఇచ్చే మిరపకాయకో, కేసీఆర్ ఇచ్చే సొరకాయకో ఖమ్మం ప్రజలు ఆశపడట్లేదని వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ 10 మంది ఎమ్మెల్యేలు, రెండు పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటుందని తెలిపారు.

నేడు భారత్ జాగృతి ఆధ్వర్యంలో భోగిపండుగ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భారత్ జాగృతి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఐదు గంటలకు కేబీఆర్ పార్కు వద్ద భోగి వేడుకలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ వేడుకల్లో పాల్గొంటారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు, గంగిరెద్దుల ఆటలతో భోగి వేడుకలు నిర్వహించనున్నారు.

కవితను కలిసి ఏపీ బీఆర్ఎస్ నేతలు

బీఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు రావెల కిషోర్ బాబు, పార్థసారధి,దాసోజు శ్రవణ్ తదితరులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సమావేశమయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని కవిత నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలిసారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.

ఇకపై విద్యార్థులు 'టీచర్' అనే పిలవాలి : కేరళ

తిరువనంతపురం : రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులను 'టీచర్' అని సంబోధించాలని కేరళ బాలల హక్కుల కమిషన్ పేర్కొంది. ఉపాధ్యాయులు పురుషులు లేదా మహిళలు ఎవరైనప్పటికీ.. 'సర్' అనో, 'మేడమ్ ' అనో సంబోధించడం కాకుండా 'టీచర్' అనే పిలవాలని కేరళ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ (కేఎస్‌సీపీసీఆర్) ఆదేశించింది. సర్, మేడమ్ అనే లింగ భేదం లేకుండా టీచర్ అని పిలవడమే సరైన పదమని కేఎస్‌సీపీసీఆర్ ఛైర్‌పర్సన్ కె.వి. మనోజ్ కుమార్, సభ్యుడు సి.విజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విద్యాశాఖను ఆదేశించింది. ఈ విధంగా పిలవడంతో అన్ని పాఠశాలల్లోని విద్యార్థుల మధ్య సమానత్వాన్ని కొనసాగించడానికి సహాయపడుతుందని అన్నారు. అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని కూడా పెంచుతుందని కమిషన్ అభిప్రాయపడింది. ఉపాధ్యాయుల మధ్య లింగ వివక్షను అంతం చేయాలని కోరుతూ ఓ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుని ఈ ఆదేశాలు ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

కంఘువాలా కేసులో 11 మంది పోలీసులపై వేటు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో న్యూ ఇయర్ తెల్లవారుజామున సుల్తాన్‌పురి నుంచి కంఝువాలా వరకు అంజలి అనే యువతిని కారు ఈడ్చుకెళ్లడంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 11 మంది పోలీసులుపై వేటు పడింది. ఆ ఘటన జరిగిన రాత్రి విధులు నిర్వహిస్తున్న పోలీసులను సస్పెండ్ చేయాలని కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఢిల్లీ పోలీసు అధికారులను ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు శుక్రవారం ఢిల్లీ పోలీసు అధికారులు 11 మంది పోలీసులను సస్పెండ్ చేశారు. ఈ ఘటనతో ప్రమేయం ఉన్న వారిపై అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నట్టు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అలాగే పిసిఆర్ వ్యాన్‌లు, పోలీస్ పికెట్‌ల పర్యవేక్షక అధికారులు నిర్లక్ష్యం వహించినందుకు వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని మంత్రిత్వశాఖ ఆదేశించిందని పోలీస్ అధికారి తెలిపారు. కాగా, పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల యువతి మృతి చెందడంపై.. ప్రజాగ్రహం పెల్లుబికింది. దీంతో హోంమంత్రిత్వశాఖ స్పెషల్ కమిషనర్ షాలినీ సింగ్ నేతత్వంలో విచారణ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా.. హోంమంత్రిత్వశాఖ పోలీసు అధికారులను ఆదేశించింది.

బెదిరింపులు మానకుంటే ఉద్యమం తప్పదు

- ఎస్టీయూ టీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చరిత్రలో ఎప్పుడూ లేనివధంగా ఎస్సెస్సీ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు 10 బై 10 జీపీఏలు కచ్చితంగా సాధించాల్సిందేనని, లేనిపక్షంలో తీవ్రమైన చర్యలుంటాయని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను బెదిరిస్తున్న కలెక్టర్లు, అధికారులు తమ తీరును మార్చుకోవాలని ఎస్టీయూ టీఎస్ హెచ్చరించింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.సదానందం గౌడ్, ఎం.పర్వత్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి బెదిరింపులతో ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారనీ, వారిని మనశ్శాంతితో బతకనివ్వరా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల నుంచి ముందస్తు హామీ పత్రాలు తీసుకోవడం ఏ విధానమో చెప్పాలని ప్రశ్నించారు. అలాంటి హామీ పత్రాలు అడుగుతున్న అధికారులు తమ శాఖాపరమైన పనుల్లో అలాగే ఉన్నారా? లేకుంటే వారిపై చర్యలు తీసుకోవచ్చని ముందస్తు లేఖలిచ్చేందుకు సిద్ధమేనా? అని సవాల్ చేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

బాలింతల మరణాలపై రేవంత్ ఆవేదన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మలక్‌పేట ఆస్పత్రిలో వైద్యం వికటించి మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తికి సిరివెన్నెల, సైదాబాద్‌కు చెందిన శివాని వైద్యం వికటించి మరణించిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై రేవంత్ ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ లో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు కడుతున్నామంటూ గొప్పలు చెబుతున్న ప్రభుత్వం కనీసం బాలింతలను కాపాడలేకపోతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ వైఖరితోనే ప్రయివేటు వైద్యం ఇక్కడ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి వైద్యమంటూ చెబుతున్న బీఆర్ఎస్ పాలనలో ఇంత ఘోరమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైద్యంపై పూర్తిగా నమ్మకం పోతున్నదని తెలిపారు. ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ అపరేషన్‌లో ఆపరేషన్ వికటించి నలుగురు బాలింతలు మరణించారని గుర్తు చేశారు. ఆ ఘటన మరువక ముందే మలక్‌పేట ఘటన జరగడం విచారకరమని తెలిపారు. పట్టణాల్లో ఇలాంటి పరిస్థితులు ఉంటే, మారుమూల పల్లెల్లో, అటవీ ప్రాంతాల్లో పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మాటలకే పరిమితమయ్యారని చెప్పారు. ఈ సంఘటనకు ఆయనే బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కోర్టు తీర్పు పట్ల వీహెచ్ హర్షం

పంజాగుట్టలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జీహెచ్ఎంసీ అధికారుల తొలగించడాన్ని తప్పు పడుతూ మాజీ ఎంపీ వి హనుమంతరావు కోర్టును ఆశ్రయించారు. ఆ విగ్రహాన్ని హనుమంత రావుకు అప్పగించాలంటూ కోర్టు తీర్పునివ్వడం పట్ల వీహెచ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. న్యాయం గెలిచిందంటూ పేర్కొన్నారు.

తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : రేవంత్

తెలుగు రాష్ట్రాల ప్రజలకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందపు సిరులు కురిపించాలని ఆకాంక్షించారు.

ప్రజాస్వామిక శక్తులకు పెద్ద నష్టం : కాంగ్రెస్

లోక్ తాంత్రిక్ జనతా దళ్ అధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ మరణం దేశంలో ప్రజాస్వామిక శక్తులకు పెద్ద నష్టమని టీపీసీసీ పేర్కొంది. ఈమేరకు శుక్రవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, మల్లు రవి, చెరుకు సుధాకర్ వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడు ఆయన్ను గుర్తు పెట్టుకుంటారనీ తెలిపారు.

సీఎస్‌కు టీఎన్జీవో కేంద్ర సంఘం అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా ఎ.శాంతి కుమారి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టీఎన్జీవో కేంద్ర సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర తొలి మహిళా సీఎస్ శాంతి కుమారిని ఆ సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకాంటి ప్రతాప్ నేతత్వంలో నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఉద్యోగులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ తమ పదవీ కాలంలో విజయవంతంగా పని చేస్తారనీ, రాష్ట్ర అభివద్ధిలో ఆమె సేవలు మరింతగా ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు: కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ముజీబ్, విక్రమ్, రంగారెడ్డి జిల్లా నుంచి లక్ష్మణ్, బుచ్చిరెడ్డి, నగర శాఖ నుంచి శ్రీరామ్,శ్రీకాంత్, మెడ్చల్ జిల్లా నుంచి రవి ప్రకాష్ తో పాటు కేంద్ర సంఘం నేతలు, కొండల రెడ్డి, చందు, ఉమ దేవి, శైలజ, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు తదితరులున్నారు.

నిఖత్ జరీనకు సీఎస్ శుభాకాంక్షలు

అర్జున అవార్డు గ్రహీత, ప్రపంచ మహిళల జూనియర్ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్కె భవన్‌లో నిఖిత్ జరీన్ సీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నిఖిత్ జరీనకు రాష్ట్ర క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అభినందనలు తెలిపారు.

సీఎస్‌ను కలిసిన తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 1,70,000 సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాల సామాజిక భద్రత గురించి ఆమె దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం జరిగిన హిమాచల్‌ప్రదేశ్ క్యాబినెట్ మీటింగ్‌లో ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు, రాష్ట్ర అసోసియేట్ కోటకొండ పవన్ కుమార్, సాయిలు పాల్గొన్నారు.

ఆర్థికవేత్తలతో ప్రధాని భేటీ

- బడ్జెట్‌పై కసరత్తు



న్యూఢిల్లీ : బడ్జెట్ కసరత్తులో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక నిపుణులతో భేటీ అయ్యారు. శుక్రవారం నీతి అయోగ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలు శాఖల కీలక అధికారులు, ఆర్థిక నిపుణులు పాల్గొన్నారు. 2023-24 కేంద్ర బడ్జెట్‌కు ముందు భారత ఆర్థిక వ్యవస్థ, సవాళ్లను ఇందులో చర్చించారు. దేశ వృద్ధి రేటు 7 శాతం అంచనా వేయగా.. వృద్ధి వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధాని సలహాలు, సూచనలు కోరారు. 2022-23లో 7 శాతం వృద్ధి ఉండొచ్చని కేంద్ర గణంకాల శాఖ కార్యాలయం అంచనా వేసిన విషయం తెలిసిందే. ఇంతక్రితం ఏడాది 8.7 శాతం వృద్ధితో పోల్చితే ఆర్థిక వ్యవస్థ మందగించనుంది. 2022-23లో 8-8.5 శాతం వృద్ధి ఉండొచ్చన్న ఇంతక్రితం ప్రభుత్వ అంచనాలతో పోల్చితే జీడీపీ భారీగా పడిపోనుంది. వృద్ధి 6.8 శాతానికే పరిమితం కావొచ్చని ఆర్‌బీఐ ఇటీవల అంచనా వేసింది. అదే జరిగితే సౌదీ అరేబియా కంటే తక్కువ వృద్ధి చోటు చేసుకోనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. తొలి రోజు ఉభయ సభల్లో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. సమావేశాల మొదటి భాగం ఫిబ్రవరి 10 వరకు కొనసాగుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కొంత విరామం తర్వాత మార్చి 6న ప్రారంభమై ఏప్రిల్ 6న ముగియనున్నాయి.

బస్సెడుందో... ఫోన్‌లో సూడొచ్చు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ బస్సు ఎక్కడ ఉందో ట్రాకింగ్ లింక్ ద్వారా ప్రయాణీకులు తెలుసుకునే సౌకర్యాన్ని టీఎస్ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికుల మొబైల్ ఫోన్లకు ఈ ట్రాకింగ్ లింక్‌ను పంపుతారు. కేవలం ఒక్క క్లిక్‌తో బస్సు ఎక్కడుందో తెలుసుకునే అవకాశం దీనివల్ల కలుగుతుంది. తొలి విడతగా 1,800 రిజర్వేషన్ బస్సులకు ఈ ట్రాకింగ్ సిస్టంను అనుసంధానం చేశారు. సంక్రాంతి సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణీకులకు ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చినట్టు టీఎస్ఆర్టీసీ శుక్రవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. ప్రయాణీకుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ బస్‌ట్రాకింగ్ యాప్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం ముందస్తు బుకింగ్ చేసుకుంటున్న ప్రయాణికుల ఫోన్లకు టికెట్ వివరాలతో పాటు బస్సు ట్రాకింగ్ లింక్‌ను సందేశరూపంలో అధికారులు పంపిస్తున్నారు. ఆ లింక్‌పై క్లిక్ చేయగానే బస్సు ఎక్కడుందో ప్రయాణికులు సులువుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది.

ట్రాకింగ్ యాప్ వివరాల ఆధారంగా బస్సు వచ్చే సమయాన్ని కచ్చితంగా తెలుసుకోవచ్చు. త్వరలోనే హైదరాబాద్‌లోని మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లతో సహా మిగిలిన సర్వీస్‌లన్నింటికీ ట్రాకింగ్ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంటుందనీ, దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చునీ తెలిపారు. దీనికోసం ప్రయాణికులు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. బస్సు బ్రేక్ డౌన్, వైద్య సహాయం, రోడ్డు ప్రమాదం, తదితర వివరాలను ఈ యాప్ ద్వారా ప్రయాణికులు ఆర్టీసీకి రిపోర్టు చేయొచ్చని వివరించారు.

వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి.ఫసియోద్దీన్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యాద నాయక్ మాట్లాడుతూ... వైద్యారోగ్య రంగం ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కరోనాను అరికట్టడంలో సమర్థవంతంగా పని చేస్తున్నారని తెలిపారు. ఆ శాఖలోని అన్ని కేడర్ల కాంట్రాక్టు ఉద్యోగులను యథాతథంగా రెగ్యులర్ చేయాలనీ, ప్రమోషన్స్ కల్పించాలనీ, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలనీ, 2023 జూలై 1 నుంచి రావలసిన రెండో పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు. నేషనల్ హెల్త్ మిషన్‌లోని రెండో ఏఎన్ఎంలు, ఇతర అన్ని కేడర్ల ఉద్యోగులు, డీఎస్సీ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులు, యూరోపియన్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు, 104,108, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఆయూష్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు రెగ్యులర్ ఉద్యోగులకు కూడ ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని యాదనాయక్ డిమాండ్ చేశారు.


అనంతరం యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావును కలిసి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీనివాసరావుకు వివరించారు. తన పరిధిలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన హామీనిచ్చారు. అనంతరం డీహెచ్ యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియోద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్, రాష్ట్ర కోశాధికారి ఏ కవిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. హరిశంకర్, రాష్ట్ర కార్యదర్శులు వి. విజయవర్ధన్ రాజు, బైరపాక శ్రీనివాస్,ఎస్.నవీన్ కుమార్, మీనా, కె.సరోజ, కె.పుష్పలత, ఆర్. జ్యోతి, భూలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బెంగుళూరు మెట్రో ఘటనపై ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ దిగ్భ్రాంతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బెంగళూరు మెట్రో పిల్లర్ కూలి యువతితో పాటు ఆమె బిడ్డ కూడా దుర్మరణం చెందిన ఘటనకు కేంద్ర ప్రభుత్వంతో పాటు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) డిమాండ్ చేసింది. ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ఆర్ లక్ష్మయ్య ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షలు నష్టపరిహారం ప్రకటించి తన బాధ్యత నుండి తప్పించుకోజాలదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని కోకాపేట వంతెన, గుజరాత్‌లోని వైరువంతెన, ఇటీవలి బెంగుళూరు మెట్రో పిల్లర్ బ్రిడ్జీల ప్రమాదాలు ప్రభుత్వాల నిర్లక్ష్యాలకు ప్రత్యక్ష ఉదాహరణలుగా నిలుస్తున్నాయని ఆక్షేపించారు. లాభాపేక్షే పరమావధిగా భావించిన కంపెనీల అత్యాశే దీనికి కారణమని స్పష్టం చేశారు. టెండర్ నాణ్యత, ఇతర ప్రమాణాలు గాలికి వదిలేసి ప్రజలను బలి చేస్తున్నారని విమర్శించారు. నిర్మాణ ప్రతి దశలో ఇంజనీర్ల పర్యవేక్షణ కొరవడింది. మెట్రో నిర్మాణ పనుల ఆర్డర్‌ను రద్దు చేసి, ఆసంస్థను బ్లాక్ లిస్ట్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. కంపెనీ యాజమాన్యాన్ని ప్రాసిక్యూషన్ చేయాలని కోరారు.

ఆపిల్ సీఈఓ జీతంలో భారీ కోత



కాలిఫోర్నియా : టెక్నలాజీ దిగ్గజం ఆపిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) టిమ్ కుక్ జీతంలో భారీగా కోత పడింది. గత ఏడాది టిమ్ 99 మిలియన్ల డాలర్ల వేతనం పొందారు. దీంట్లో 3 మిలియన్ల డాలర్ల బేసిక్ వేతనం ఉంది. 83 మిలియన్ల డాలర్ల స్టాక్ అవార్డులు, బోనస్ ఉన్నాయి. కాగా 2023లో టిమ్ కుక్ 49 మిలియన్ల డాలర్ల వేతనం తీసుకోనున్నారు. అంటే దాదాపుగా సగం వేతనానికి కోత పడినట్లయ్యింది. దీనికి మార్చి 10న జరగనున్న ఇన్వెస్టర్ డేలో వాటాదారుల అనుమతి లభించాల్సి ఉంది. తన జీతాన్ని తగ్గించాలని టిమ్ కుక్‌నే కోరినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సంక్షోభ చాయలు నెలకొన్న నేపథ్యంలో అనేక కంపెనీలు తమ ఉద్యోగులను తొలగిస్తున్నాయి. మరోవైపు అధిక ద్రవ్యోల్బణం నేపథ్యంలో ఉద్యోగులు వేతనాలు పెంచాలనే డిమాండ్‌లు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో కుక్ వేతనం తగ్గించుకోవడం ద్వారా ఉద్యోగుల డిమాండ్‌ను సద్దుమనిగేలా చేయొచ్చునేది కంపెనీ అంతరంగమని నిపుణులు భావిస్తున్నారు.

ఓలాలో 200 మంది ఉద్యోగులకు ఉద్వాసన

న్యూఢిల్లీ : క్యాబ్ అగ్రిగేటర్ ఓలా తాజాగా 200 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. ప్రొడక్ట్, టెక్నాలజీ విభాగాల్లో పనిచేసే వారిని అధికంగా తొలగించినట్లు తెలుస్తోంది. 2022లో ఓలా క్యాబ్స్, ఓలా ఎలక్ట్రిక్, ఓలా ఫైనాన్సియల్ సర్వీసు విభాగాల నుంచి 1100 మంది ఉద్యోగులను తొలగించింది. కంపెనీ పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా మరోసారి తొలగింపులు చేపట్టినట్లు ఓలా వెల్లడించింది. కాగా.. ఇంజనీరింగ్, డిజైన్ విభాగాల్లో కొత్త నియామకాలు ఉంటాయని పేర్కొంది. ఉద్వాసనకు గురైన ఉద్యోగులకు పరిహార ప్యాకేజీ అందిస్తామని ఓలా ప్రతినిధి వెల్లడించారు. గడిచిన ఏడాది కాలంలో వ్యయాలు తగ్గించుకునే పనిలో భాగంగా పెద్దసంఖ్యలో ఉద్యోగులపై వేటు వేయగా.. ఓలా ప్లే, ఓలా కార్స్, ఓలా డ్యాష్ వంటి సంస్థలను మూసివేసిన విషయం తెలిసిందే. తాజా తొలగింపులు ఈ వారమే మొదలయ్యాయని తెలుస్తోంది.

రెట్టింపు రోగులను చేరడమే లక్ష్యం

- ప్రిస్టన్ కేర్ వెల్లడి

హైదరాబాద్ : గతేడాది దక్షిణాది ప్రాంతంలోని ఐదు లక్షలకు పైచిలుకు రోగులతో ముఖాముఖి మార్క్‌ను చేరుకున్నట్లు ప్రిస్టిన్ కేర్ వెల్లడించింది. 2023లో ఈ సంఖ్య రెట్టింపునకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఈ సంప్రదింపులలో ఎక్కువ భాగం ప్రాక్టాలజీ యూరాలజీ, ఈస్థటిక్స్‌కు సంబంధించినవేనని పేర్కొంది. డిసెంబర్ చివరి నాటికి దక్షిణాదిలోని 300 ఆసుపత్రులు, 100 క్లినిక్‌లకు విస్తరిస్తున్నట్లు ఆ సంస్థ ఇటీవల పేర్కొంది.

నేషనల్ స్కిల్ అకాడమితో ఉపాధి కల్పన


- మణిపాల్ గ్లోబల్ స్కిల్స్ అకాడమీ వెల్లడి

హైదరాబాద్ : నేషనల్ సేల్స్ అకాడమీని ప్రారంభించడం ద్వారా ఉపాధి పొందగల నైపుణ్యం పొంద కలిగిన నిపుణులను భారీగా సష్టించనున్నామని మణిపాల్ గ్లోబల్ స్కిల్స్ అకాడమీ (ఎంజిఎస్ఎ) పేర్కొంది. తమ ఈ సంస్థ ద్వారా దేశంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలను కల్పించనుందని పేర్కొంది. మణిపాల్ గ్లోబల్ స్కిల్స్ అకాడమీ ద్వారా విక్రయాలు, కస్టమర్ మేనేజ్‌మెంట్ బందాలను బలోపేతం చేయడానికి చూస్తున్న భాగస్వామి బిఎఫ్ఎస్ఐ, ఫార్మాస్యూటికల్, కన్స్యూమర్ ప్యాకేజ్డ్ గూడ్స్ కంపెనీల కోసం ధవీకరించబడిన నిపుణులను నియమించుకుంటున్నట్లు పేర్కొంది. ఎక్సలెన్సీ, అడ్వాన్సుడ్ లాంటి రెండు ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ మాడ్యూల్‌లను కలిగి ఉన్నట్లు తెలిపింది. ""నేషనల్ సేల్స్ అకాడమీ ద్వారా క్యాపిటల్ మార్కెట్‌లు, ట్రేడింగ్, సెక్యూరిటీలు, ఇండియన్ మాస్ మార్కెట్‌లోని సంపద సష్టిలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల మద్దతు ఇవ్వాలని మేము చూస్తున్నాము." అని మణిపాల్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రాబిన్ భౌమిక్ పేర్కొన్నారు.

టిసిఎస్‌లో ఇంటి నుంచి పనికి స్వస్తి

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ఇంటి నుంచి పని సౌలభ్యాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఇకపై ఉద్యోగులందరూ విధిగా కార్యాలయాలకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకూ ఇంటి నుంచి పనిచేసిన వారంతా తమ రోల్స్‌కు అనుగుణంగా తిరిగి ఆఫీసులకు రావాలని సూచించింది. "ఆఫీస్‌కు వచ్చి పనిచేస్తే ఉద్యోగులకు మరిన్ని విషయాలు అనుభవపూర్వకంగా తెలుస్తాయి. చాలా పనులు జరుగుతాయి. ముఖ్యంగా గత రెండేళ్లకాలంలో చేరిన ఉద్యోగులకు ఈ అనుభవం చాలా అవశ్యం. కొత్త ఉద్యోగులు ఆఫీస్‌లకు వస్తే టిసిఎస్ విభిన్న కోణం అర్థమవుతుంది. వారివారి పాత్రలు ఏంటనేవి ఉద్యోగులకు తెలుస్తాయి" అని టిసిఎస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎన్ గణపతి సుబ్రమణియమ్ పేర్కొన్నారు. అందుకే ఇంటి నుంచి పని సౌలభ్యాన్ని 100 శాతం రద్దు చేస్తున్నామన్నారు. కాగా.. ఈ నిర్ణయం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు.

డల్లాస్ వెంచర్ క్యాపిటల్‌తో టి హబ్ ఒప్పందం



హైదరాబాద్ : డల్లాస్ వెంచర్ క్యాపిటల్‌తో టి హబ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఇండియా ఫండ్ పేరుతో టీ హబ్‌కి డల్లాస్ వెంచర్ క్యాపిటల్ డబ్బులు ఇవ్వనుంది. శుక్రవారం టి హబ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డల్లాస్ వెంచర్ సంస్థకు కెటిఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ.. డల్లాస్ వెంచర్ సంస్థ భారత్‌లో అనేక స్టార్టప్స్ నెలకొల్పిందని గుర్తు చేశారు. భారత్‌లో ఉద్యోగాలు ఇవ్వాలన్న ఆలోచన గొప్పదని కొనియాడారు. హైదరాబాద్‌లో సుమారు 6 వేల స్టారప్‌లు ఉన్నాయన్నారు. భారత్ ఆర్థికంగా వద్ధి చెందుతుందన్నారు. భారత్‌కు పెట్టుబడులు రాబట్టడం కష్టం కాదన్నారు. మంచి ఆలోచన ఉన్న స్టార్టప్‌లకు నిధులు ఇబ్బంది కాదన్నారు. మంచి ఆలోచన ఉన్న స్టార్టప్‌లకు నిధులు ఇబ్బంది కాదన్నారు. అయితే.. డబ్బు వథా కాకుండా వ్యాపారాన్ని ఎలా వద్ధి చేస్తారనేదే స్టార్టప్‌లకు ముఖ్యమైన అంశమన్నారు. భారత్‌లో తొలి ప్రయివేటు రాకెట్ టిహబ్ నుంచే వచ్చిందన్నారు. ఈ సమావేశంలో ఐటి, పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, డల్లాస్ ప్రతినిధులు, టిహబ్ అధికారులు పాల్గొన్నారు.